


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం | 7 నవంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 17

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం విదియ మ.2.28 వరకు, కృత్తిక ఉ.6.59, వర్జ్యం రా.9.53 నుంచి 11.22 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.19 నుంచి 9.05 వరకు తిరిగి మ.12.06 నుంచి 12.51 వరకు

## ముమ్మరంగా బీహార్

# తొలి విడత పోలింగ్

- సాయంత్రం 5 గంటల వరకు 60.13 శాతం పోలింగ్ ● ఓటు వేసిన జేడీయూ అధినేత, సీఎం నీతీశ్ కుమార్, విపక్ష సీఎం అభ్యర్థి, ఆర్జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ ● 14న కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందని తేజస్వీ ధీమా ● ఇద్దరు కొడుకులకు నా ఆశీర్వాదాలు ఉంటాయన్న రబ్రీ దేవి ● మోడీ, నీతీశ్ టీమే గెలుస్తుందంటూ సంజయ్ ఝా వ్యాఖ్యలు




6 లో

బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌లో జేడీయూ అధినేత, సీఎం నీతీశ్ కుమార్, విపక్ష సీఎం అభ్యర్థి, ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ సహా పలు పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు ఓట్లు వేశారు. తన సొంత జిల్లా బఖ్తియార్‌పుర్‌లోని మంజు సిన్హా ప్రాజెక్ట్ గర్ల్స్ హైస్కూల్‌లో ఉదయం 10:05 గంటలకు ముఖ్యమంత్రి నీతీశ్ ఓటు వేశారు. అనంతరం తన పూర్వీకుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడి నుంచి పట్నాకు తిరిగి వెళ్లారు. ఓటు వేయడం అనేది హక్కు మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్యంలోని పౌరుడి బాధ్యత కూడా అని పేర్కొంటూ సీఎం నీతీశ్ ట్వీట్ చేశారు. పట్నా వెటర్నరీ కళాశాలలోని పోలింగ్ బూత్‌లో విపక్ష సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్, ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, లాలూ సతీమణి రబ్రీ దేవి, రోహిణి ఆచార్య, మీసా భారతి, తేజస్వి యాదవ్ సతీమణి రాజశ్రీ ఓట్లు వేశారు.

## 12న కేబినెట్‌లో గిగ్ వర్కర్ల

# బిల్లు ఆమోదం

- కొత్త చట్టం ద్వారా గిగ్ వర్కర్ల భద్రత, హక్కులు, సామాజిక రక్షణ కల్పిస్తాం
- కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



3 లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 12న కేబినెట్ సమావేశం జరగబోతోందని, ఆ సమావేశంలో కార్మికులు, ముఖ్యంగా గిగ్ వర్కర్ల బిల్లు ఆమోదం చేయించుకుని అనంతరం ఆ బిల్లును అసెంబ్లీ లో ప్రవేశపెడతామని కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు. ఈ కొత్త చట్టం ద్వారా గిగ్ వర్కర్ల కు భద్రత, హక్కులు, సామాజిక రక్షణ కల్పిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో గురువారం నాడు గిగ్ వర్కర్లు, కార్మిక శాఖ అధికారులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఆయన వివరించారు. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా ఒక యాక్ట్ తీసుకురాబోతున్నామన్నారు. ఈనెల 12న జరగబోయే క్యాబినెట్ సమావేశంలో గిగ్ వర్కర్ల బిల్లుకు ఆమోదం పొందనుందన్నారు. ఈ బిల్లు రాహుల్ గాంధీ ఆలోచనల్లో భాగంగా తీసుకువస్తున్నామన్నారు.




5 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు

- సెన్సెక్స్ 140 పాయింట్లపైగా, నిఫ్టీ 87 పాయింట్ల నష్టం
- మళ్లీ 4వేల డాలర్ల మార్కు ఎగువన ఔన్సు బంగారం

## న్యూయార్క్‌కు సాయం చేస్తాం

- మమ్దానీ గెలుపు తర్వాత వెనక్కి తగ్గిన ట్రంప్
- న్యూయార్క్ మేయర్ ఎన్నికల ఫలితాల తర్వాత ట్రంప్ వైఖరిలో మార్పు



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఇచ్చిన మాటకు కట్టుబడిన

# రైతు కమిషన్



3 లో

ఇచ్చిన మాట ప్రకారం తన సొంత భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేశారు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి. గురువారం ఇబ్రహీం పట్నం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధికారికంగా వ్యవసాయ శాఖకు రిజిస్ట్రేషన్ చేశారు. రెండు నెలల క్రితమే తన సొంత గ్రామం ఐనా యాచారం గ్రామంలోని 4 కోట్ల విలువ చేసే 2 వేల గజాల స్థలాన్ని, అందులో వున్న భవనాన్ని వ్యవసాయశాఖకు రాసివ్వనున్నట్లు ప్రకటించారు.

## పెరిగిన కొండగట్టు అంజన్న టిక్కెట్ల ధరలు



3 లో

- పెరుగుతున్న పూజా టిక్కెట్ల ధరలు ● 15 నుంచి పెరిగిన ధరలు అమలులోకి ● ఆలయ ఈవో శ్రీకాంతరావు వెల్లడి

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో పూజల టిక్కెట్ల ధరలు పెంచనున్నట్లు ఆలయ ఈవో శ్రీకాంతరావు బుధవారం వెల్లడించారు. ప్రతి ఏడాది దాదాపు రూ.25 కోట్ల ఆదాయం సమకూరే ఆంజనేయ స్వామి ఆలయానికి నిత్యం 20 వేలకుపైగా భక్తులు వస్తారు.

## జూబ్లీహిల్స్‌లో బీజేపీ

# అభ్యర్థి ఎక్కడ?


- ఎన్నికల ప్రచారంలో వెనుకబడ్డ బీజేపీ ● అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించుకునే విధంగా ప్రచారం సాగడం లేదు ● కేంద్ర మంత్రుల ప్రచారంలో సైతం కనిపించని అభ్యర్థి ● కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ఎవరికి వారే ప్రచారం ● ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గ నాయకులు ప్రచారంలో ఎందుకు లేరు ? ● జూబ్లీహిల్స్ ఇరుగుపొరుగు నియోజకవర్గాల పెద్ద నాయకులు ప్రచారంలో కనిపించడం లేదు ? ● సనత్ నగర్, ఖైరతాబాద్, కూకట్ పల్లి, రాజేంద్ర నగర్, శేర్‌లింగంపల్లి నియోజకవర్గ స్థాయి నేతలు ప్రచారంలో ఎక్కడ ?



2 లో

దేశంలో మూడుసార్లు ఎన్డీఏ పేరుతో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలపై సరైన విధంగా దృష్టి సారించడం లేదు. కేంద్రం నిధులు లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చామని కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ తోపాటు రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర మంత్రులు జాతీయ నాయకులు ఉపన్యాసాలు ఇవ్వడం జరుగుతుంది.

## అంతా ఇంతే!





అయితే వైన్ షాపుకు బదులు పార్టీ ఆఫీస్‌కు వెళ్దామా !

# తెగించి కొట్లాడుడే

## బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

- పార్టీల పరంగా వద్దు.. చట్టపరంగా ఇవ్వాలి ● ఓయూలో బీసీ విద్యార్థి దీక్షకు భారీ మద్దతు ● మద్దతు తెలిపిన బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య



7 లో

42% బీసీ రిజర్వేషన్ సాధనకై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో బీసీ విద్యార్థి జేఏసీ తలపెట్టిన దీక్షకు నూకల మధు యాదవ్ సభాధ్యక్షతన ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య,క్రాంతిదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు పృథ్విరాజ్ యాదవ్,బిసి జేఏసీ కో చైర్మన్ గుజ్జ సత్యం,మాజి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు,బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ హాజరయ్యారు.వారు మాట్లాడుతూ కేంద్రం శీతాకాల పార్లమెంట్ సమావేశాలాలో 42% బిసి బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.బలమైన ప్రజా ఉద్యమాల ద్వార ప్రభుత్వాల మీద ఒత్తిడి పెంచి హక్కులను సాధించుకోవాలన్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల రెండో

# విడత విచారణ షురు



2 లో

ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కు సంబంధించి రెండో విడత విచారణ ప్రక్రియన స్పీకర్ గడ్డం ప్రసాద్) గురువారం అసెంబ్లీ కార్యాలయంలో ప్రారంభించారు. తొలి విడతలో నలుగురు ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్ లను రెండు దఫాలుగా విచారించారు. మరో నలుగురు ఎమ్మెల్యేలు డా. సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, అరికెపూడి గాంధీలను రెండో విడతలో విచారణ చేయనున్నారు.

## కాంగ్రెస్‌కు అండగా


# అన్ని వర్గాలు

- నవీన్ యాదవ్ భారీ మెజర్టీతో గెలుపు ఖాయం
- ఉప ఎన్నికల్లో గెలిచి బలహీన వర్గాల ఐక్యత చూపెట్టాలి
- నవీన్ యాదవ్‌కు కేబినెట్ అండగా ఉంది
- మంత్రి పొన్నం ప్రభాకర్





2 లో

కాంగ్రెస్ పార్టీని అన్ని వర్గాలు అండగా ఉన్నాయని, దీంతో జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని మధురా నగర్‌లో గౌడ ఆత్మీయ సమ్మేళనం జరిగింది.



"గొప్ప పని చేయడానికి ఏకైక మార్గం మీరు చేసే పనిని ప్రేమించడమే."
- స్టీవ్ జాబ్స్



"ప్రతి కష్టం మధ్యలో అవకాశం ఉంటుంది."
- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



"ఆనందం అనేది రెడీమేడ్ కాదు. అది మీ స్వంత చర్యల నుండి వస్తుంది."
- దలైలామా

# జూబ్లీహిల్స్‌లో బీజేపీ అభ్యర్థి ఎక్కడ?

● ఎన్నికల ప్రచారంలో వెనుకబడ్డ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించుకునే విధంగా ప్రచారం సాగడం లేదు ● కేంద్ర మంత్రుల ప్రచారంలో సైతం కనిపించని అభ్యర్థి ● కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ఎవరికి వారే ప్రచారం ● ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గ నాయకులు ప్రచారంలో ఎందుకు లేరు ● జూబ్లీహిల్స్ ఇరుగుపొరుగు నియోజకవర్గాల పెద్ద నాయకులు ప్రచారంలో కనిపించడం లేదు ● సనత్ నగర్, ఖైరతాబాద్, కూకట్ పల్లి, రాజేంద్ర నగర్, శేర్లింగంపల్లి నియోజకవర్గస్థాయి నేతలు ప్రచారంలో ఎక్కడ? ● కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలపై ఎందుకు దృష్టి సారించడం లేదని వినిపిస్తున్న ప్రశ్న..



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలో మూడుసార్లు ఎన్డీఏ పేరుతో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలపై సరైన విధంగా దృష్టి సారించడం లేదు. కేంద్రం నిధులు లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చామని కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ తోపాటు రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర మంత్రులు జాతీయ నాయకులు ఉపన్యాసాలు ఇవ్వడం జరుగుతుంది. అయితే భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా ప్రతి ఎన్నికలను వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ పదుల కొద్ది రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించుకుంది. అధికార ప్రతిపక్ష పార్టీలు వ్యూహాత్మకంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమ ప్రచారాన్ని తారాస్థాయికి తీసుకెళ్లే విధంగా కాంగ్రెస్ ఏకంగా ముఖ్యమంత్రి, మంత్రులు, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నాయకులతో పాటు జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న పలువురు ప్రధాన నాయకులు కార్పొరేటర్లు మేయర్లు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఏకంగా భారతీయ జనతా పార్టీ మంత్రి జీ కిషన్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారు. బిజెపి బీఆర్ఎస్ లు తప్పితే కాంగ్రెస్ పార్టీకి ఇతర ఎంఐఎం సిపిఎం సిపిఐ టీజేఎస్ లాంటి పార్టీలు పూర్తి మద్దతు ప్రకటించడంతో రెట్టించిన ఉత్సాహంతో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఒకవైపు బిజెపిని మరోవైపు టిఆర్ఎస్ ను టార్గెట్ చేస్తూ దూసుకెళ్తోంది. మరోవైపు బిఆర్ఎస్ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో అవినీతి లక్షలాది రూపాయలు మింగి సీఎంగా పనిచేసిన కెసిఆర్ ఫామ్ హౌస్ పరిమితమైతే వేళ్ళు మంత్రి పదవి చేసిన కేటీఆర్ హరీష్ రావులపై బిల్లా రంగాలంటూ ప్రచారం చేస్తున్నారు. టిఆర్ఎస్ సైతం బిజెపిని విమర్శించకుండా కేవలం కాంగ్రెస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి పైనే 6 గ్యారంటీలు అమలు చేయడం లేదంటూ విమర్శిస్తున్నారు. రెండు రాజకీయ పార్టీల ఎన్నికల వ్యూహం కత్తులు దూసుకున్నట్లు ముందుకు వెళుతుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ మాత్రం తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో డీల పడ్డ విధంగా ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. మంత్రులు, రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులతో పాట జిహెచ్ఎంసి నాయకులు ప్రచారం చేస్తున్నప్పటికీ వారి వెంట బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి అప్పుడప్పుడు కనిపిస్తూ ఎక్కడ ప్రచారం చేస్తున్నారో తెలియని విధంగా పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో విద్యార్థినులకు స్కూటీలెక్కడ..? ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలి..

గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలి అంటూ ప్రచారం చేస్తున్నారు కానీ అసలు అభ్యర్థి మాత్రం ప్రధాన నాయకులతో ప్రచారంలో కనిపించకపోవడం విశేషం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రహమత్ నగర్ డివిజన్, వినాయక్ నగర్, నవీన్ నగర్ లలో బిజెపి కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కానీ అభ్యర్థి కనిపించలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్, నేతాజీనగర్ లో బిజెపి కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేస్తామని ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ రోజు ఉదయం యూసుఫ్‌గూడలోని కృష్ణకాంత్ పార్క్‌లో వాకర్స్‌తో కలసి మాట్లాడారు. వాకర్స్ తో సరదాగా కాసేపు ముచ్చటించారు వారితో కలిసి నడిచారు స్థానిక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా చిన్న, పెద్ద, యువత మహిళలు కిషన్ రెడ్డి తో ఫోటో లో దిగెందుకు ఆసక్తి చూపారు కానీ అభ్యర్థి లేకపోవడం ఏమిటి అన కొందరు ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం లక్షల కోట్ల నిధులు కేటాయించినప్పటికీ ఆ వివరాలు సరైన విధంగా ఎన్నికల ప్రచారంలో ప్రచారం చేసుకోకపోవడం భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచార నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో 8 చొప్పున భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ గెలుపొంది ఒక్క సీటు కూడా సంపాదించని బిఆర్ఎస్ ప్రచారంలో దూసుకెళ్తుండగా భారతీయ జనతా పార్టీ ఎందుకు ఈ విధంగా వ్యవహరిస్తుందో అర్థం కాని ప్రశ్న. మరోవైపు బీహార్ ఎన్నికలు వేడివేడిగా ప్రచారం కొనసాగుతుంటే ఇక్కడ అభ్యర్థి మూలంగా ప్రచారం డీలా పడినట్లు కనిపిస్తోంది. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వచ్చిన ఓట్ల కంటే తక్కువగా వస్తాయి అన్న అనుమానం కలుగుతోంది. ఈనెల 11వ తేదీన జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఇదే విధంగా కొనసాగితే ఎన్నికల్లో ఓటమితో పాటు మూడో స్థాయికి పడిపోయి బిజెపి తన ఉనికిని చాటుకునే చాటుకుంటున్నాం అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల రెండో విడత విచారణ షురు!



హైదరాబాద్ : ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కు సంబంధించి రెండో విడత విచారణ ప్రక్రియన స్పీకర్ గడ్డం ప్రసాద్ ) గురువారం అసెంబ్లీ కార్యాలయంలో ప్రారంభించారు. తొలి విడతలో నలుగురు ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్ లను రెండు దఫాలుగా విచారించారు. మరో నలుగురు ఎమ్మెల్యేలు డా. సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, అరికెపూడి గాంధీలను రెండో విడతలో విచారణ చేయనున్నారు. గురువారం ఉదయం తెల్లం వెంకట్రావు, మధ్యాహ్నం డాక్టర్ సంజయ్ లను విచారిస్తారు. వారిపై ఫిర్యాదు చేసిన కేపీ వివేకానంద, జగదీష్ రెడ్డిలతో పాటు ఇరువైపుల న్యాయవాదులను స్పీకర్ క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తారు. రేపు కూడా వారి విచారణ కొనసాగనుంది.

ఈనెల, 12, 13 తేదీలో మిగిలిన ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీలను విచారించనున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ తొలి విడతలో విచారించిన నలుగురు ఎమ్మెల్యేల అనర్హత అంశంపై జడ్జిమెంట్ ను రిజర్వ్ చేశారు. రెండో విడతలో మరో నలుగురు ఎమ్మెల్యేల విచారణ పూర్తి చేసి జడ్జిమెంట్ రిజర్వ్ చేసి..మిగిలిన మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిల అంశంపై క్లారిటీ తీసుకుని జడ్జిమెంట్ వెల్లడించనున్నట్లుగా సమాచారం. ఇప్పటికే సుప్రీంకోర్టు ఎమ్మెల్యేల అనర్హత కేసు విచారణలో స్పీకర్ కు ఇచ్చిన మూడు నెలల గడువు ఆక్టోబర్ 31తో ముగిసిపోగా..మరో రెండు నెలల గడువు కావాలని స్పీకర్ అభ్యర్థించిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్‌కు అండగా అన్ని వర్గాలు

● నవీన్ యాదవ్ భారీ మెజర్టీతో గెలుపు ఖాయం ● ఉప ఎన్నికల్లో గెలిచి బలహీన వర్గాల ఐక్యత చూపెట్టాలి ● నవీన్ యాదవ్‌కు ప్రభుత్వం కేబినెట్ అండగా ఉంది ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీని అన్ని వర్గాలు అండగా ఉన్నాయని, దీంతో జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని మధురా నగర్ లో గౌడ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించిన గౌడ సంఘాలు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సినీ నటుడు సుమన్ హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్,బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ,చిన్న శ్రీశైలం యాదవ్,ఇతర ముఖ్య నేతలు,గౌడ సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలని వారి సందేశాన్ని తెలియజేస్తున్నా. ఇది నియోజకవర్గానికి ఉప ఎన్నిక. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ గెలిపించారు. గౌడ్ లు , ముదిరాజ్, యాదవ్ నాయి బ్రాహ్మణ అన్ని బలహీన వర్గాలకు దేశంలోనే మొదటి సారి కుల సర్వే చేసి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చట్టం చేశాం. ఇక్కడ శాసన సభ ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంట్ లో అడ్డుకుంటున్నారు. ఉప ఎన్నికల్లో గెలిచి బలహీన వర్గాల ఐక్యత చూపెట్టాలి.. నవీన్ యాదవ్ కు ప్రభుత్వం కేబినెట్ అండగా ఉంది. మనవాడు మన సమస్యలు తెలిసిన వాడు. రాజకీయంగా అందరి మద్దతు ఉంటేనే విజయం సాధిస్తాం. అందరం మనమే అభ్యర్థి అనుకోని పని చేయాలి. రేణుకా ఎల్లమ్మ తల్లి బిడ్డను సర్దార్ సర్వాయి పాపన్న బిడ్డను. ఆపదలో ఉన్నప్పుడు రాకపోతే బాధ్యత ఉన్నది. ఈ సంవత్సరం 40 లక్షల ఈత మొక్కలు నాటడం జరిగింది. నేను ఉండే క్వార్టర్స్ లో కూడా ఈత చెట్లు పెట్టించాను. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలు బలహీన వర్గాల వారే ఉన్నారు.. వాళ్లంతా నాపట్ల సానుకూలంగా బ్రదర్ లా ఫీల్ అవుతారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వర్గాలనే తేడాలు లేకుండా ఐక్యంగా ఎంపిలమంతా ఉద్యమించాం. సినీ నటుడు సుమన్ గల్లి గల్లి తిరుగుతున్నారు నవీన్ యాదవ్ గెలుపు కోసం పని చేస్తున్నారు. మనమంతా షాపులు , దుకాణాలు ,వ్యాపార సముదాయాలు ఎక్కడికెళ్లినా నవీన్ యాదవ్ గెలుస్తున్నారు అని ప్రచారం చేయాలి.. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి ఛాంపియన్.. అలాంటి పార్టీ నవీన్ యాదవ్ కు అవకాశం ఇచ్చింది. అందరం ఐక్యంగా పని చేసి నవీన్ యాదవ్ ను గెలిపించుకోవాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## పెరిగిన కొండగట్టు అంజన్న టిక్కెట్ల ధరలు

● పెరుగుతున్న పూజ టిక్కెట్ల ధరలు ● 15 నుంచి పెరిగిన ధరలు అమలులోకి - ఆలయ ఈవో శ్రీకాంతరావు వెల్లడి



హైదరాబాదః : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో పూజల టిక్కెట్ల ధరలు పెంచనున్నట్లు ఆలయ ఈవో శ్రీకాంతరావు బుధవారం వెల్లడించారు. ప్రతి ఏడాది దాదాపు రూ.25 కోట్ల ఆదాయం సమకూరే ఆంజనేయ స్వామి ఆలయానికి నిత్యం 20 వేలకు పైగా భక్తులు వస్తారు. వసతులు అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ, ఆలయంలో కొత్తగా కొన్ని పూజా కార్యక్రమాలు ప్రవేశపెట్టడంతో పాటు వాటి టిక్కెట్ ధరలు గణనీయంగా పెంచడం విశేషం.

ఆలయంలో ఆర్జిత సేవల టిక్కెట్ల ధరలను పెంచేందుకు దేవాదాయ శాఖ కమిషనర్ ఆమోదం తెలిపినట్లు ఈవో వెల్లడించారు. ఈ నెల 15 నుంచి పెంచిన టిక్కెట్ల ధరలు అమలులోకి వస్తాయని, ఆలోగా భక్తుల స్పందనను గమనించడానికి శని, మంగళవారాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు వివరించారు.

కొత్తగా ప్రవేశపెట్టే పూజా కార్యక్రమాల ధరలు ఇలా :
సుప్రభాత సేవ ఇద్దరికి కలిపి రూ.1000
వడమాల భోగం రూ.1116
మన్యసూక్త హెూమం రూ.2 వేలు
శనిగ్రహ పీడ నివారణ పూజ (అమావాస్య రోజు మాత్రమే) రూ.1000

అధిక రేట్లతో మళ్లీ అమలయ్యేవి ఇవే :
చందనం పూజ (శని, మంగళవారాల్లో మాత్రమే) ప్రస్తుతం రూ.800 ఉండగా, పెంచబోయేది రూ.1500
అంతరాలయ దర్శనం ప్రస్తుతం రూ.400 ఇప్పుడు పెరిగేది రూ.800.
శాశ్వత అభిషేకం పాత రేటు రూ.1116. అమలు చేసేది రూ.10,116. దీంతో పదేళ్ల వరకూ భక్తుల పేరిట అభిషేకం చేస్తారు.

ఇక ప్రస్తుత సేవల వివరాలు ఇలా :
అభిషేకం రూ.500
సత్యనారాయణ వ్రతం రూ.400
కుంకుమ పూజ రూ.200
శ్రీవేంకటేశ్వరస్వామి సేవ రూ.300
శీఘ్రదర్శనం రూ.100
అతి శీఘ్రదర్శనం రూ.300
11 రోజుల హారతి రూ.150
21 రోజుల హారతి రూ.250
41 రోజుల హారతి రూ.400
కేశఖండనం రూ.50

"కొత్త పూజా కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా ఆలయానికి ఏడాదికి రూ.కోటి వరకు ఆదాయం సమకూరుతుందని భావిస్తున్నాం. కొండపైన సెల్టవర్ నిర్మాణానికి ఇండస్ సంస్థను కోరాము. ఆలయ పరిసరాల్లోని దుకాణాలను పార్కింగ్ ప్రాంతంలోకి మార్చి, అక్కడ భక్తులకు అదనపు టిక్కెట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తాం. అలాగే మునుల గుహ వద్ద ధ్యాన మందిరం నిర్మించడానికి నిర్ణయించాం."– శ్రీకాంతరావు, ఆలయ ఈవో కొండగట్టు

300 సంవత్సరాల చరిత్ర : తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో ఉన్న కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ దర్శనం సకల కార్యసిద్ధి కలిగిస్తుంది. మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి దాదాపు 35 కి.మీ దూరంలో ఉన్న ఈ ఆలయాన్ని సంతానం కోరుకునే వారు సందర్శిస్తే సంతానం పొందుతారని భక్తుల విశ్వాసం. పూజారి నిర్దేశించిన నియమనిష్టల ప్రకారం 45 రోజుల పాటు పూజలు చేస్తే పిల్లలు లేని వారికి తప్పకుండా సంతానం కలుగుతుందని హనుమాన్ భక్తుల విశ్వాసం. చుట్టూ కొండలు, సెలయేర్లు, పచ్చని ప్రకృతి మధ్యన వెలసిన ఈ ఆలయానికి 300 ఏళ్ల చరిత్ర ఉంది.

ఆలయ స్థల పురాణం ఇదే : ఈ కొండగట్టు ఆలయ స్థల పురాణం పరిశీలిస్తే త్రేతా యుగంలో రామ రావణ యుద్ధ సమయంలో లక్ష్మణుడు మూర్ఛపోగా హనుమ లక్ష్మణుని కోసం సంజీవని తేవడానికి బయలుదేరుతాడు. హనుమ సంజీవనిని తీసుకొని వచ్చేటప్పుడు మార్గమధ్యలో అనగా ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ముత్యంపేట గ్రామం వద్ద కొంత భాగము విరిగిపడిందట. ఆ భాగాన్నే కొండ గట్టుగా ప్రస్తుతం మనం పిలుస్తున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం మంత్రులు తుమ్మల, వాకిటి శ్రీహరి పాదయాత్ర

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఏజీ కాలనీలో మంత్రులు వాకిటి శ్రీహరి,తుమ్మల నాగేశ్వరరావు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ కూడ పాల్గొన్నారు. పాదయాత్రలో భాగంగా ప్రజల దగ్గరికి వెళ్లి వారిని అప్యాయంగా పలకరించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జై కాంగ్రెస్ నినాదాలతో, డప్పు చప్పులతో వెంగళరావు నగర్ వీధులు మార్మోగాయి.

గెలుపే లక్ష్యంగా ఇంటింటా బొట్టు కార్యక్రమం

గెలుపే లక్ష్యంగా ఇంటింటా బొట్టు కార్యక్రమం చేపడుతూ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మినిస్టర్ వాకిటి శ్రీహరి సతీమణి లలిత , నవీన్ యాదవ్ సతీమణి వర్ష ఈ మేరకు ప్రచారం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకై గురువారం రోజు వెంకటగిరి లో డోర్ టు డోర్ ఇంటింటా బొట్టు

ప్రచారంలో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్ హయంలో అభివృద్ధి శూన్యం

మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి లలితా శ్రీహరి

బీఆర్ఎస్ హయంలో జూబ్లీహిల్స్ అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి



సాధ్యమని మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి మాజీ ఎంపీటీసీ లలితా శ్రీహరి గారు అన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసఫ్ గూడ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా 'గెలుపే లక్ష్యంగా ఇంటింటా బొట్టు కార్యక్రమం" ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించారు.మంత్రి వాకిటి శ్రీహరి గారి సతీమణి మాజీ ఎంపీటీసీ లలిత గారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అంటే ఏదో సంపన్నులు ఉండే ప్రదేశం అనుకున్నాను,కానీ వాస్తవ పరిస్థితులు చూస్తే అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు.ఇక్కడి బస్తీలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి.డ్రైనేజీ వ్యవస్థ అయితే అధ్వానంగా ఉందన్నారు.గత పది ఏళ్ళు బిఆర్ఎస్ హయంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు.ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే తప్ప అభివృద్ధి జరగదని తెలిపారు.మహిళా సాధికారతలో భాగంగా అన్నిరంగాల్లో మహిళలకు పెద్దపీట వేస్తున్న పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఒక్క మహిళా మంత్రి లేకుండా ఉన్న క్యాబినెట్ ఏదైనా ఉందంటే అది బి.ఆర్.ఎస్ పాలనలోనే జరిగిందని మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ మంత్రులుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు.ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఇంట్లో ఒక తమ్ముడి లాగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే తమ్ముడు నవీన్ యాదవ్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి కొండాసురేఖ,మేయర్ గద్వాల విజయలక్ష్మి,నవీన్ యాదవ్ భార్య వర్ష, మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల, కాంగ్రెస్ నాయకురాలు ఇందిరా శోభన్ తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారులతో మంత్రి తుమ్మల భేటీ

● కేంద్రం కేటాయించిన ఎరువులపై ఆరా ● పలు అంశాలు వెల్లడించిన అధికారులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : యాసంగి సీజన్ కి సంబంధించిన ఎరువుల సరఫరాలపై రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులతో గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గోపి మాట్లాడుతూ యాసంగి సీజన్ కోసం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 1.45 లక్షల మెట్రిక్ టన్నుల డిఏపి, 7 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 0.65 లక్షల మెట్రిక్ టన్నులు ఎమ్ఓపి, 0.60 లక్షల మెట్రిక్ టన్నుల ఎస్ఎస్పి ఎరువులను కేంద్రం రాష్ట్రానికి కేటాయించడం జరిగిందని అన్నారు. మంత్రి తుమ్మల ఆదేశాలతో రాష్ట్రానికి కేటాయించిన 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో 6 లక్షల మెట్రిక్ టన్నులను అక్టోబర్, నవంబర్ మరియు డిసెంబర్ నెలలలో నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సరఫరా చేయాల్సిందిగా కోరడం జరిగిందని, దానికి తగ్గట్లుగా నిరంతరము సంబంధిత అధికారులతో సంప్రదిస్తూ రాష్ట్రానికి రావాల్సిన ఎరువులను ముందుగానే తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. గత సీజన్ లో కేంద్ర ప్రభుత్వాన్ని సీజన్ ప్రారంభం కాకముందే అడిగినా ఎరువులు కేటాయించిన ప్రకారం సరఫరా చేయలేదని గుర్తుచేశారు. ఈ సీజన్ లో అయినా కేంద్రం కేటాయించిన ఎరువులను 60 నుంచి 70 శాతం మేర అక్టోబర్, నవంబర్ డిసెంబర్ లలో సరఫరా చేసినట్లయితే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ చేయవచ్చనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కేటాయించిన ఎరువులలో 70 శాతం వరకు ముందస్తుగా తెప్పించుకున్నట్టయితే, తరువాత నిరంతరం వచ్చే ఎరువులతో కలిపి రైతులకు అవసరమున్నంత మేరకు, ఏదైతే గత యాసంగి, అంతకుముందు వానాకాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయగలిగామో అలానే ఈ యాసంగిలో కూడా చేయవచ్చని అధికారులకు సూచించారు. కేంద్రం ప్రభుత్వము అక్టోబర్ మరియు నవంబర్ నెలలకు రాష్ట్ర ప్రభుత్వము కోరినట్లుగా నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల మేర యూరియా కేటాయించిందని, అయితే గత నెలలో ఇంకా 37 వేల మెట్రిక్ టన్నుల యూరియా, ఓడరేవుల నుండి రాష్ట్రానికి చేరుకోవాల్సి ఉందని, ఈ నెలలో ఇప్పటికే 25 వేల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి చేరుకున్నట్లు, దీంతో 1.88 లక్షల మెట్రిక్ టన్నులు అక్టోబర్ నుండి ఇప్పటివరకు సరఫరా అయినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.43 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 58 వేల టన్నుల డిఏపి, 2.09 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఈ బఫర్ నిల్వలు రానున్న రోజుల్లో మరింతగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే రైల్వే శాఖ వారు వరంగల్ రేక్ పాయింట్ ను అలాగే చింతలపల్లి పాయింట్ కు మార్చాలని నిర్ణయించడం జరిగిందని, ఇలా ఒక్కసారిగా వరంగల్ రేక్ పాయింట్ ను మూసివేయడం వలన ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎరువుల సరఫరాలో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని, కావున 4 నుండి 5 నెలల పాటు అది పూర్తి స్థాయిలో వాడకంలో వచ్చేదాకా వరంగల్ రేక్ పాయింట్ ను కొనసాగించాలని రైల్వే మంత్రి ని లేఖ ద్వారా అభ్యర్థించారు. మరోవైపు నవంబర్ నెల యూరియా సరఫరా ప్రణాళిక ప్రకారం రాష్ట్రానికి 2.00 లక్షల మెట్రిక్ టన్నులను కేంద్ర ఎరువుల శాఖ కేటాయించగా, అందులో 1.29 లక్షల మెట్రిక్ టన్నులు దిగుమతి యూరియా కాగా, మిగతా 0.71 లక్షల మెట్రిక్ టన్నులు దేశీయ వనరుల నుండి కేటాయించబడ్డాయి. అక్టోబర్ నెలకు సంబంధించి కంపెనీల నుండి రాష్ట్రానికి రావాల్సిన దిగుమతి యూరియాలో 0.37 లోటు ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో యూరియా వినియోగం ప్రధానంగా డిసెంబర్ మూడో వారం నుండి ఉంటుందని, ఆ సమయంలో మక్కజొన్న, వరి పంటలతో గరిష్ట స్థాయికి చేరుకుంటుందని, ఈ సమయాలలో ఎరువుల కొరత రాకుండా ఉండటానికి కేంద్రం వెంటనే 0.50 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించడంతో పాటు, ద్వారా త్వరితగతిన రవాణా చేయాలని కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల శాఖ మంత్రిగారిని కోరినట్లు తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి గట్టి షాక్..

సునీతకు వ్యతిరేకంగా ఏకమైన మాగంటి ఫ్యామిలీ

హైదరాబాద్ః మాగంటి గోపీనాథ్ చనిపోయే వరకు ఆయనకు రెండు పెళ్లిళ్లు అని, ఇద్దరు భార్యలున్నారనే విషయం ఎవరికీ తెలియదు. ఆయన మరణం తర్వాత ఉప ఎన్నికల సందర్భంగా ఆ కుటుంబ వ్యవహారం రచ్చకెక్కింది. మాగంటి సునీత ఆయన రెండో భార్యగా తెలుస్తోంది. అయితే మొదటి భార్యను బీఆర్ఎస్ ఎందుకు గుర్తించలేదు, మొదటి భార్య సంతానాన్ని బీఆర్ఎస్ ఎందుకు పరిగణలోకి తీసుకోలేదనేదే ఇక్కడ ఆశ్చర్యకరం. మాగంటి గోపీనాథ్ మరణం తర్వాత ఆయన రెండో భార్యకు బీఆర్ఎస్ టికెట్ ఇచ్చింది. పోనీ రెండో భార్యే అసలైన వారసురాలు అని ఫ్యామిలీ అంతా తీర్మానించిందా అంటే అదీ లేదు. కానీ బీఆర్ఎస్ మాత్రం ఆ ఫ్యామిలీ పరువుని రచ్చకీడ్చినట్టయింది.

**అసలు వారసులం మేమే.. :** ఇటీవల మాగంటి గోపీనాథ్ కన్నకొడుకుని నేనేనంటూ ప్రద్యుమ్న తారక్ అనే యువకుడు ఈసీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. మాగంటి గోపీనాథ్ భార్య అంటూ సునీత అనే మహిళ అఫిడవిట్ లో తప్పుడు సర్టిఫికెట్లు సమర్పించిందని, ఆమె నామినేషన్ రద్దు చేయాలని కోరారు. దీంతో ఈ వ్యవహారం బయటపడింది. ఇప్పుడు ప్రద్యుమ్న తారక్ తల్లి, అంటే మాగంటి గోపీనాథ్ మొదటి భార్య కూడా తెరపైకి వచ్చారు. ఆమె పేరు మాగంటి మాలిని దేవి. తమకు ఆస్తులేమీ వద్దని, అసలు తమని కాకుండా ఇంకో మహిళను మాగంటి గోపీనాథ్ భార్యగా గుర్తించడమేంటని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**విడాకులయ్యాయా? :** పోనీ మాగంటి గోపీనాథ్‌కి మొదటి భార్యతో విడాకులయ్యాయా అంటే అదీ లేదు. అలాంటప్పుడు రెండో భార్యకి బీఆర్ఎస్ ఎందుకు ప్రయారిటీ ఇచ్చిందనేదే ఇక్కడ అసలు ప్రశ్న. పోనీ మొదటి భార్య మాగంటి కుటుంబంతో సంబంధం తెంచేసుకుందా అంటే దానికి సమాధానం లేదు. మొదటి భార్యని, ఆమె కుమారుడిని కూడా మాగంటి గోపీనాథ్ దగ్గరకు రానిచ్చేవారు కాదని, ఆయన మరణం సమయంలో కూడా వారిని దూరం పెట్టారని తెలుస్తోంది.


**తల్లి ఆవేదన.. :** చివరిగా మాగంటి గోపీనాథ్ తల్లి కూడా ఈ విషయంపై కేటీఆర్ ని నిలదీస్తూ మీడియాతో మాట్లాడటం విశేషం. గోపీనాథ్ వెంటిలేటర్ పై ఉన్న సమయంలో తనని కూడా దూరం పెట్టారని, తల్లిగా తన కొడుకుని చూసే అవకాశం తనకు ఇవ్వలేదన్నారామె. అసలు గోపీనాథ్ మరణమే ఓ మిస్టరీ అన్నారు. దానికి కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. దీంతో కేటీఆర్ ఇరుకున పడ్డారు.



**బీఆర్ఎస్ కి భారీ షాక్.. :** ఎన్నికలకు ఇంకా 5 రోజులే సమయం ఉంది. ఈ టైమ్ లో మాగంటి గోపీనాథ్ ఫ్యామిలీ గొడవలు బయటకు రావడం బీఆర్ఎస్ కి పెద్ద షాక్ అనే చెప్పాలి. ఇప్పటి వరకూ మాగంటి సునీత, గోపీనాథ్ భార్య అని మాత్రం చెబుతూ వచ్చారు బీఆర్ఎస్ నేతలు. కనీసం మొదటి భార్య ప్రస్తావన కూడా చేయలేదు. కొడుకు రచ్చ కెక్కినా, ప్రచారంలో కూడా ఆ విషయాన్ని ప్రస్తావించలేదు కేటీఆర్. ఇప్పుడు మాగంటి గోపీనాథ్ తల్లి నేరుగా కేటీఆర్ పై ఆరోపణలు చేస్తున్నారు. కనీసం వీటికయినా ఆయన సమాధానం చెబుతారేమో చూడాలి. మాగంటి ఫ్యామిలీ గొడవలు బీఆర్ఎస్ ఓటమిని ఖాయం చేస్తున్నాయని అంటున్నారు విశ్లేషకులు.

## సీఎం రేవంత్ రెడ్డిపై ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారత రాష్ట్ర సమితి నేతలు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జూబ్లీహిల్స్ ఆర్ఓను కలిసి ఫిర్యాదు చేశారు. కేసీఆర్ పై ఆయన అసభ్యకర వ్యాఖ్యలు చేశారని, ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీది ఫెవికాల్ బంధమని, కేసీఆర్ బీఆర్ఎస్ ను ఆ పార్టీకి తాకట్టు పెట్టారని సీఎం రేవంత్ అన్నారు. అందుకే కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగించి 3 నెలలైనా ఇంతవరకూ స్పందించలేదని ఆరోపించారు. అలాగే జూబ్లీహిల్స్ లో మైనార్టీలను మభ్యపెట్టేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన అనంతరం బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో కోడ్ ను ఉల్లంఘించారని ఆరోపించారు. ఆయన ఒక మతాన్ని కించపరిచేలా మాట్లాడారని, అందుకే రిటర్నింగ్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. కోడ్ ఉల్లంఘించిన రేవంత్ పై ఈసీ చర్యలు తీసుకోవాలని, ప్రచారం నుంచి ఆయన్ను నిషేధించాలని డిమాండ్ చేశారు.



విజయం అంతిమం కాదు,
వైఫల్యం ప్రాణాంతకం కాదు:
కొనసాగించాలనే ధైర్యమే
ముఖ్యం."
- విన్స్టన్ చర్చిల్



"మీరు ఉన్నదానితో, మీరు ఉన్న
చోట మీరు చేయగలిగినది
చేయండి."
- థియోడర్ రూజ్‌వెల్ట్



"అది పూర్తయ్యే వరకు అది
ఎల్లప్పుడూ అసాధ్యం
అనిపిస్తుంది."
- నెల్సన్ మండేలా

# 12న కేబినెట్‌లో గిగ్ వర్కర్ల బిల్లు ఆమోదం

● కొత్త చట్టం ద్వారా గిగ్ వర్కర్ల భద్రత, హక్కులు, సామాజిక రక్షణ కల్పిస్తాం ● కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 12న కేబినెట్ సమావేశం జరగబోతోందని, ఆ సమావేశంలో కార్మికులు, ముఖ్యంగా గిగ్ వర్కర్ల బిల్లు ఆమోదం చేయించుకుని అనంతరం ఆ బిల్లును అసెంబ్లీ లో ప్రవేశపెడతామని కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు. ఈ కొత్త చట్టం ద్వారా గిగ్ వర్కర్ల కు భద్రత, హక్కులు, సామాజిక రక్షణ కల్పిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో గురువారం నాడు గిగ్ వర్కర్లు, కార్మిక శాఖ అధికారులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఆయన వివరించారు. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా ఒక యాక్ట్ తీసుకురాబోతున్నామన్నారు. ఈనెల 12న జరగబోయే క్యాబినెట్ సమావేశంలో గిగ్ వర్కర్ల బిల్లుకు ఆమోదం పొందనుందన్నారు. ఈ బిల్లు రాహుల్ గాంధీ ఆలోచనల్లో భాగంగా తీసుకువస్తున్నామన్నారు. రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తర్వాత బిల్లును అసెంబ్లీకి ప్రవేశపెడతామని వివరించారు. గిగ్ వర్కర్లకు కొత్త చట్టం ద్వారా భద్రత, హక్కులు, మరియు సామాజిక రక్షణ కల్పించబోతున్నామని వివరించారు. ఈ "కొత్త చట్టం ఎలా ఉపయోగపడుతుంది, ఎలాంటి మార్పులు లేదా చేర్పులు అవసరమో కూడా ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తుంది. గిగ్ వర్కర్ల భవిష్యత్తు భద్రపరచడంతో పాటు వారికి స్థిరమైన హక్కులు అందించేందుకు చర్యలు తీసుకుంటాం " అని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

రాష్ట్రంలో పనిచేస్తున్న గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లకు సంక్షేమం, సామాజిక భద్రత, బీమా తదితర సదుపాయాలు కల్పించేందుకు కార్మికశాఖ తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్ల (రిజిస్ట్రేషన్, సామాజిక భద్రత, సంక్షేమం) ముసాయిదా బిల్లు రూపొందించింది. ఈ బిల్లుపై ఈ నెల 28 వరకూ అభ్యంతరాలు స్వీకరించి తుది ముసాయిదా సిద్ధం చేయనుంది. మే 1 నుంచే అమలు చేయాలని భావిస్తోంది. ఈ వర్కర్ల ఉద్యోగ భద్రత, బీమా, హక్కుల కోసం ప్రభుత్వం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయనుంది. సంక్షేమ నిధినీ సమకూర్చనుంది. ఈ కార్మికులందరికీ విశిష్ట గుర్తింపు సంఖ్యను జారీచేయనుంది.

**కార్మికశాఖ మంత్రి ఛైర్మన్‌గా బోర్డు**

కాగా, హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే ఈ బోర్డుకు కార్మికశాఖ మంత్రి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. కార్మికశాఖ జాయింట్ కమిషనర్ స్థాయి అధికారి సీఈవోగా ఉంటారు. కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ప్రతినిధి... కార్మిక, ఐటీ, ఆర్థిక, వాణిజ్య పన్నులు, రవాణాశాఖ అధిపతులు, కార్మికశాఖ కమిషనర్ సభ్యులుగా ఉంటారు. బోర్డు సీఈవో మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తారు. గిగ్‌వర్కర్ల నుంచి నలుగురు, అగ్రిగేటర్ల నుంచి నలుగురు, గిగ్‌వర్కర్ల కోసం పనిచేస్తున్న పౌరసంఘాల నుంచి ఇద్దరు చొప్పున సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. ఐటీ సాంకేతిక నిపుణుడు ప్రత్యేక ఆహ్వానితుడిగా ఉంటారు. అగ్రిగేటర్లు, పౌరసంఘాల నుంచి కనీసం ఒక మహిళ సభ్యురాలిగా ఉండాలి. నామినేట్ సభ్యుల పదవీకాలపరిమితి మూడేళ్లు.

**అందరూ రిజిస్టర్ చేసుకోవాల్సిందే...**

చట్టం అమల్లోకి వచ్చిన 45 రోజుల్లోగా అగ్రిగేటర్లు, యాజమాన్యాలు ఈ సంక్షేమ బోర్డులో రిజిస్టర్ చేసుకోవాలి. ప్రతి గిగ్, ప్లాట్‌ఫాం వర్కరు తమ పేర్లు నమోదు చేసుకునేందుకు సెల్ఫ్‌రిజిస్టర్ వ్యవస్థను అందుబాటులోకి తెస్తారు. ఈ వివరాలను బోర్డు వెబ్‌పోర్టల్‌లో పొందుపరుస్తుంది. అగ్రిగేటర్లు.. ప్రతి మూడు నెలలకోసారి తమవద్ద నమోదైన వర్కర్ల వివరాల్లో మార్పులు చేర్పులను బోర్డుకు అందజేయాలి. సామాజిక భద్రత, బీమా పథకాల కోసం ఏర్పాటు చేసే సంక్షేమ నిధికి అగ్రిగేటర్లు, ప్లాట్‌ఫామ్‌ల యాజమాన్యాలు.. గిగ్‌వర్కర్‌కు ప్రతి లావాదేవీకి చేసే చెల్లింపుల్లో 1శాతానికి తక్కువ కాకుండా.. రెండు శాతానికి మించకుండా జమ చేయాలి. ఎవరైనా అగ్రిగేటర్, యాజమాన్యం ఫీజును సంక్షేమ నిధికి చెల్లించకుంటే ఏడాది జైలు లేదా రూ.2 లక్షల జరిమానా లేదా రెండూ విధించే అంశాన్ని చట్టంలో పొందుపరిచారు.

గిగ్, ప్లాట్‌పాం వర్కర్లను సమగ్ర దర్యాప్తు, వారం రోజుల నోటీసు లేకుండా తొలగించడానికి వీల్లేదు. వినియోగదారులను భౌతిక, మానసిక వేధింపులకు గురిచేసినట్లు గుర్తిస్తే వెంటనే తొలగించవచ్చు. గిగ్‌వర్కర్లకు యాజమాన్యాలు సకాలంలో చెల్లింపులు చేయాలి. గిగ్‌వర్కర్ల ఉద్యోగ, సామాజిక భద్రత పథకాల చెల్లింపులు, ఇతర ప్రోత్సాహకాలపై ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమిస్తుంది.

**వెబ్‌సైట్లో బిల్లు..**

ఈ బిల్లును కార్మికశాఖ...వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచింది. ఈ బిల్లుపై సూచనలు, సలహాలు, అభ్యంతరాలను ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఈ-మెయిల్ ఐడీ %స్త్ర.స్త్రఅస్త్ర.శ్రీఖఎశీబతీఏస్త్రమ్ఖఅశ్రీ.ఎశీఎ% ద్వారా లేదా కాగితరూపంలో హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మికశాఖ కమిషనర్ కార్యాలయంలో అందించాలని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్ల బిల్లు ముసాయిదాను వెంటనే ప్రజాభిప్రాయ సేకరణకు అందుబాటులో పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కార్మికశాఖ అధికారులను ఇటీవల ఆదేశించారన్నారు. బిల్లును అమల్లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారని దీంతో సచివాలయంలో గిగ్‌వర్కర్లు, యూనియన్ల ప్రతినిధులు, వివిధశాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రత్యేకంగా సమావేశమయ్యామన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఉన్నతాధికారులు ముసాయిదా బిల్లులోని అంశాలను అధికారులు వివరించగా.. పలు మార్పులు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడం గమనార్హం. ఈ క్రమంలో "రాష్ట్రంలో 4 లక్షల మంది రవాణా, ఆహారం-ప్యాకేజ్ డెలివరీల్లో గిగ్‌వర్కర్లుగా పనిచేస్తున్నారు. వీరి భద్రతకు చట్టం తెస్తామని ఎన్నికలకు ముందే హామీ ఇచ్చాం. దేశంలోనే మొదటిసారిగా గిగ్‌వర్కర్లకు రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తించేలా 2023లో ఉత్తర్వులు జారీచేశాం. ప్రభుత్వం రూపొందించే కొత్త చట్టం దేశానికి మార్గదర్శకంగా ఉండాలి" అని మంత్రి వివేక్ వెంకట స్వామి సూచించారు. ఈ మీడియా సమావేశంలో కమిషనర్ ఆఫ్ లేబర్ దాన కిశోర్, అడిషనల్ కమిషనర్ ఆఫ్ లేబర్ డాక్టర్ ఈ. గంగాధర్ తో పాటు పలువురు గిగ్ వర్కర్లు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడిన రైతు కమిషన్ ఛైర్మన్

**కోట్ల విలువ చేసే భూమిని వ్యవసాయ శాఖకు రిజిస్ట్రేషన్ చేసిన కోదండరెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఇచ్చిన మాట ప్రకారం తన సొంత భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేశారు రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి. గురువారం ఇబ్రహీం పట్నం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధికారికంగా వ్యవసాయ శాఖకు రిజిస్ట్రేషన్ చేశారు. రెండు నెలల క్రితమే తన సొంత గ్రామం ఐనా యాచారం గ్రామంలోని 4 కోట్ల విలువ చేసే 2 వేల గజాల స్థలాన్ని, అందులో వున్న భవనాన్ని వ్యవసాయశాఖకు రాసివ్వనున్నట్లు ప్రకటించారు. యాచారం మండలంలోని రైతులు పండించే ఉత్పత్తుల నిల్వ, ఇతర వ్యవసాయ పరికరాలు, పనిముట్లు పెట్టుకోడానికి ఎంతో ఉపయోగకరంగా వుంది. ఇక శాశ్వతంగా రైతులకు ఉపయోగకరంగా ఉండాలంటే ప్రభుత్వానికి రాసిస్తే బాగుంటదనే ఆలోచనతో రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గతంలోనే ఈ విషయాన్ని స్వయంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కలిసి వివరించారు. ఐతే దానికి సంబంధించిన అధికారికంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ రోజు ముగిసింది. ఇబ్రహీం పట్నం సబ్ రిజిస్టర్ హర్షన్ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ జరిగింది. ఈ ప్రక్రియలో వ్యవసాయ శాఖ తరుపున రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉషా, ఏడీఏ సుజాత, ఏవో రవినాథ్, కమిషన్ అధికారి హరివెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

**11వ తేదీన జూబ్లీహిల్స్**

## ఉపఎన్నిక ఓటర్లకు ఫోటో ఐడీ తప్పనిసరి

**ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నవంబర్ 11న జరగబోయే జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నికలో ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఓటరు తప్పనిసరిగా ఫోటో గుర్తింపు కార్డు తీసుకురావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి ముందు తమ ఓటరు ఫోటో ఐడీ కార్డు చూపించాలి. ఓటరు కార్డు లేని వారు కింద పేర్కొన్న 12 ఫోటో గుర్తింపు పత్రాలలో ఏదైనా ఒకదాన్ని చూపించవచ్చని అన్నారు. వీటిలో ఆధార్ కార్డు , ఎంఎన్ఆర్ఈజీఏ ఉద్యోగ కార్డు , బ్యాంకు లేదా పోస్టాఫీస్ జారీ చేసిన ఫోటో ఉన్న పాస్‌బుక్ , హెల్త్ ఇన్స్యూరెన్స్ స్మార్ట్ కార్డు (ఆయుష్మాన్ భారత్ కార్డు సహా) , డ్రైవింగ్ లైసెన్స్ . పాన్ కార్డు . నేషనల్ పాప్యులేషన్ రిజిస్టర్ (ఎన్‌పీఆర్) కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు , భారత పాస్‌పోర్టు , ఫోటోతో ఉన్న పెన్షన్ పత్రం , ప్రభుత్వ, పీఎస్‌యూ లేదా పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగి గుర్తింపు కార్డు , ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అధికార గుర్తింపు కార్డు , సామాజిక న్యాయశాఖ జారీ చేసిన వికలాంగుల యూనిక్ ఐడీ కార్డు

, విదేశీ ఓటర్లు 1950 లోని సెక్షన్ 20 ఏ ప్రకారం నమోదు అయిన వారు తమ భారత పాస్‌పోర్టు చూపించాలన్నారు. ఓటరు సమాచారం స్లిప్‌లు పోలింగ్‌కు కనీసం ఐదు రోజుల ముందుగానే పంపిణీ చేస్తారు. అయితే అవి గుర్తింపు పత్రాలుగా ఉపయోగించరాదు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఓటర్లు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో ధృవీకరించుకుని, చెల్లుబాటు అయ్యే ఫోటో ఐడీతో పోలింగ్ కేంద్రాలకు వచ్చి నవంబర్ 11న బాధ్యతగా ఓటు వేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# కమిటీలు కాదు ఫీజుల బకాయిలు ఇవ్వండి

● కాంట్రాక్టర్ల నిధుల కేటాయింపుకు కమిటీలు వేసుకోండి ● తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో ధర్నా
● మద్దతు తెలిపిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లింపులపై కమిటీలతో కాలయాపన చేయడం మానుకోవాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. విద్యకు పెద్దపీట వేస్తామన్న సర్కార్..కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నదని, పేద విద్యార్థుల ఫీజు బకాయిలు మాత్రం చెల్లించడం లేదని మండిపడ్డారు. గురువారం ప్రభుత్వ తీరును నిరసిస్తూ గన్‌పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మాజీ మంత్రి, బీఆర్ ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ మద్దతు తెలుపగా..బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజుల బకాయిలు ఇవ్వండి, చదువుకుంటాం కమిటీల పేర్లతో కాలయాపన చేయవద్దు విద్యార్థులు గన్ పార్క్ వద్ద ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు.

రూ.12 వేల కోట్లు ఫీజుల బకాయిలు చెల్లించకుండా.. 14 లక్షల 75 వేల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం మాడుతుంది.పేదలకు ఉన్నత విద్య అందరిని ద్రాక్షగా మారుతుంది. ఫీజు రియంబర్స్మెంట్ స్కీమ్ ఎత్తివేసే కుట్రలో భాగంగానే నిర్లక్ష్యం వహిస్తూ, కోతలు ఆంక్షలు కమిటీల పేర్లతో కాలయాపన చేస్తుందని ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజీ యాజమాన్యాలు ఫీజుల బకాయిలు అడుగుతే విజిలెన్స్ దాడుల? బ్లాక్మెయిల్ చేస్తున్నారు, రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో ప్రవేట్ కళాశాలలో దివాలా తీసాయి అధ్యాపకులకు జీతాలు చెల్లించలేకపోతున్నారు, భవనాల అద్దెలు కట్టలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజుల బకాయిలు చెల్లించకుంటే రాష్ట్రాన్ని అగ్నిగుండం గా మారుస్తాం దానికి ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని హెచ్చరించారు.

# కవిత టార్గెట్.. కారు పార్టీ.. టచ్‌లో గులాబీ నేతలు?

తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: జాగృతి అధ్యక్షురాలు కవిత పార్టీ ఏర్పాటుపై పనులను స్పీడప్ చేసిందా? ఇప్పటి వరకు కవిత ఏం మాట్లాడినా కారు పార్టీలో ఓ అలజడి మొదలయ్యేది. కానీ ఇప్పుడా డోస్ పెంచారు కవిత. ఏకంగా బీఆర్ఎస్‌లో అసంతృప్తి నేతలను టార్గెట్ చేసేలా ఉన్నాయి ఆమె వ్యాఖ్యలు. అంతేకాదు ఇప్పటికే కవిత చేసిన వ్యాఖ్యలతో గులాబీ పార్టీలో గుబులు పెరిగిందట. ఇంతకీ కవిత పొలిటికల్ స్టెప్స్ ఎటు వైపు? అవి బీఆర్ఎస్‌పై ఎలాంటి ఇంపాక్ట్ చూపించబోతున్నాయి.

**బీఆర్ఎస్ టార్గెట్‌గానే కవిత మాటలు:**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మాటలు ఏవైనా.. చేతలు ఏవైనా అవన్నీ బీఆర్ఎస్ టార్గెట్‌గానే ఉంటున్నాయనే టాక్ వినిపిస్తోంది. ఈ మధ్యకాలంలో మీడియా ముందుకు వచ్చిన ప్రతి సందర్భం సంచలనంగా మారుతుంది. ఎప్పుడు ఎవరి మీద ఏ ఆరోపణలు చేస్తుందో అన్న భయం నేతలను వెంటాడుతోంది. ముఖ్యంగా ఈ భయం బీఆర్ఎస్ నేతలకే ఎక్కువగా ఉంటుందట. ఎందుకంటే బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న అంశాలు, నేతలపై ఆమె చేస్తున్న వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయట.

**బీఆర్ఎస్ కీలక నేతలు తనతో టచ్‌లో ఉన్నారన్న కవిత:**

తాజాగా కవిత మరో బాంబు పేల్చింది. బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతలు తనతో టచ్‌లో ఉన్నారని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. బీఅర్ఎస్ పార్టీలో చాలమంది నేతలు, ఉద్యమకారులు అసంతృప్తితో ఉన్నారని.. బీఆర్ఎస్‌ను వీడి జనంబాట పట్టాక అసంతృప్తి నేతలు నాతో టచ్ లోకి వచ్చారంటూ చేసిన కామెంట్స్ కారు పార్టీలో సంచలనంగా మారాయట. కవితతో టచ్‌లో ఆ నేతలు ఎవరు..? ఎందుకు బీఆర్ఎస్ పార్టీని వీడాలనుకుంటున్నారు..? ఎందుకు సంప్రదింపులు చేస్తున్నారు? అనేది ఇప్పుడు గులాబీ పార్టీలోనూ చర్చకు తెరలేపాయట. అంతేకాదు ఎక్కడ చాన్స్ దొరికినా బీఆర్ఎస్ పార్టీకి చురకలు అంటించడమే ఆమె పనిగా పెట్టుకున్నారు. అవినీతి చేశారు, అశ్రద్ధ చేశారు అంటూ విమర్శలు, ఆరోపణలు చేస్తూ స్పీచ్‌లు ఇస్తున్నారు కవిత. అది ప్రాజెక్ట్ అయినా.. రైతాంగ విధానమైనా.. ఇలా టాపిక్ ఏదైనా అందులో బీఆర్ఎస్‌ను టార్గెట్‌గా చేసుకోవడం ఇప్పుడు కామన్‌గా మారింది కవితకు.

**సమయం వచ్చినప్పుడు చెబుతానన్న కవిత**

ఇటీవల కాలంలో బీఆర్ఎస్‌లో జరుగుతున్న పరిణామాలపైన కవిత స్పందిస్తూనే ఉన్నారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలను కవిత బయటకు చెబుతున్న పరిస్థితులున్నాయి. బీఆర్ఎస్ నేతల అసంతృప్తిగా ఉన్నారనే కామెంట్స్ చేయడం వెనక కవిత వ్యూహం ఏంటి అనేది చర్చినీయంశంగా మారింది. బీఆర్ఎస్ సీనియర్ నేతలు టచ్ లో ఉన్నారని వ్యాఖ్యలు చేయడం ద్వారా%ొ% బీఆర్ఎస్ పార్టీని డీమోరల్ చేసేందకు మాట్లాడుతున్నారా? లేదా నిజంగానేనా నేతలు టచ్‌లో ఉన్నారా? అనే దానిపై పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా చర్చ నడుస్తుందట. జనం బాట కార్యక్రమం కోసం జిల్లాల పర్యటనకు వస్తున్న తనకు కారు పార్టీలోని అసంతృప్తి నేతలు టచ్‌లోకి వస్తారని నిన్ను కూడా వస్తుందా త్వరలోనే లిస్టు చెబుతానని చెప్పడంతో గులాబీ పార్టీలో కలకలంగా మారుతుందట. కవితకు టచ్‌లోకి వెళ్లిన ఆ నేతలు ఎవరు అనేది ఆరా తీస్తున్నట్లు పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయట.

**పార్టీని ఏర్పాటు చేయడంపై కవిత ఫోకస్:**


కవిత పార్టీని ఏర్పాటు చేయడంపై కూడా ఫోకస్ చేశారు. పార్టీ పెడితే తమకు అవకాశం ఇవ్వాలని ముందస్తుగానే బీఆర్ఎస్ తోపాటు ఇతర పార్టీల నేతలు సైతం కవితతో సంప్రదింపులు చేస్తున్నట్లు సమాచారం. కొంతమంది నేరుగా కలవడం, మరికొందరు ఫోన్ లు చేసి ఆశీర్వాదం కావాలని అడుగుతున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీ నేతలు సంప్రదిస్తున్నారని, వారి లిస్టు చెప్పాలంటే చేంతాడంత ఉందని, అది సమయం వచ్చినప్పుడు చెబుతానని స్పష్టం చేస్తున్నారు కవిత. ఇంతకి ఆ లిస్టులో కీలక నాయకులు ఎవరనేది ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. ఆ లిస్టులో మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ మాజీ ఛైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు సైతం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. కొంతమంది బీఆర్ఎస్ నుంచి ప్రస్తుతం ప్రజాప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు సైతం ఉన్నట్లు ప్రచారం ఊపందుకుందట.

**ఓ స్పేస్‌ను క్రియేట్ చేసుకునే పనిలో కవిత:**

అంతేకాదు కరెంట్ పాలిటిక్స్‌లో తనకంటూ ఓ స్పేస్‌ను క్రియేట్ చేసుకునే పనిలో ఉన్నారు కవిత. దీనికి తగ్గట్టుగానే ఆమె అడుగులు పడుతున్నట్టు కనిపిస్తోంది. రాష్ట్రంలో కచ్చితంగా రాజకీయ శూన్యత ఉందని%ొ% కొన్ని పార్టీలను నమ్ముకొని దగాపడ్డం అని ప్రజలు తనతో చెబుతున్నారంటున్నారు కవిత. తమ ప్రాధాన్యం ప్రజల సమస్యలు తీర్చటమే అని.. ప్రజల గొంతుకగా మారుతామంటున్నారు. అంతేకాదు జాగృతిని పొలిటికల్ పార్టీగా ఎస్టాబ్లిష్ చేసే పనిలో కూడా ఉన్నారు కవిత. జాగృతి రాజకీయ వేదికే అని.. తాము చాలా సందర్భాల్లో రాజకీయాలు మాట్లాడామని చెబుతున్నారు. తాము ప్రజలకోసమే పోరాడుతామని పదే పదే చెబుతున్నారు. అంతేకాదు స్థానిక సంస్థల ఎన్నికల నాటికి తమ ప్రభావాన్ని చూపాలనే ఆలోచన కూడా ఉన్నట్టు కనిపిస్తోంది. లోకల్ బాడీ ఎన్నికల సమయంలోనే ఏం చేయాలన్నది నిర్ణయం తీసుకుంటామని.. ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయంటున్నారు కవిత. వారి బాణం, వీరి బాణం అని అంటున్నారని తాను ఒంటరి పోరాటం చేస్తున్నాననే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కవిత బలంగా ప్రయత్నిస్తున్నట్టు కనిపిస్తోంది. తనను వారి బాణం, వీరి బాణం అని అంటున్నారని.. కానీ తాను తెలంగాణ ప్రజల బాణాన్ని అంటూ స్టేట్‌మెంట్స్ ఇవ్వడం ఇందులో భాగంగానే కనిపిస్తోంది. అంతేకాదు తనకు అన్యాయం జరగడం వలన పార్టీనుండి బయటికి రాలేదని.. అవమానం జరిగింది కాబట్టే అత్మగౌరవం కోసం బయటికి వచ్చానని చెప్పడం చూస్తుంటే.. ఆత్మగౌరవం అనే కాన్సెప్ట్‌తోనే ఆమె ప్రజల్లో మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది. మొత్తానికి కవిత బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన తర్వాత బిజీ బిజీ అయ్యారు. తన భవిష్యత్ కార్యాచరణ చాలా స్ట్రాంగ్ గా ఉండాలని నిర్ణయించుకున్నట్లు ఆమె కామెంట్స్ ద్వారా తెలుస్తోంది. అందుకు అనుగుణంగా స్పష్టమైన రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి తన రాజకీయ భవిష్యత్‌పై రోడ్ మ్యాప్‌ను కవిత ప్రకటిస్తారనేది జాగృతి నేతల నుంచి వినిపిస్తున్న మాట.

## తెలంగాణ జాగృతిలో బీఆర్ఎస్ నాయకుల చేరిక

**కండువా కప్పి ఆహ్వానించిన కల్వకుంట్ల కవిత**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జాగృతిలో నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు చేరారు.నిజామాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువాలు కప్పి జాగృతి లోకి ఆహ్వానించారు. ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, నిజామాబాద్ జిల్లా నాయకుడు సూదం రవిచంద్ర, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం మోపాల్ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నరేశ్, ప్రముఖ బీసీ నాయకుడు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ ఎస్ కార్మిక విభాగం జిల్లా ఆధ్యక్షురాలు విజయ లక్ష్మి, యాదవ సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు మంజుల యాదవ్, బోధన్ నియోజకవర్గంలోని నవీపేట మండలం రాంపూర్ మాజీ సర్పంచ్, పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ దొంత ప్రవీణ్, మొకన్ పల్లి మాజీ ఎంపీటీసీ జనార్దన్, మహంతం మాజీ సర్పంచ్ రాజేశం, నందిగాం మాజీ ఎంపీటీసీ సంజీవ్, పీఏసీఎస్ డైరెక్టర్ సౌద శ్రీనివాస్, బినోల మాజీ సర్పంచ్ పీతంబర్, నాయకులు సన్నీ, సాయి కుమార్, డాంగే సతీశ్, తదితరులు జాగృతిలో చేరారు. రెంజల్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గౌరాజీ రాఘవేంద్ర యాదవ్, నాయకులు నీల, తెలంగాణ శంకర్, తిరుపతి, రాము చేరారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

చందానగర్ సర్కిల్-21, ఎస్ఎల్‌పి జోన్ 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

నిట్ నెం.23/EE/GHMC/DIV-21/2025-26, తేదీ: 06-11-2025

టెండర్లను నం. 23/EE/GHMC/DIV-21/2025-26 (ఐటమ్ నం. 01 నుండి 03 వరకు) తేదీ: 06.11.2025 రూ.12.67 లక్షల అంచనా వ్యయంతో (03) పనుల కోసం 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లను ఆహ్వానిస్తున్నారు. బిడ్‌ల అమ్మకం 07.11.2025 మ॥ 2.00 గంటల నుండి 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వెబ్‌సైట్‌లో తెరిచి ఉంటుంది మరియు బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ 14,11.2025 మ॥ 2.00 గంటలు మరియు బిడ్‌ల అమ్మకం సమర్పణ సమయానికి ఒక గంట ముందు ముగుస్తుంది. మరిన్ని వివరాలను https://tender.telanaana.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

DIPR.RO.No.10320-PP/CL/Advt/1/2025-26 , Dt: 06-11-2025

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చందానగర్ సర్కిల్-21, ఎస్ఎల్‌పి జోన్, GHMC



**COROMANDEL INTERNATIONAL LIMITED**

నమోదిత కార్యాలయం: "కోరమండల్ హౌస్", 1-2-10, సర్దార్ పటేల్ రోడ్
సికింద్రాబాద్ - 500003, తెలంగాణ, CIN : L24120TG1961PLC000892

24 అక్టోబర్ 2015 నాటి ఆర్డర్ నెం. S.O.2900(E), దాని సవరణలు S.O.4120(E) డిసెంబర్ 30, 2017 మరియు S.O.2001(E), జూన్ 22, 2020 తేదీల వ్యవసాయ సహకారం మరియు రైతు సంక్షేమ శాఖ, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ప్రకారం, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బీచ్ రోడ్, వాకలపూడి(V), కాకినాడ-533005, AP) ను తయారు చేసి, క్రింద ఇవ్వబడిన స్పెసిఫికేషన్ల ప్రకారం 100% నీటిలో కరిగే ఎరువుల మిశ్రమాన్ని గ్రేడ్‌లలో విక్రయించాలని భావిస్తున్నట్లు ఇందుమూలంగా తెలియజేస్తోంది:

(1) N:P:K:S:Zn:Mn:B-24:24:0:2.8:1.2:1:0.15 మొత్తం నత్రజని: 24%, మొత్తం భాస్వరం ($P_2O_5$ గా): 24%, మొత్తం పొటాషియం ($K_2O$ గా): 0%, మొత్తం సల్ఫర్ (S గా): 2.8%, మొత్తం జింక్ (Zn గా): 1.2% మొత్తం మాంగనీస్ (Mn గా): 1%, మొత్తం బోరాన్ (B గా): 0.15%.
(2) N:P:K:S 20:15:15:6 మొత్తం నత్రజని: 20%, మొత్తం భాస్వరం ($P_2O_5$ గా): 15%, మొత్తం పొటాషియం ($K_2O$ గా): 15%, మొత్తం సల్ఫర్ (S గా): 6%.
(3) N:P:K:S:Zn 10:12:32:6:1 మొత్తం నత్రజని: 10%, మొత్తం భాస్వరం ($P_2O_5$ గా): 12%, మొత్తం పొటాషియం $K_2O$ గా: 32%, మొత్తం సల్ఫర్ S: 6%, మొత్తం జింక్ Zn 1%.
(4) N:P:K:S:Mg:Zn:B- 5:30:15:5:2:1:0.4 మొత్తం నత్రజని: 5%, మొత్తం భాస్వరం ($P_2O_5$ గా): 30%, మొత్తం పొటాషియం ($K_2O$ గా): 15%, మొత్తం సల్ఫర్ (S గా): 5%, మొత్తం మెగ్నీషియం (Mg గా): 2%, మొత్తం జింక్ (Zn గా): 1%, మొత్తం బోరాన్ (B గా): 0.4%.
(5) N:P:K:S:Mg:Zn:B- 9:7:31:5:2:1:0.2 మొత్తం నత్రజని: 9%, మొత్తం భాస్వరం ($P_2O_5$ గా): 7%, మొత్తం పొటాషియం ($K_2O$ గా): 31%, మొత్తం సల్ఫర్ (S గా): 5%, మొత్తం మెగ్నీషియం (Mg గా): 2%, మొత్తం జింక్ (Zn గా): 1%, మొత్తం బోరాన్ (B గా): 0.2%.
(6) N:P:K:S:Mg-10:20:15:6:3 మొత్తం నత్రజని: 10%, మొత్తం భాస్వరం ($P_2O_5$ గా): 20%, మొత్తం పొటాషియం ($K_2O$ గా): 15%, మొత్తం సల్ఫర్ (S గా): 6%, మొత్తం మెగ్నీషియం (Mg గా): 3%.
(7) N:P:K:S:Mg-7:9:29:8:2 మొత్తం నత్రజని: 7%, మొత్తం భాస్వరం ($P_2O_5$ గా): 9%, మొత్తం పొటాషియం ($K_2O$ గా): 29%, మొత్తం సల్ఫర్ (S గా): 8%, మొత్తం మెగ్నీషియం (Mg గా): 2%.

Email ID : mail@coromandel.murugappa.com
Website : www.coromandel.biz/
Tel : 91-40-27842034 / 27847212, Fax : 91-40-27844117


**ఓటమి భయంతోనే**

## బీఆర్ఎస్ నేతల దిగజారుడు మాటలు

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం ఖాయం : మంత్రి జూపల్లి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ నేతలు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఎర్రగడ్డ డివిజన్ లోని మూసాపేటలో ఓ ఫంక్షన్ హాల్ లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్థిరపడ్డ కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజల అకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని, అధికారంలోకి వచ్చిన రేండేళ్లలోనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేశారన్నారు. ఉమ్మడి పాలనలో ఏ ముఖ్యమంత్రి చేయని అప్పులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేశారని, ఆయన చేసిన రూ. 8 లక్షల కోట్ల అప్పులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాదికి రూ. 75 కోట్ల వడ్డీలు చెల్లిస్తుందని చెప్పారు. సీయం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ వ్యాఖ్యలు బావదారిద్ర్యం, దివాలాకోరుతనాన్ని చాటుతున్నాయని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, వేల కోట్ల రూపాయలు అడ్డగోలుగా దోచుకున్నారని ధ్వజమెత్తారు. ఆరాచక పాలన చేసిన కేసీఆర్ కుటుంబానికి ఓటు అడిగే హక్కు లేదని తేల్చి చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నీవీన్ యాదవ్ కు ఓటు వేయడమే కాకుండా.. ఇంటింటికి తిరుగుతూ.. నవీన్ యాదవ్ కు మద్దతుగా నిలబడి ఓట్లు వేయించాలని కోరారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమైందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే విజయం సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## బీజేపీ, బీఆర్ఎస్ ప్రజలను మోసం చేస్తున్నాయి

● ఆ పార్టీ నేతలు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మరు
● కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హన్మంతారావు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూబ్లీహిల్స్ లో బీజేపీ , బిఆర్ఎస్ పార్టీ ఆరోపణలు కాంగ్రెస్ ప్రభుత్వం పైనే చేస్తున్నారని. .. గత 10 ఏళ్ళు గా రాష్ట్రంలో , కేంద్రంలో ఉన్న రెండు పార్టీలు ఏమి చేశాయో చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హన్మంతారావు ప్రశ్నించారు. గురువారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం 100 కోట్లు ఇస్తామని ప్రకటించారు. బీజేపీ , బిఆర్ఎస్ పార్టీలు ఎన్ని అబద్ధాలు చెప్పిన జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మరు. రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నారు. రెండు పార్టీలు అధికారంలోకి వస్తే ఏమి చేస్తారో చెప్పాలి. మాటలు గారడి తప్ప చేసింది ఏమీ లేదు. కాంగ్రెస్ కు గెలిపిస్తే నియోజకవర్గం ను అభివృద్ధి చేసి చూపిస్తాం. రోడ్లు , డ్రైనేజీ , విద్యుత్ అన్ని సమస్యలను పరిష్కరిస్తాం. మైనార్టీలకు క్యాబినెట్లో అవకాశం ఇవ్వలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేశాయి. మొహమ్మద్ అజారుద్దీన్‌కు క్యాబినెట్లో అవకాశం కల్పిస్తే ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్నారు. సన్న బియ్యం , డబుల్ బెడ్ ఇల్లు , మహిళలకు ఫ్రీ బస్ , నిరుద్యోగులకు 60 వేల పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. నరేంద్రమోదీ తన పాలన లో ఏమి చేశారో అర్థం కావడం లేదు. మహిళలకు 2500 రూపాయలు ఎన్నికలు తరువాత నుండి ఇవ్వబోతున్నాం. స్పోర్ట్స్ సిటీగా తెలంగాణ ను భారతదేశం లో మొదటి రాష్ట్రంగా రేవంత్ రెడ్డి మార్చబోతున్నారు. మహిళల క్రికెట్ క్రీడాకారులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అభినందనలు తెలుపుతూ వారిని సన్మానించే కార్య క్రమాలు అతి త్వరలో చెయ్యబోతున్నాం. పి జే ఆర్ చేసిన సేవలు ప్రజలు మర్చి పోరు. ముస్లింలు , మైనారిటీలు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అభి ప్రా యం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కోసం పోరాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ.కులాలు , మతా లు, బడుగు బలహీన అన్ని వర్గాల ప్రజలకు మద్దతు తెలిపే పార్టీ కాంగ్రెస్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ గెలుపు ఖాయం అని వీహెచ్ ధీమా వ్యక్తం చేశారు.


Standard Glass™
Customer Inspired Excellence

**స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్**

**సీఐఎన్:** L29220TG2012PLC082904; **రిజిస్టర్డ్ ఆఫీస్:** డి-12, ఫేజ్ వన్, ఐడిఎ, జీడిమెట్ల, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500055 **కార్పొరేట్ ఆఫీస్:** 10వ అంతస్తు, పీఎన్ఆర్ హై నెస్ట్, హైదర్‌నగర్, కెపిహెచ్‌బి కాలనీ, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500085. **ఫోన్:** +040 35182204 **ఇమెయిల్:** corporate@standardglr.com **వెబ్‌సైట్:** www.standardglr.com

**30 సెప్టెంబర్ 2025తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ చేయని (కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్) ఆర్థిక ఫలితాల ప్రకటన**

సెబీ (లిస్టింగ్ బాధ్యతలు మరియు వెల్లడింపుల అవసరాలు) రెగ్యులేషన్స్, 2015 ("సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్") లోని రెగ్యులేషన్ 33 ప్రకారం, స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ ("కంపెనీ") డైరెక్టర్ల బోర్డు బుధవారం, నవంబర్ 05, 2025న నిర్వహించిన సమావేశంలో, 30 సెప్టెంబర్ 2025తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను (స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్) ("ఆర్థిక ఫలితాలు") ఆమోదించింది.

కంపెనీ యొక్క స్టాట్యూటరీ ఆడిటర్లు అయిన ఎం/స్. ఎం.ఎస్.కె.ఎ & అసోసియేట్స్ జారీ చేసిన లిమిటెడ్ రివ్యూ రిపోర్ట్(లు) (స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్)తో పాటు ఆర్థిక ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్ www.standardglr.com లో, అలాగే స్టాక్ ఎక్స్చేంజీలైన బీఎస్ఈ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్లలో www.bseindia.com మరియు www.nseindia.com వద్ద అందుబాటులో ఉన్నాయి.

SEBI లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 47 ప్రకారం, కింది క్విక్ రెస్పాన్స్ (క్యూ ఆర్) కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కూడా ఈ ఫలితాలను చూడవచ్చు.

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ తరపున
Sd/-
కందుల నాగేశ్వర రావు
మేనేజింగ్ డైరెక్టర్
డైరెక్టర్ గుర్తింపు సంఖ్య: 00762497


తేదీ: నవంబర్ 05, 2025
స్థలం: హైదరాబాద్

CONCEPT

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
7 నవంబర్ 2025



# సంపాదకీయం



## ట్రంప్‌కి చుక్కెదురు!

అమెరికాలో ఇటీవల జరిగిన కీలక రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు మరియు రిపబ్లికన్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లుగా స్పష్టం చేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ముఖ్యంగా, భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమదానీ న్యూయార్క్ మేయర్గా ఎన్నికై చరిత్ర సృష్టించారు. కేవలం 34 ఏళ్ల వయస్సున్న ఈ డెమోక్రాట్ అభ్యర్థి విజయాన్ని ట్రంప్ వర్గానికి ప్రతీకాత్మక ఓటమిగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నగరాల్లోని ఓటర్లు మార్పును కోరుకుంటున్నారని ఈ ఫలితం సూచిస్తోంది. మేయర్ ఎన్నికల్లో ట్రంప్ పేరు బ్యాలెట్లో లేకపోయినా, ఈ ఫలితాలు ఆయన విధానాలపై ఉన్న వ్యతిరేకతను సూచిస్తున్నాయి. అదే విధంగా, గవర్నర్ ఎన్నికలు జరిగిన వర్జీనియా మరియు న్యూజెర్సీ రాష్ట్రాలలో కూడా డెమోక్రాట్ పార్టీ తమ హవాను కొనసాగించింది. వర్జీనియాలో డెమోక్రాట్ అభ్యర్థి అబిగైల్ స్పాన్బెర్గర్ విజయం సాధించగా, న్యూజెర్సీలో మైకీ షెరిల్ రిపబ్లికన్ అభ్యర్థిపై విజయాన్ని నమోదు చేశారు. ఈ రెండు కీలక రాష్ట్రాలలో డెమోక్రాట్ల విజయం, రిపబ్లికన్ల ఓటమిని అమెరికన్ ఓటర్లు ట్రంప్ పాలనకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పుగా భావిస్తున్నారు. పెరుగుతున్న జీవన వ్యయం మరియు ద్రవ్యోల్బణం వంటి ఆర్థిక సమస్యలపై ఓటర్లలో ఉన్న అసంతృప్తిని ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయి. ఈ విజయాలు డెమోక్రాట్లకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇవ్వగా, 2026లో జరగబోయే మిడ్-టర్మ్ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి ఎదురయ్యే సవాళ్లను ఈ ఫలితాలు ముందస్తుగా సంకేతిస్తున్నాయి. మొత్తం మీద, అమెరికా రాజకీయాలపై ట్రంప్ ప్రభావం క్రమంగా తగ్గుతోందనే సందేశాన్ని ఈ ఎన్నికలు పంపాయి. గత తొమ్మిది నెలల్లో (2025లో) డెమొక్రాటిక్ అధ్యక్షుడు తీసుకున్న కొన్ని చర్యలు ఓటర్లను పార్టీకి దూరం చేశాయి. ముఖ్యంగా, ఆర్థిక వ్యవస్థలో పెరిగిన ధరల పెరుగుదల (ద్రవ్యోల్బణం) మరియు జీవన వ్యయం మధ్యతరగతి మరియు శ్రామిక వర్గంలో తీవ్ర ఆందోళన సృష్టించాయి. ఈ సమస్యలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందనే భావన బలంగా ఉంది. దీంతో పాటు, సరిహద్దు వద్ద వలసలను నియంత్రించడంలో పాలకపక్షం తీసుకున్న సరళమైన వలస విధానాలు దేశ భద్రత మరియు వనరులపై ఒత్తిడిని పెంచాయని, ఇది ఓటర్ల వ్యతిరేకతకు దారితీసిందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రభుత్వ ఖర్చును భారీగా పెంచడం కూడా ద్రవ్యోల్బణానికి కారణమైందని విమర్శలు రావడంతో, ప్రజలు డెమొక్రాటిక్ పార్టీకి పూర్తి మద్దతు ఇవ్వకుండా, కేవలం స్వల్ప ఆధిక్యతను మాత్రమే ఇచ్చారు. అయితే, ఈ ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలవడం ట్రంప్ పట్ల శాశ్వత వ్యతిరేకత ఇంకా బలంగా ఉందని నిరూపిస్తుంది. ఎన్నికల ముందు ట్రంప్ చేసిన తీవ్రమైన ప్రకటనలు మరియు వివాదాస్పద వ్యాఖ్యలు మధ్యేవాద మరియు విద్యార్థి ఓటర్లను రిపబ్లికన్ పార్టీకి దూరం చేశాయి. ట్రంప్ అనుసరించే 'మాగా' ఉద్యమ భావజాలం ఎన్నికల్లో తిరస్కరణకు గురైందని ఈ ఫలితాలు చూపిస్తున్నాయి. న్యూయార్క్ మేయర్గా విజయం సాధించిన జోహ్రాన్ మమదానీ పూర్తి వామపక్ష భావాలు కలిగిన డెమొక్రాట్. ట్రంప్ మరియు రిపబ్లికన్లు తరచుగా వ్యతిరేకించే విధానాలను మమదానీ సమర్థించారు. ఆయన విజయం ట్రంప్కు మాత్రమే కాదు, సాంప్రదాయ డెమొక్రాటిక్ నాయకత్వంపై కూడా యువత మరియు ప్రగతిశీల ఓటర్ల అసంతృప్తిని సూచిస్తుంది. మొత్తంమీద, ఈ ఎన్నికలు ట్రంప్ విధానాలకు తిరస్కరణతో పాటు, ప్రస్తుత డెమొక్రాట్ పాలనపై ఆర్థిక అసంతృప్తిని కూడా సూచిస్తూ, రాబోయే మిడ్-టర్మ్ ఎన్నికలకు అన్ని పార్టీలకు ఒక గట్టి హెచ్చరిక జారీ చేశాయి. నవంబర్ 2025లో జరిగిన ఎన్నికల ఫలితాలు (వర్జీనియా, న్యూజెర్సీ మరియు న్యూయార్క్) డెమొక్రాటిక్ పార్టీకి కొంత ఊరటనిచ్చినప్పటికీ, అధికారంలో ఉన్న డెమొక్రాటిక్ అధ్యక్షుడి పాలనపై ఆర్థిక అసంతృప్తి ఉందని స్పష్టమైంది. ఈ నేపథ్యంలో, 2026లో జరగబోయే మిడ్-టర్మ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని డెమొక్రాటిక్ పార్టీ తమ పట్టును నిలబెట్టుకోవడానికి మరియు ప్రజలఅసంతృప్తిని తగ్గించడానికి ఆర్థిక సమస్యలపై తక్షణ దృష్టి సారించే అవకాశం ఉంది. ద్రవ్యోల్బణం మరియు పెరుగుతున్న ధరలను నియంత్రించడానికి తక్షణ చర్య లు తీసుకోవడం, అలాగే సరఫరా గొలుసు సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టడం ముఖ్యంగా జరుగుతుంది. అంతేకాకుండా, ప్రభుత్వం ఖర్చును తగ్గిం చి, ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇచ్చే మధ్యేవాద ఆర్థిక విధానాలను ప్రకటిం చడం ద్వారా తాము సంపన్నుల కోసం కాకుండా, సామాన్య కుటుంబాల ఆర్థిక కష్టాలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తారు. పార్టీ అనుసరించే మరో ముఖ్యమైన వ్యూహం, వలస విధానంలో కొంత కఠినతను ప్రదర్శించడం. ఎన్నికల్లో వలస విధానాలపై విమర్శలు బలంగా రావడంతో, సరిహద్దు భద్రతను బలోపేతం చేయడానికి దృఢమైన చర్యలను ప్రకటించే అవకాశం ఉంది. ఒకవైపు మానవతా దృక్పథాన్ని కొనసాగి స్తూనే, మరోవైపు దేశీయ భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తారు, తద్వారా మధ్యేవాద ఓటర్లను తిరిగి ఆకర్షించాలని చూస్తారు. అంతర్గతంగా, డెమొక్రాటిక్ పార్టీలో ఉన్న ప్రగతిశీల మరియు మధ్యే వాద వర్గాల మధ్య విభేదాలను తగ్గించి, పార్టీలో ఐక్యత బలంగా ఉందని ప్రజల కు చూపించడం కూడా ఒక ప్రధాన వ్యూహంగా ఉంటుంది. మాజీ అధ్యక్షుడు ట్రంప్ రాజకీయాల్లో చురుకుగా ఉన్నంత వరకు, ఆయనపై ఉన్న వ్యతిరేకతను ఓట్లుగా మార్చుకోవడానికి ప్రయత్నించడం కొనసాగుతుంది. రాష్ట్ర స్థాయి నాయకత్వాన్ని ప్రోత్సహించడంపై డెమొక్రాటిక్ పార్టీ దృష్టి పెట్టే అవకాశం ఉంది. రాష్ట్రాల ఎన్నికల్లో గెలిచిన గవర్నర్లు మరియు మేయర్ల విజయాలను ఉదహరిస్తూ, డెమొక్రాటిక్ పార్టీ స్థానిక అంశాలపై దృష్టి పెడుతుందని, పౌరుల సమస్యలను పరిష్కరించగలదని చూపించడం. జోహ్రాన్ మమదానీ వంటి యువ మరియు వైవిధ్యభరితమైన నాయకులను ప్రోత్సహించడం ద్వారా పార్టీలో కొత్త ఆలోచనలు శక్తి ఉన్నాయని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఈ మార్పుల ద్వారా డెమొక్రాటిక్ పార్టీ తమపై ఉన్న ఆర్థిక అసంతృప్తిని తగ్గించుకుని, మిడ్-టర్మ్ఎన్నికల్లో మెరుగైన ఫలితాలకోసం కృషి చేయనుంది. ట్రంప్కు వ్యతిరేకంగా ఈ మధ్యంతర ఎన్నికల్లో (వర్జీనియా, న్యూజెర్సీ గవర్నర్ ఎన్నికలు, న్యూయార్క్ మేయర్ ఎన్నిక) వచ్చిన ఫలితాలు రిపబ్లికన్ పార్టీకి గట్టి హెచ్చరిక. ఈ ఓటమి డొనాల్డ్ ట్రంప్ వ్యక్తిగత ప్రభావం పార్టీ అభ్యర్థుల విజ యానికి గ్యారెంటీ కాదని స్పష్టం చేసింది. ఈ నష్టాన్ని నియంత్రించడానికి అధ్యక్షుడు ట్రంప్ తక్షణమే కొన్ని కీలక చర్యలు తీసుకోవడం అవసరం. మొట్ట మొద టగా, దేశవ్యాప్తంగా ప్రజలను వేధిస్తున్న ఆర్థిక సమస్యలు మరియు ద్రవ్యోల్బణంపై ఆయన తన దృష్టిని పూర్తిగా కేంద్రీకరించాలి. కేవలం రాజకీయ ప్రత్యర్థులను విమర్శించడంపై కాకుండా, సామాన్య ప్రజల జీవన వ్యయాన్ని తగ్గిం చడానికి ఒక స్పష్టమైన ఆర్థిక కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలి. అధిక ప్రభుత్వ ఖర్చు కారణంగా ద్రవ్యోల్బణం పెరిగిందనే విమర్శలను ఎదుర్కోవ డానికి, ఆయన తన బడ్జెట్ ప్రతిపాదనలను పునఃపరిశీలించి, ఆర్థిక క్రమశిక్షణ పాటించేలా చర్యలు తీసుకోవాలి. రెండవ ప్రధాన అంశం, సరిహద్దు భద్రత మరియు వలస విధానం. ఈ అంశంపై ఆయన తీసుకున్న చర్యలు కొంత మంది మద్దతుదారులను నిలబెట్టినా, మధ్యేవాద ఓటర్లు సరిహద్దు అస్తవ్యస్తత పట్ల ఆందోళన చెందుతున్నారు. అందువల్ల, ట్రంప్ వలస విధానాన్ని మరింత కఠినతరం చేస్తూనే, సరిహద్దుప్రాంతంలోమానవతా సంక్షోభం లేకుండా చూసుకోవాలి. దీని ద్వారా ఆయన మితవాద స్థావరాన్ని సంతృప్తి పరచడం, అదే సమయంలో సమర్థవంతమైన పాలన అందిస్తున్నారనే భావనను మధ్యేవా దుల్లో కలిగించడం లక్ష్యంగా పెట్టుకోవచ్చు. అంతేకాకుండా, న్యూయార్క్ నగరానికి ఫెడరల్ నిధులను నిలిపివేస్తానని బెదిరించడం వంటి వివాదాస్పద ప్రకటనల నుంచి ఆయన దూరంగా ఉండటం మంచిది. స్థానిక నాయకులపై వ్యక్తిగత దాడులకు బదులుగా, జాతీయ సమస్యలపై మాత్రమే దృష్టిసారించడం ద్వారా ఓటర్లలో విశ్వాసంపెంచడానికి అవకాశం ఉంటుంది. రిపబ్లికన్ పార్టీ ఐక్యతను కాపాడుకోవడం ట్రంప్కు చాలా అవసరం. ఆయన మద్దతుతో గెలవని అభ్యర్థు లను బహిరంగంగా విమర్శించకుండా, పార్టీలో అంతర్గత సమష్టి నాయకత్వా నికి అవకాశం కల్పించాలి. ఈఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు ట్రంప్తో ఎంత దగ్గరగా ఉన్నారనే దానికంటే, స్థానిక ఓటర్లకు ముఖ్యమైన స్థానిక సమస్యల పైదృష్టి సారించడంలో ఎంతవరకు విఫలమయ్యారనే దానిపై ట్రంప్ మరియు పార్టీ విశ్లేషణ చేయాలి. డెమొక్రాటిక్ సోషలిస్టు అయిన జోహ్రాన్ మమదానీ విజయాన్ని కేవలం ఒక చిన్న సంఘటనగా కొట్టిపారేయకుండా, యువత మరి యు పట్టణ ఓటర్లు ఎందుకు రాడికల్ మార్పును కోరుకుంటున్నారో అర్థం చేసుకోవాలి. ఆ విధంగా, నష్టాన్ని నియంత్రించి, 2026లో జరగబోయే మిడ్-టర్మ్ ఎన్నికలకు పార్టీని సిద్ధం చేయడానికి ట్రంప్ నిర్మాణాత్మక మరియు నిశ్శబ్ద వైఖరిని అనుసరించడం అవసరం.

## విశ్వనగరాలలో భారతీయ మూలాల నాయకుల చారిత్రాత్మక విజయాలు



డా. ముచ్చుకోట సురేష్ బాబు
9989988912

● చిన్న వయస్సులోనే సమకాలీన అంశాలను విశ్లేషించే జోహ్రాన్ ● ఇప్పుడు ప్రపంచమంతా తన వైపు తిప్పుకునేంత ఎత్తు ఎదిగిన వైనం ● న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికలలో జోహ్రాన్ మమ్దాని ఘన విజయం ● సిన్సినాటి నగర మేయర్ గా అఫ్తాబ్ ప్యూరవాల్ రెండోసారి ఎన్నిక ● రాబోయే రోజుల్లో మెరుగైన పౌర సమాజం మూలస్తంభాలుగా ఎదిగటం ఖాయం

ప్రపంచ దేశాల్లో మార్పు తథ్యం అనిపిస్తుంది. అమెరికాలో భారతీయ మూలాలున్న నాయకులు కీలక రాజకీయ పదవులు అధిరోహిస్తున్న నేపథ్యంలో ఇది మరింత బలపడుతోంది. ఇటీవలి ఎన్నికల్లో పలువురు భారతీయ-అమెరికన్ల విజయాలు సాధించడం, అమెరికాలో 44 లక్షలకు పైగా ఉన్న భారతీయ వంశీయుల రాజకీయ ప్రభావం పెరుగుతున్నదనే సంకేతాలు ఇస్తోంది. అత్యంత ప్రధానంగా న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికలలో జోహ్రాన్ మమ్దాని విజయం సాధించి నగర మేయర్గా బాధ్యతలు స్వీకరించనున్నారు. 34 ఏళ్ల వయసులో, ఒక శతాబ్దం తరువాత న్యూయార్క్కు అత్యంత యువ మేయర్గా ఆయన నిలవనున్నారు. ఉగాండా భారతీయ మూలాల తల్లిదండ్రులకు జన్మించిన మమ్దాని, గృహ వసతి, వలసదారుల హక్కులు, ప్రజా రవాణా వంటి అంశాలపై పనిచేసినందుకు సిద్ధపడుతున్నారు. ప్రపంచంలో ఏది తప్పుగా జరుగుతోంది? ఏ అన్యాయానికి పరిష్కారం అవసరం? ఏ కథ లోకానికి చెప్పడం లేదు?' అన్న అంశాలపై జోహ్రాన్ చర్చించారు. ఆ విశ్లేషణలను వింటూ పెరిగిన వాడు ఇప్పుడు ప్రపంచమంతా తన వైపు తిప్పుకునేంత ఎత్తు ఎదిగారు. అమెరికా గడ్డపై న్యూయార్క్ పట్టణ మేయర్గా తొలిసారి ఓ సోషలిస్టుగా ఎన్నికై తన పేరును చరిత్ర పుటల్లో లిఖించాడు. జోహ్రాన్ చిన్న వయస్సులోనే సమకాలీన అంశాలను విశ్లేషించే వారు. మతతత్వ శక్తులపై నిరసనలు తెలియచేసారు. భారత్ లో రామ్ మందిర్ నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు, గాజా లోని ముస్లింలపై దాడులను నిరసన వ్యక్తం చేసారు.


జోహ్రాన్ 1991లో ఉగాండాలోని కంపాలలో జన్మించారు. తల్లి మీరానాయర్, తండ్రి మహ్మద్ మమ్దానీ. ఇద్దరూ భారతీయులే. మీరా బాలీవుడ్ చిత్రరంగంలో అవార్డులు కొల్లగొట్టిన ప్రముఖ చిత్రాలు 'సలాం బాంబే', 'మాన్సూన్ వెడ్డింగ్' వంటి సినిమాలని తెరకెక్కించారు. ఈ కుటుంబం జోహ్రాన్కి ఐదేళ్లప్పుడు దక్షిణాఫ్రికాకి వెళ్లి, ఆ తరువాత న్యూయార్క్ నగరంలో స్థిరపడ్డారు. బాల్యం నుండి న్యూయార్క్ వీధుల్లో పెరిగిన జోహ్రాన్ ఎన్నోసార్లు వివక్షని ఎదుర్కొన్నాడు. ఆ సందర్భాన్ని ఒకసారి ఆయన ఇలా చెప్పారు. 'నా స్నేహితుడు ఒకసారి నన్ను 'మీరు సనాతన వాదులు కారు' అని చెప్పాడు. జోహ్రాన్ బదులిస్తూ మేము బుద్ధిమంతులం, తెలివి పరులమని తెలియజేసారు. మా కుటుంబంలో ప్రార్థన ఉంది. కవిత్వమూ ఉంది. మా ఇంట్లో ఉర్దూ గజల్స్ ఉంటాయి. ఆఫ్రికన్ జానపద కథలు వినిపిస్తాయి' అని చెప్పాడు. ఎన్నో చేదు అనుభవాలు అతనికి ఎదురయ్యాయి.
'తనని ఇంతటి శక్తిమంతుడిగా తీర్చిదిద్దింది అమ్మానాన్నే' అని జోహ్రాన్ గర్వంగా చెబుతారు. 'వలస వెతలు, బాల కార్మికులు, గుర్తింపు, సంస్కృతి వంటి ఇతివృత్తాలను అద్భుతంగా తెరపై తెరకెక్కించిన తల్లి పెంపకంలో తాను ఉన్నతంగా ఎదిగానని జోహ్రాన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. మరోసారి తన తల్లి గురించి ఆయన ఇలా అన్నారు. 'హ్యారీ పోర్టర్ లాంటి సినిమాలని ఏ మంచి దర్శకుడైనా రూపొందిస్తారు. కానీ అమ్మ తీసిన చిత్రాలు కేవలం ఆ వ్యక్తులు, వాళ్ల బాధలను పట్టించుకునే వ్యక్తులకు మాత్రమే సాధ్యం. సమాజంలో వివక్షకు గురవుతున్న వర్గాల పట్ల నా తల్లిదండ్రీ నిలబడడం నిజంగా నాకు గర్వకారణం. వాళ్లు చెప్పిన కథలు గ్లామర్గా ఉండవు. అవి సృజనాత్మకతని, విలువైన విషయాలు, ప్రపంచం చూడని కథలని ఎత్తి చూపుతాయి. వాటి శక్తిని అర్థం చేసుకోవడం అంటే ప్రజా విధానాన్ని అర్థం చేసుకోవడమే అని నా అభిప్రాయం' అని చెబుతున్న జోహ్రాన్, తల్లిదండ్రుల సంరక్షణలో క్రియాశీలకమైన భావజాలంతో పెరిగారు. ప్రపంచంలో నెలకొన్న అసమానతలని చిన్నప్పటి నుండి అతను అవగతం చేసుకోవడం మొదలుపెట్టారు. జోహ్రాన్ మాటల్లో చెప్పాలంటే 'కళ', 'క్రియాశీలత' వేరు కాదని నేర్పించారు' అంటారు.
భారతదేశం, ఇజ్రాయెల్ మరియు పాలస్తీనా వంటి ప్రపంచ రాజకీయ అంశాలపై ఆయన వ్యక్తపరచిన అభిప్రాయాలు కొంత వివాదాస్పదంగా మారాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మమ్దాని పాలన శైలి, స్థానిక సమస్యలపై ఆయన ప్రాధాన్యత, రాబోయే కాలంలో ప్రధానంగా గమనించబడనుంది. ఇదిలా ఉండగా, వర్జీనియా రాష్ట్రంలో ఘజాలా హష్మీ లెఫ్టినెంట్ గవర్నర్గా ఎన్నికై ఆ రాష్ట్రంలో తొలి ముస్లిం మరియు దక్షిణాసియా మూలాల నాయకురాలిగా చరిత్ర సృష్టించారు. 61 ఏళ్ల డెమోక్రాట్ నాయకురాలు హష్మీ, 54%కు పైగా ఓట్లు సాధించారు. ఆమె తన లెజిస్లేచర్ గా పనిచేసిన కాలంలో ప్రజా విద్య, ఓటు హక్కులు, ఆరోగ్య సేవలు, పర్యావరణ సంరక్షణ అంశాలపై చురుకుగా పని చేశారు.
అలాగే, ఓహియో రాష్ట్రం సిన్సినాటి నగర మేయర్గా అఫ్తాబ్ ప్యూరవాల్ రెండోసారి ఎన్నికయ్యారు. ఆయన 2021లో తొలి ఆసియా మూలాల మేయర్గా ఎన్నికై, ఈసారి రిపబ్లికన్ ప్రత్యర్థిని ఓడించి రెండోసారి బాధ్యతలు కొనసాగిస్తున్నారు. ప్యూరవాల్ తల్లి టిబెటన్ శరణార్థి కాగా తండ్రి పంజాబీ. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, అమెరికన్ నగరాలు మరియు రాష్ట్రాలలో భారతీయ మూలాల నాయకులు ఎదగడం, వలసదారుల కృషి, విద్య మరియు సామాజిక సేవల రంగాలలో వారి బలమైన పాత్రను ప్రతిబింబిస్తోంది. ఈ నాయకుల ఎదుగుదల, అమెరికా రాజకీయ వ్యవస్థ పైనే కాక ప్రపంచ సమగ్రత వైపు సాగుతున్నదనే సంకేతాన్ని ఇస్తున్నది. మమ్దాని న్యూయార్క్ నగర పాలనలో అడుగుపెడుతుండగా, హష్మీ వర్జీనియా రాష్ట్ర రాజకీయాల్లో కీలక బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ప్యూరవాల్ తన రెండో పదవీకాలాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ముగ్గురు నాయకుల పాలనా నిర్ణయాలు రాబోయే సంవత్సరాల్లో మరింత ప్రాధాన్యతను సంతరించుకోనున్నాయి. రాబోయే రోజుల్లో మెరుగైన పౌర సమాజం మూలస్తంభాలైన సామాజిక సమగ్రత, సోషలిజం, ప్రజాస్వామ్యం వైపు ప్రపంచం కదలాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## హైడ్రోజన్ బాంబ్ - హరియాణా ఓటు చోరీ ఆరోపణలు

డా. ముచ్చుకోట సురేష్ బాబు
9989988912

● భారత రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతున్న రాహుల్ వ్యాఖ్యలు ● బ్రెజిలియన్ మోడల్ ఫొటోను ఉపయోగించి పలు ఓట్లు తయారు చేసారని ఆగ్రహం ● హర్యానా అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యి దాదాపు ఏడాది ● తాజాగా 25 లక్షల నకిలీ ఓట్లతో బీజేపీ గెలిచిందని చెప్పటం వెనుక ఆంతర్యం ఏమిటో? ● ఇదే అంశంపై ఘాటుగా స్పందించిన భారత ఎన్నికల కమిషన్ ● తన ఫొటో అక్రమంగా వినియోగించారని బ్రెజిలియన్ మోడల్ ఆందోళన

హరియాణా శాసనసభ ఎన్నికలు ముగిసిన తర్వాత భారత రాజకీయాల్లో తీవ్ర కలకలం. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 'హైడ్రోజన్ బాంబ్' పేరుతో బీజేపీపై ఓటు చోరీ ఆరోపణలు చేశారు. ఈఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాం శమైంది. ప్రఖ్యాత మీడియా చానెల్స్ ఈ విషయంపై తీవ్రంగా స్పందించాయి. దేశీయ, విదేశీ మీడియా కవరేజ్ ఈ ఆరోపణల లోతును తెలియజేస్తోంది. ఎన్ని కల కమిషన్పైనా ప్రశ్నలు లేవనెత్తారు. ఈ వ్యాసం ఆ ఆరోపణలు, మీడియా ప్రతిస్పందనలను పరిశీలిస్తుంది.
రాహుల్ గాంధీ ఆరోపణలు తీవ్రమైనవి. హరియాణాలో 25 లక్షల నకిలీ ఓట్లతో బీజేపీ గెలిచిందని చెప్పారు. ఓటర్ జాబితాల్లో డూప్లికేట్లు, తప్పు చిరునామాలు, నకిలీ ఫోటోలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒకే ఫొటోతో 22 ఎంట్రీలు, బ్రెజిలియన్ మోడల్ ఫొటోను ఉపయోగించి స్వీటీ, సీమ, సరస్వతి వంటి పేర్లు పెట్టారని ఆరోపించారు. ఈ మహిళ ఫొటో 10 పోలింగ్ బూత్లో కనిపించిందని, అక్కడ కాంగ్రెస్ ఓడిపోయిందని చెప్పారు. ఒకే నియోజకవర్గంలో 100 ఓటర్ కార్డులు ఒకే ఫొటోతో ఉన్నాయని హైలైట్ చేశారు. మరో మహిళ ఫొటో 223 సార్లు కనిపించిందని తెలిపారు. ఒక ఇంట్లో 501 మంది ఓటర్లు, ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చినవారికి ఓటు హక్కు కల్పించారని ఆరోపణ. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ప్రధాని మోదీ, అమిత్ షా మధ్య సంప్రదింపులు జరిగాయని కూడా చెప్పారు. ఎగ్జిట్ పోల్స్లో కాంగ్రెస్ గెలుపు అంచనా వచ్చినా, ఫలితాలు బీజేపీకి ఎక్కువని గుర్తుచేశారు. హర్యాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ "ఏర్పాట్లు హర్తాలు, బీజేపీ గెలవబోతుంది" అన్న వీడియోను రుజువుగా చూపించారు. పోస్టల్ ఓటింగ్లో అసాధారణ తేడాలు, 8 నియోజకవర్గాల్లో స్వల్ప తేడాతో ఓడిపోవడం, మొత్తం 22,779 ఓట్ల తేడాతో పరాజయం - ఇవన్నీ 'ఆపరేషన్ సర్కార్ చోరీ'లో భాగమని ఆరోపించారు.
దేశీయ మీడియా ఈ ఆరోపణలపై తీవ్రంగా స్పందించింది. ఎన్.డీ.టీ.వీ.లో ఎడిటర్ రవిష్ కుమార్ "రాహుల్ గాంధీ ఆరోపణలు భారత ప్రజాస్వామ్యానికి ముప్పు. 25 లక్షల నకిలీ ఓట్లు అంటే ప్రతి 8 మందిలో ఒకరు నకిలీ. ఎన్నికల కమిషన్ ఈ ఆరోపణలకు సమాధానం చెప్పాలి" అని కామెంట్ చేశారు. ఇండియా టుడే చానెల్లో రజత్ శర్మ "హైడ్రోజన్ బాంబ్ పేరు భయపెట్టేలా ఉంది. కానీ ఆధారాలు రుజువవుతే, ఇది ఎన్నికల వ్యవస్థపై పెద్ద ప్రశ్న. బీజేపీ ఖండన తప్పుడు మాత్రమే కాదు, విచారణ కావాలి" అని మండిపడ్డారు. టైమ్స్ నౌ డిబేట్లో అర్నబ్ గోస్వామీ "రాహుల్ ఓటు చోరీ ఆరోపణలు ఎక్కువ, ఆధారాలు తక్కువ అని అన్నారు. కానీ బ్రెజిల్ మోడల్ ఫోటో విషయం ఆసక్తికరం. ఎక్స్పోజ్ చేయాలి" అని ప్రశ్నించారు. ఏబీపీ న్యూస్లో ప్రణబ్ రాయ్ "కాంగ్రెస్ ఘనవిజయాన్ని ఓటమిగా మార్చారు. ఎన్నికల కమిషన్ బీజేపీ సాథీభావం చూపిందా? 35 లక్షల ఓట్లు తొలగించారని ఆరోపణ తీవ్రమైంది" అని అన్నారు. రిపబ్లిక్ టీవీలో అర్ణబ్ మళ్లీ "రాహుల్ వైఫల్యాలను కవర్ చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ను టార్గెట్ చేస్తున్నారు. కానీ నకిలీ ఓట్ల ఆధారాలు వెరిఫై అవుతే, దేశానికి షాక్" అని హెచ్చరించారు. సీఎన్.ఎన్.-న్యూస్18లో రఘవ్ బాపట్ల "పోస్టల్ ఓటింగ్ అసాధారణత్వం, ఒక ఇంట్లో 501 ఓటర్లు - ఇవి రిగ్గింగ్ సంకేతాలు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాలి" అని సూచించారు.
విదేశీ మీడియా కూడా ఈ ఆరోపణలను పట్టుకుని చర్చించింది. బీబీసీ న్యూస్లో



సౌమ్యా గుప్తా రాహుల్ గాంధీ చేసిన "హైడ్రోజన్ బాంబ్" వ్యాఖ్యలు భారత ఎన్నికల సమగ్రతలో ఉన్న పగుళ్లను బహిర్గతం చేశాయి. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లు బయటపడటంతో, ఎన్నికల కమిషన్ (ఈ.సీ.ఐ.) తటస్థతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది మోదీ యొక్క ప్రజాస్వామ్య ప్రతిఛాయను ప్రపంచవ్యాప్తంగా దెబ్బతీయవచ్చు. అని కామెంట్ చేసింది. అల్ జజీరాలో మెహ్దీ హసన్ "
"హర్యానాలో, బిజెపి నకిలీ ఓటర్ల ద్వారా విజయాన్ని దొంగిలించిందని కాంగ్రెస్ ఆరోపించింది. రాహుల్ బ్రెజిలియన్ మోడల్ ఫోటోలతో నకిలీ ఐడిల ఆధారాలను చూపించాడు - అంతర్జాతీయ పరిశీలన అవసరమయ్యే కుంభకోణం. భారత ఎన్నికల కమిషన్ కాదా?" అని ప్రశ్నించారు. రాయటర్స్ రిపోర్ట్లో "ఆపరేషన్ సర్కార్ చోరీ'లో ప్రధాని మోదీ మరియు సీఈసీ కుట్రపూరితంగా వ్యవహరించారని గాంధీ ఆరోపించారు. ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ గెలుస్తుందని అంచనా వేసింది, కానీ బీజేపీ స్వల్ప ఓట్ల తేడాతో విజయం సాధించింది. నకిలీల ద్వారా 125% ఓటర్ల ద్రవ్యోల్బణం ప్రజాస్వామ్యంపై ఎర్ర జెండాలు ఎగురవేస్తోంది" అని పేర్కొన్నారు. న్యూస్వీక్ మ్యాగజైన్లో"హర్యానాలో బిజెపి విజయంపై రాహుల్ గాంధీ 'హెచ్-బాంబ్' పేల్చారు, 25 లక్షల బోగస్ ఓట్లను ఆరోపిస్తున్నారు. యుపి వలసదారుల నుండి జీరో అడ్రస్ ఇళ్ల వరకు, ఆరోపణలు వ్యవస్థాగత మోసాన్ని చిత్రీకరిస్తున్నాయి. ఈసీఐ పారదర్శకంగా స్పందించాలి" అని విశ్లేషించారు. గార్డియన్ పేపర్లో "భారత ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హర్యానా ఎన్నికల్లో ఓట్ల రిగ్గింగ్ జరిగిందని పేలుడు ఆరోపణలు చేస్తున్నారు. 100 కార్డులలో ఒక ఫోటో ఆధారాలతో, ఈ 'హైడ్రోజన్ బాంబు' ఎన్నికల సంస్కరణల కోసం పిలుపులను రేకెత్తించవచ్చు."
అని రాశారు. సిఎన్ఎన్ ఇంటర్నేషనల్లో క్రిస్టియన్ అమపౌర్ "హర్యానా ఎన్నికల వివాదం భారతదేశ ఓటింగ్ వ్యవస్థలోని దుర్బలత్వాలను హైలైట్ చేస్తుంది. వీడియోలు మరియు డేటా మద్దతుతో గాంధీ వాదనలు మోడీ పాలనలో న్యాయాన్ని సవాలు చేస్తున్నాయి. గ్లోబల్ వాచ్డాగ్లు దర్యాప్తు చేయాలి" అని అన్నారు. ఫారిన్ పాలసీ మ్యాగజైన్లో "నకిలీ ఓటర్లపై రాహుల్ బహిర్గతం - 5.2 లక్షల నకిలీలు, 98 వేల తప్పుడు చిరునామాలు - బిజెపి 2024 హర్యానా విజయాన్ని ప్రశ్నిస్తుంది. నిరూపిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంపై విశ్వాసాన్ని తగ్గిస్తుంది" అని విశ్లేషణ చేశారు.
ఈ మీడియా కామెంట్స్ ఆరోపణల లోతును తెలియజేస్తున్నాయి. దేశీయ చానెల్స్ రాజకీయ డిబేట్లకు దారి తీశాయి. విదేశీ మీడియా భారత ప్రజాస్వామ్యాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రశ్నిస్తోంది. బీజేపీ ఈ ఆరోపణలను 'తప్పుడు, ఆధారరహితం' అని ఖండించింది. కేంద్రమంత్రి కిరెన్ రిజిజు "రాహుల్ తన వైఫల్యాలను దాచుకోవడానికి ఎన్నికల వ్యవస్థను అసత్యాలతో ఆరోపిస్తున్నారు " అని చెప్పారు. కానీ మీడియా ఆధారాలపై దృష్టి పెట్టింది. రాహుల్ చూపిన వీడియోలు, డేటా రిపోర్టులు విశ్వసనీయమని చాలా చానెల్స్ అభిప్రాయపడ్డాయి. ఎన్నికల కమిషన్ ఇప్పటివరకు సమాధానం చెప్పలేదు. ఇది వివాదాన్ని మరింత పెంచుతోంది.
ఈ ఘటన భారత ఎన్నికల వ్యవస్థపై పెద్ద ప్రశ్నలు లేవనెత్తుతోంది. నకిలీ ఓట్లు, డూప్లికేట్ ఐడీలు ఎలా జరిగాయి? ఎన్నికల కమిషన్ స్వతంత్రమా? ఎగ్జిట్ పోల్స్తో ఫలితాల మధ్య తేడా ఎందుకు? ఈ ప్రశ్నలకు సమాధానాలు రావాలి. మీడియా పాత్ర ఇక్కడ కీలకం. దేశీయ చానెల్స్ డిబేట్లు జనాల్లో చర్చకు దారి తీస్తున్నాయి. విదేశీ మీడియా ఒత్తిడి పెంచుతోంది. రాహుల్ ఆరోపణలు నిజమైతే, ఎన్నికల సంస్కరణలు అవసరం. తప్పితే, కాంగ్రెస్ విశ్వసనీయతపై ప్రశ్నలు. ఇది రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి దారి తీస్తుంది. ప్రజాస్వామ్యం బలపడాలంటే, పారదర్శకత ముఖ్యం. ఈ 'హైడ్రోజన్ బాంబ్' పేలుడు దేశాన్ని మేల్కొల్పాలి.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి**

**మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## కూలిపోతున్న అమెరికా కీర్తి సౌధం



తేజస్విని
హైదరాబాద్

● తాత్కాలికంగా ఊతమిచ్చిన విధానాలే గుదిబండలుగా మారిన వైనం ● భారీ పన్నుల కోతలు దేశ అప్పులను అమాంతం పెంచాయనటం నిస్సందేహం ● కళ్ల ముందు కనిపిస్తున్న ఆర్థిక సంక్షోభం వైపు పూర్తి స్థాయి పరుగులు ● ట్రంప్ విధిస్తున్న టారిఫ్ లు, ఉద్యోగాల తొలగింపులతో పతనం అంచున ఆర్థిక స్థితి ● నాటి కరోనా కష్టకాలంలో ఆర్థిక సంక్షోభం నెట్టుకొచ్చినా నేడు అందుకు భిన్నం

(నిన్నటి సంచిక తరువాయి)

అమెరికా యొక్క ఈ అంతర్గత బలహీనత, చైనా వంటి ప్రత్యర్థి దేశాలకు గొప్ప వ్యూహాత్మక ప్రయోజనంగా మారుతుంది. అమెరికన్ రాష్ట్రాలు అంతర్గత సమస్యలతో, నిధుల కొరతతో కుస్తీ పడుతున్న సమయంలో, చైనా తన భారీ మౌలిక సదుపాయాల పెట్టుబడులు మరియు సుస్థిరమైన తయారీ రంగంపై దృష్టి సారిస్తుంది. అమెరికా యొక్క ఆర్థిక మరియు రాజకీయ అనిశ్చితి ప్రపంచ పెట్టుబడిదారులను చైనా వైపు మళ్లేలా చేస్తుంది. అంతర్జాతీయ వాణిజ్య నియమాలు మరియు సాంకేతికత అభివృద్ధిపై అమెరికా దృష్టి తగ్గితే, చైనా ఆ ఖాళీని పూరిస్తుంది. చైనా ఇప్పటికే ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది, మరియు అది తన యొక్క కొనుగోలు శక్తి సమానత్వం (పిపిపి) ఆధారిత జీడీపీని ఇప్పటికే పెంచుకుంది. అమెరికన్ మార్కెట్ బలహీనపడటం మరియు చైనా యొక్క స్థిరమైన సరఫరా గొలుసులు, డిజిటల్ టెక్నాలజీలు మరియు పారిశ్రామిక నైపుణ్యం కారణంగా, ప్రపంచ పెట్టుబడులు, తయారీ కేంద్రాలు చైనా వైపు భారీగా తరలివస్తాయి.
దీని ఫలితంగా, చైనా జీడీపీ పెరుగుదల మరింత ఊపందుకుంటుంది. అమెరికన్ మార్కెట్లలో కొనుగోలు శక్తి తగ్గడం వల్ల, చైనా ఇప్పుడు తన ఉత్పత్తులను ఆఫ్రికా, ఆసియా మరియు లాటిన్ అమెరికా వంటి నూతన అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల వైపు మళ్లిస్తుంది. అమెరికా అంతర్జాతీయ సంస్థల నుండి వెనక్కి తగ్గిన ప్రతి సందర్భంలోనూ, చైనా డబ్ల్యు టి ఓ , ఐక్యరాజ్యసమితి వంటి వేదికలలో తన ప్రభావాన్ని పెంచుకుంటుంది. ఈ విధంగా, అమెరికా తన అప్పులు, అంతర్గత కలహాలు మరియు ఆర్థిక అస్థిరతలతో పోరాడుతుంటే, చైనా ప్రపంచంలో తన ఆర్థిక మరియు రాజకీయ ఆధిపత్యాన్ని నిశ్శబ్దంగా బలోపేతం చేసుకుంటుంది. ఇది కేవలం ఆర్థికంగానే కాక, వ్యూహాత్మకంగా కూడా అమెరికాను వెనక్కి నెట్టి, చైనా ప్రపంచంలో మొదటి స్థానాన్ని ఆక్రమించేందుకు మార్గం సుగమం చేస్తుంది.
ట్రంప్ పరిపాలనలో రాష్ట్రాలకు కేంద్రం నుండి ఆర్థిక సహాయం తగ్గిపోవడం, మెడికేడ్ వంటి కీలక సామాజిక భద్రతా కార్యక్రమాలపై కోతలు పడటం, మరియు పన్ను విధానాల మార్పుల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై పడే భారం కారణంగా అమెరికన్ పౌరులలో తీవ్ర అశాంతి నెలకొనే ప్రమాదం ఉంది. శ్రీలంక, నేపాల్ వంటి దేశాలలో ఆర్థిక సంక్షోభం తలెత్తడానికి ప్రధాన కారణం, ప్రభుత్వాలు అప్పులు పెంచుకుని, నిత్యవసర వస్తువులపై ధరల నియంత్రణ కోల్పోయి, ప్రజలకు అందించే ముఖ్య సేవలను నిలిపివేయడమే. అదే విధంగా, అమెరికాలో కూడా రాష్ట్రాలు విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలపై ఖర్చులను తగ్గించుకోవాల్సి వస్తే, అది పేద మరియు మధ్యతరగతి వర్గాల వారి జీవన నాణ్యతను దారుణంగా దెబ్బతీస్తుంది. మరోవైపు, ట్రంప్ విధించిన వాణిజ్య టారిఫ్ల వల్ల దేశంలో ద్రవ్యోల్బణం పెరిగి, రోజువారీ వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. ధరల పెరుగుదల మరియు ప్రభుత్వ సేవలు క్షీణించడం అనే ఈ రెండు అంశాలు కలిసినప్పుడు, ప్రజలు తమ ప్రభుత్వాలపై విశ్వాసం కోల్పోయి, నిరసనలకు దిగడం అనివార్యం అవుతుంది. ఇది కేవలం ఆర్థిక నిరసన మాత్రమే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థపై అసంతృప్తిగా మారుతుంది.
ఈ సంక్షోభాన్ని మరియు నిరసనలను నివారించాలంటే, ట్రంప్ పరిపాలన తప్పనిసరిగా తక్షణమే మూడు కీలక రంగాలపై దృష్టి సారించాలి. మొదటిది, రాష్ట్రాల ఆర్థిక సుస్థిరతను కాపాడటం. వన్ బిగ్ అండ్ బ్యూటిఫుల్ యాక్ట్ వంటి చట్టాల ద్వారా రాష్ట్రాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించాలి, ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ మరియు విద్య వంటి అత్యవసర సేవలకు నిధులను నిలిపివేయకుండా, బదులుగా వ్యూహాత్మక వ్యయ నియంత్రణపై దృష్టి పెట్టాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు విపత్తు ప్రతిస్పందన మరియు ప్రజారోగ్య కార్యక్రమాలను నిర్వహించడానికి నిధుల భద్రత కల్పించాలి, తద్వారా స్థానిక వ్యవస్థలపై నమ్మకం పెరుగుతుంది. రెండవది, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం. టారిఫ్ల విధానాన్ని తగ్గించడం ద్వారా లేదా అంతర్జాతీయ వాణిజ్య భాగస్వాములతో సామరస్యంగా వ్యవహరించడం ద్వారా సరఫరా గొలుసును సుస్థిరం చేయాలి. ఇది నిత్యవసర వస్తువుల ధరలు పెరగకుండా, సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని కాపాడుతుంది. చివరిది, రాజకీయ సమన్వయాన్ని పెంచడం. కాంగ్రెస్, న్యాయవ్యవస్థ వంటి ఇతర ప్రభుత్వ సంస్థలను గౌరవిస్తూ, ప్రజాస్వామ్య సంస్థల స్థిరత్వాన్ని కాపాడాలి. ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం తిరిగి పెరిగినప్పుడు మాత్రమే ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు చేసే ధోరణి తగ్గుతుంది. ఈ చర్యల ద్వారా మాత్రమే అమెరికాలో అశాంతిని నివారించి, స్థిరత్వాన్ని పునరుద్ధరించవచ్చు.
ట్రంప్ పరిపాలన తీసుకున్న విధానాల వల్ల అమెరికన్ సమాఖ్య వ్యవస్థలో ఏర్పడుతున్న ఈ ఆర్థిక, రాజకీయ అస్థిరత అంతిమంగా ప్రజలలో తీవ్రమైన అశాంతికి దారి తీస్తుంది. శ్రీలంక, పాకిస్తాన్ వంటి దేశాలలో నిరసనలు, ఆందోళనలు చెలరేగడానికి కారణమైన ఆర్థిక దుస్థితి, అధిక ద్రవ్యోల్బణం, మరియు ప్రభుత్వ సేవల క్షీణత వంటి కారణాలు అమెరికాలో కూడా వేళ్లూనుకునే ప్రమాదం ఉంది. ఈ సంక్షోభాన్ని నివారించడానికి, ట్రంప్ పరిపాలన తప్పనిసరిగా రాష్ట్రాల ఆర్థిక భారాన్ని తగ్గించాలి, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలి మరియు రాజకీయ విభేదాలను పక్కన పెట్టి ప్రజాస్వామ్య సంస్థల స్థిరత్వాన్ని కాపాడాలి. ఈ వ్యూహాత్మక మార్పులను వేగంగా అమలు చేయకపోతే, అమెరికన్ పౌరులు తమ దేశం యొక్క సుస్థిరతపై నమ్మకం కోల్పోయి, అశాంతికి దారితీసే విధంగా రోడ్ల మీదకు రావడం ఖాయం. ఇటువంటి పరిస్థితుల్లో, ట్రంప్ కనీసం ఈ నిరసనలను, అశాంతిని నివారించడానికి అయినా యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలి, లేకపోతే ఇది దేశానికి పెను విపత్తుగా మారుతుంది. ఈ విధంగా అమెరికా అంతర్గత సమస్యలతో పోరాడుతుంటే, చైనా వంటి ప్రత్యర్థి దేశాలు ప్రపంచ వేదికపై తమ ఆర్థిక మరియు రాజకీయ ఆధిపత్యాన్ని బలోపేతం చేసుకునే అవకాశం లభిస్తుంది. ట్రంప్ తన మూర?త్వం వదిలి ఇప్పటికైనా వివేకంతో వ్యవహరిస్తాడో లేదో వేచి చూడాల్సిందే!

# ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ యువతకు కొత్త ప్రేరణ ఉద్యమం

విశాఖపట్నం నుంచి ప్రారంభమైన "టైగర్ ఐకెఎఫ్ స్కౌట్ ఆన్ వీల్స్" కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో ఫుట్‌బాల్ అభివృద్ధికి కొత్త దిశ చూపుతోంది. ఈ 45 రోజుల ప్రచారం యువతలో నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, మరియు సామర్థ్యాన్ని పెంపొందించేందుకు రూపొందించబడింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన ట్రయల్స్‌లో 160 మంది పైగా యువ క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

ప్రచారం సమయంలో బాలురు, బాలికల కోసం ట్రయల్స్, అవగాహన క్లినిక్‌లు, మరియు కెరీర్ 360 వర్క్‌షాప్‌లు నిర్వహించబడ్డాయి. మహిళల క్రీడాభివృద్ధికి ప్రత్యేక దృష్టి ఇచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజ సభ్యులు చురుకుగా పాల్గొని ఫుట్‌బాల్ ద్వారా అవకాశాలు మరియు సాధికారతపై అవగాహన పెంచారు. టైగర్ క్యాపిటల్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, రాజ్ న్యూస్ వంటి భాగస్వాములు యువతకు ఆర్థిక అక్షరాస్యత, కెరీర్ అవకాశాలు, మరియు సమాజంలో ప్రభావాన్ని చూపించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి స్టాప్‌లో ట్రయల్స్, వర్క్‌షాప్‌లు, మరియు తల్లిదండ్రుల భాగస్వామ్య కార్యక్రమాలు జరిగింది. ఈమోటోరాడ్ సహకారంతో ప్రతిభ చూపిన క్రీడాకారులకు పర్యావరణ అనుకూల ఇ-సైకిళ్లు బహుమతిగా ఇవ్వబడ్డాయి. ఇది యువతలో ఆరోగ్యవంతమైన, స్ఫూర్తిదాయకమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆన్‌లైన్ లెర్నింగ్ సిస్టమ్ ద్వారా విద్య మరియు క్రీడల సమతుల్యతను సాధించే మార్గాలను ప్రత్యేక సెషన్‌లో హైలైట్ చేశారు. ఫుట్‌బాల్ ద్వారా యువత సాధికారత, ఆత్మవిశ్వాసం, మరియు పెద్ద కలలను సాధించగలదని ఈ కార్యక్రమం నిరూపిస్తోంది.




అబ్బాయిలతోపాటు అమ్మాయిలకు కూడా మైదానంలో అవకాశాలను అందించడం, తల్లిదండ్రులను క్రీడను వృత్తిగా చూడడాన్ని ప్రేరేపించడం ప్రధాన లక్ష్యం. ఈ ఉద్యమం ఆంధ్రప్రదేశ్‌లో ఫుట్‌బాల్‌ను కేవలం క్రీడగా కాకుండా జీవన మార్గంగా నిలిపింది.

## ఏడబ్ల్యుఎస్ మార్కెట్‌ప్లేస్ భారత్‌లో విస్తరణ ప్రారంభం

అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యుఎస్) భారతదేశంలో తన మార్కెట్‌ప్లేస్ సేవలను విస్తరించింది, దీని ద్వారా భారతీయ వినియోగదారులు ఇప్పుడు రూపాయలలో స్థానిక సాఫ్ట్‌వేర్, సేవలను కొనుగోలు చేయగలరు. ఈ విస్తరణతో స్థానిక పన్ను సౌలభ్యం, స్థానిక బిల్లింగ్ మరియు చెల్లింపుల సదుపాయాలు లభిస్తాయి. సిస్కో, డెలాయిట్, ఫ్రెష్‌వర్క్స్, సేల్స్‌ఫోర్స్, టీసీఎస్, సర్వమ్ వంటి సంస్థలు ఈ వేదికపై తమ పరిష్కారాలను అందించనున్నాయి. ఈ మార్పు భారతీయ స్వతంత్ర సాఫ్ట్‌వేర్ విక్రేతలు, కన్సల్టింగ్ భాగస్వాములు తమ పరిధిని విస్తరించడానికి దోహదపడుతుంది. ఏడబ్ల్యుఎస్ ప్రతినిధులు ఇది భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు వేగవంతమైన సాంకేతిక ప్రవేశాన్ని, సరళమైన కొనుగోలు ప్రక్రియలను అందిస్తుందని పేర్కొన్నారు. ఫోరెస్టర్ అధ్యయనం ప్రకారం, ఏడబ్ల్యుఎస్ మార్కెట్‌ప్లేస్ ద్వారా సంస్థలు గణనీయమైన సమయం, వ్యయాన్ని ఆదా చేస్తూ వేగంగా పరిష్కారాలు అమలు చేస్తున్నారు. ఈ విస్తరణ భారతదేశంలో క్లౌడ్, కృత్రిమ మేధా ఆధారిత ఆవిష్కరణలకు కొత్త దారులు తెరుస్తుందని టీసీఎస్, సేల్స్‌ఫోర్స్ వంటి భాగస్వాములు పేర్కొన్నారు.

### సంజీవని ప్రచారం - విద్యా బాలన్ కేన్సర్ అవగాహనకు కొత్త ఊపు




ఫెడరల్ బ్యాంక్ హోర్మిస్ మెమోరియల్ ఫౌండేషన్, న్యూస్18 నెట్‌వర్క్, టాటా ట్రస్ట్స్ భాగస్వామ్యంతో ప్రారంభమైన సంజీవని: యునైటెడ్ అగైనెస్ట్ క్యాన్సర్ మూడవ విడతలో నటి విద్యా బాలన్ ప్రధాన స్వరంగా ముందుకు వచ్చారు. "ఫిట్‌గా ఉన్నవారికి క్యాన్సర్ రాదు" అనే అపోహను ఈ ప్రచారం ఛేదిస్తుంది. రెండు భావోద్వేగాత్మక చలనచిత్రాల ద్వారా విద్యా బాలన్ శారీరక ఫిట్‌నెస్ క్యాన్సర్‌కు రక్షణ కాదని, తొందరగా పరీక్షలు చేయించుకోవడం జీవనరక్షణ మార్గమని తెలియజేశారు. క్యాన్సర్ లక్షణాలు కనబడకముందే స్క్రీనింగ్ చేయించుకోవడం ప్రాణాలను కాపాడుతుందనే సందేశాన్ని ప్రచారం అందిస్తోంది. 70 శాతం కేసులు ఆలస్యంగా గుర్తించబడుతున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమం ముందస్తు గుర్తింపు యొక్క ప్రాముఖ్యతను బలంగా ప్రస్తావిస్తోంది. ఫెడరల్ బ్యాంక్ ప్రతినిధులు ఆరోగ్యం వ్యయం కాదని, భవిష్యత్తుకు పెట్టుబడిగా చూడాలని పేర్కొన్నారు. న్యూస్18 మరియు హడ్లర్స్ ఇన్నోవేషన్ సంస్థలు ఈ ప్రచారాన్ని రూపకల్పన చేశాయి. ఈ చిత్రాలు భయాన్ని కాదు, ఆశను, చర్యను ప్రేరేపిస్తూ భారతదేశంలో క్యాన్సర్ అవగాహనను కొత్త స్థాయికి తీసుకెళ్తున్నాయి.

### ఎంజీ మోటర్, యాక్సిస్ బ్యాంక్ చేతి కలపి ఎలక్ట్రిక్ వాహనాలకు ఊతం



జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్ ఇండియా యాక్సిస్ బ్యాంక్‌తో కలిసి భారతీయ వినియోగదారుల కోసం వినూత్న "డ్యుయల్ లోన్" పద్ధతిని ప్రకటించింది. "బ్యాటరీ-అజ్-ఏ-సర్వీస్" మోడల్ ఆధారంగా రూపొందిన ఈ ప్రణాళికలో వాహనం మరియు బ్యాటరీకి వేర్వేరు రుణాలు పొందే సదుపాయం ఉంటుంది. దీని ద్వారా వాహనం కొనుగోలు సమయంలో వచ్చే భారీ ముందస్తు వ్యయం గణనీయంగా తగ్గుతుంది. బ్యాటరీకి ఎనిమిది సంవత్సరాల వరకు అనువైన రుణ కాలం, వాహనం ధరకు 100% ఫైనాన్సింగ్ సౌకర్యం అందిస్తుంది. ఈ విధానం ద్వారా ఎలక్ట్రిక్ వాహన యాజమాన్యం మరింత ఆర్థికంగా సులభతరం అవుతుంది. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్ మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ మెహ్రోత్రా ఈ ప్రణాళిక వినియోగదారులకు ఆర్థిక స్వేచ్ఛను అందిస్తుందని తెలిపారు. యాక్సిస్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునీష్ శర్దా ఈ భాగస్వామ్యం భారతదేశంలో పర్యావరణహిత వాహనాల వినియోగాన్ని వేగవంతం చేస్తుందని అన్నారు. బ్యాటరీ ఖర్చును వాహనం ధర నుండి వేరు చేయడం ద్వారా ఈ పద్ధతి ఎలక్ట్రిక్ వాహనాల దిశగా దేశాన్ని మరింత స్థిరమైన భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

### కొటక్ మ్యూచువల్ ఫండ్ 'గ్రామీణ అవకాశాల ఫండ్' ప్రారంభం

కొటక్ మహీంద్రా ఆస్తి నిర్వహణ సంస్థ భారత గ్రామీణ అభివృద్ధి శక్తిని వినియోగించేందుకు కొటక్ రూరల్ అపార్చునిటీస్ ఫండ్ను ప్రారంభించింది. ఈ ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ పథకం 2025 నవంబర్ 6 నుంచి 20 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. గ్రామీణ మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన కంపెనీల ఈక్విటీ మరియు ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీల్లో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక మూలధన వృద్ధి సాధించడమే లక్ష్యం. నిఫ్టీ రూరల్ ఇండెక్స్ ఈ ఫండ్‌కు బెంచ్‌మార్క్‌గా ఉంటుంది. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నిలేశ్ షా మాట్లాడుతూ, "భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం దాటికి కొత్త వృద్ధి దశలోకి ప్రవేశిస్తోంది. ఆదాయ వృద్ధి, మౌలిక సదుపాయాలు, డిజిటల్ కనెక్టివిటీ గ్రామీణ భారతాన్ని శక్తివంతం చేస్తున్నాయి," అన్నారు. సుమారు 40% గ్రామీణ కార్మికులు వ్యవసాయం కాని రంగాల్లో ఉన్నారని, మహిళల ఉపాధి రెట్టింపైనదని నివేదికలు చెబుతున్నాయి. ఈ పథకం గ్రామీణ మార్పు నుంచి లాభపడే కంపెనీలలో పెట్టుబడి పెట్టి, విభిన్నమైన, నాణ్యమైన పోర్ట్‌ఫోలియోను నిర్మించనుంది. ఫండ్ మేనేజర్ అర్జున్ ఖన్నా ప్రకారం, ఈ ఫండ్ పెట్టుబడిదారులకు గ్రామీణ భారత వృద్ధి గాథలో భాగస్వామ్యం అవ్వడానికి సదవకాశం ఇస్తుంది. కనీస పెట్టుబడి ₹1,000 కాగా, SIP ద్వారా ₹500 నుండి ప్రారంభించవచ్చు.

### క్యానన్ కొత్త యుగం: ర6 మార్క్ III, ఆర్ఎఫ్45 ఎఫ్1.2



క్యానన్ ప్రకటించిన ఈ కొత్త ఈఓఎస్ ఆర్6 మార్క్ III కెమెరా మరియు ఆర్ఎఫ్45మిమీ ఎఫ్1.2 ఎస్టిఎమ్ లెన్స్ ఫోటోగ్రఫీ మరియు వీడియో ప్రపంచానికి కొత్త శక్తినిస్తుంది. 32.5 మెగాపిక్సెల్ హై రిజల్యూషన్, 7కె 60పి ఇంటర్నల్ రా వీడియో రికార్డింగ్, ఓపెన్ గేట్ షూటింగ్, మరియు ప్రీ-కంటిన్యూస్ షూట్ ఫీచర్లతో ఇది వేగం, నాణ్యత, విశ్వసనీయతలో పెద్ద ముందడుగు వేసింది. ఆటోఫోకస్ అల్గోరిథం మెరుగులు, రిజిస్టర్ పీపుల్ ప్రాధాన్యత గుర్తింపు, మరియు కొత్త వీడియో ఆప్షన్లు వంటి కానన్ లాగ్ 2, హెచ్ఎల్జీ, కస్టమ్ పిక్చర్ ప్రొఫైల్ మద్దతు ప్రొఫెషనల్ వర్క్‌ఫ్లోల కోసం రూపొందించబడ్డాయి. ఆర్ఎఫ్45మిమీ ఎఫ్1.2 ఎస్టిఎమ్ లెన్స్ తక్కువ వెలుతురు పరిస్థితుల్లో అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడంతో పాటు సహజ దృశ్యాన్ని చూపే ఫోకల్ లెంగ్త్‌తో పోర్ట్రెయిట్ మరియు వీధి ఫోటోగ్రఫీకి సరైనది. కాంపాక్ట్ డిజైన్, తేలికైన బరువు, వేగవంతమైన ఆటోఫోకస్, మరియు అద్భుతమైన బోకే ప్రభావంతో ఇది ప్రొఫెషనల్ స్థాయి ఫలితాలను తక్కువ ఖర్చుతో అందిస్తుంది. విశాలమైన పర్యావరణ షాట్లు మరియు సన్నిహిత క్లోజప్‌ల మధ్య సజావుగా కదులుతూ-తరచుగా ఒకే అడుగుతో. ఈ రెండు కొత్త ఉత్పత్తులు కలిపి అత్యుత్తమ విలువ, గరిష్ట పనితీరు, మరియు విస్తృత సృజనాత్మక స్వేచ్ఛను అందించే శక్తివంతమైన సమ్మేళనం.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

**సెన్సెక్స్ 140 పాయింట్ల పైగా, నిఫ్టీ 87 పాయింట్ల నష్టం- మళ్లీ 4వేల డాలర్ల మార్కు ఎగువన ఔన్సు బంగారం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత నష్టాల బాటపట్టాయి. ముఖ్యంగా మెటల్, పవర్, రియాల్టీ, మీడియా రంగాల్లో అమ్మకాల కారణంగా సూచీలు ఒత్తిడి ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ 140 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 87 పాయింట్ల మేర క్షీణించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు మళ్లీ 4వేల డాలర్ల మార్కు ఎగువన ట్రేడవుతోంది.



ఈ ఉదయం సూచీ 83,516.69 పాయింట్ల (క్రితం ముగింపు 83,459.15) వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,237.65 - 83,846.35 మధ్య కదలాడిన సూచీ.. చివరకు 148.14 పాయింట్లు నష్టపోయి 83,311.01 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 87.95 పాయింట్లు నష్టపోయి 25,509.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.61గా ఉంది. సెన్సెక్స్ 30లో పవర్‌గ్రిడ్, ఎటెర్నల్, బీఈఎల్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఏషియన్ పెయింట్స్, రిలయన్స్, మహీంద్రా%ఽ% మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, మారుతీ షేర్లు లాభపడ్డాయి.

# హ్యుందాయి వేను న్యూ ఎడిషన్ గ్లోబల్ లాంచ్



హ్యుందాయి మోటార్ ఇండియా కొత్త హ్యుందాయి వేను మరియు వేను ఎన్ లైన్‌ను గ్లోబల్‌గా పరిచయం చేసింది. ఈ కొత్త ఎస్‌యూవీలు పెద్ద, విస్తృతమైన డిజైన్, ఆధునిక సాంకేతికత, మరియు ఆకట్టుకునే ప్రదర్శనతో మార్కెట్‌లో వినూత్న స్థానాన్ని స్థాపిస్తున్నాయి. ఇవి యువత, కార్ ప్రియులు, మరియు ఆరాధకులకు ఆకర్షణీయమైన శైలి మరియు అనుభవాలను అందిస్తాయి. హ్యుందాయి వేను ఎస్‌యూవీ పెద్ద దేహం, పొడవైన వీల్‌బేస్, మరియు డ్యుయల్ కర్వ్ ప్యానారామిక్ డిస్‌ప్లేలతో సమర్థవంతమైన ఇంటీరియర్ సౌలభ్యాన్ని అందిస్తుంది. సిసిఎన్‌సి నావిగేషన్ సిస్టమ్, బోస్ ఆడియో, స్మార్ట్ ఫీచర్స్ మరియు ఓటీఏ అప్డేట్స్ వంటి టెక్నాలజీ ఎస్‌యూవీని కనెక్ట్ చేయబడిన కారుఅనుభవంగా మార్చాయి. భద్రతా విషయంలో హ్యుందాయి వేను మరింత ప్రాముఖ్యత ఇస్తుంది. 65ం సేఫ్టీ ఫీచర్లు, అడాస్ లెవెల్ 2, సర్వ్‌రౌండ్ వ్యూ మానిటర్, 6 ఎయిర్‌బ్యాగ్లు మరియు రియిన్‌ఫోర్స్‌డ్ బాడీ ఎస్‌యూవీ డ్రైవింగ్‌ను సురక్షితంగా చేస్తాయి. ఇది ప్రతి వాహన యాత్రకు నిశ్శబ్దం భద్రతను అందిస్తుంది. పర్ఫార్మెన్స్ పరంగా, వేను విస్తృతమైన పవర్‌ట్రైన్‌లను అందిస్తుంది: 1.2 లీటర్ ఎంపిఐ పెట్రోల్, 1.0 లీటర్ టర్బో జిడిఐ పెట్రోల్, మరియు 1.5 లీటర్ సిఆర్‌డిఐ డీజిల్. అన్ని వేరియంట్లు మాన్యువల్, డిసిటి లేదా ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్‌లలో అందుబాటులో ఉన్నాయి, శక్తి, ఇంధన సామర్థ్యం మరియు సమర్థవంతమైన హ్యాండ్లింగ్‌ను కలుపుతూ. వేను ఎన్ లైన్ స్పోర్టీ, డైనమిక్ మరియు అథ్లెటిక్ డిజైన్, రెడ్-హైలైట్‌లతో సిట్టింగ్, స్పోర్టీ ఇంటీరియర్ మరియు ఆధునిక సాంకేతికతతో ఎస్‌యూవీ ప్రేమికులకు ప్రత్యేక అనుభవాన్ని ఇస్తుంది. రెండు ఎస్‌యూవీలు భారతదేశంలో ఉత్పత్తి అవుతున్నాయి మరియు 'ప్రపంచం కోసం భారతదేశంలో తయారు చేయండి' దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి.


# టాటా ప్లే ద్వారా ఆపిల్ మ్యూజిక్ చేరిక

టాటా ప్లే వినియోగదారులు ఇప్పుడు ఆపిల్ మ్యూజిక్ ను అన్ని ప్లాట్‌ఫారమ్‌లలో పొందగలరు. దీని ద్వారా టాటా ప్లే బింగే, మొబైల్ యాప్, మరియు ఫైబర్ల వినియోగదారులు ఆపిల్ మ్యూజిక్ సబ్‌స్క్రిప్షన్‌ను సులభంగా యాక్సెస్ చేయవచ్చు.

కొత్త వినియోగదారులు నాలుగు నెలల వరకు ఉచితంగా ఆపిల్ మ్యూజిక్ సబ్‌స్క్రిప్షన్ పొందగలరు, తిరిగి వచ్చే అర్హత పొందిన వినియోగదారులు మూడు నెలల ఉచిత సబ్‌స్క్రిప్షన్ పొందుతారు. ఈ సబ్‌స్క్రిప్షన్‌లో 1 కోట్ల పైగా పాటలు, క్యూరేట్ చేసిన ప్లేలిస్టులు మరియు లైవ్ రేడియో ఉన్నాయి. ఈ ప్రొమోషనల్ ఆఫర్ అన్ని టాటా ప్లే ప్లాన్‌లలో అందుబాటులో ఉంటుంది, డిటిహెచ్, ఓటిటి, లేదా బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులకు కూడా. ఇది వినియోగదారులకు వినోదానికంటే ఎక్కువ విలువను అందించే ఒక ముఖ్యమైన ప్రయత్నంగా భావించబడుతుంది.

టాటా ప్లే లో చీఫ్ కమర్షియల్ %ఽ% కంటెంట్ ఆఫీసర్ పల్లవి పూరి ప్రకారం, వినియోగదారులకు 100 మిలియన్ల పాటలు, క్యూరేట్ చేసిన ప్లేలిస్టులు మరియు లైవ్ రేడియో సులభంగా అందించడానికి ఈ ఆఫర్ రూపుదిద్దబడింది.

ఆపిల్ మ్యూజిక్ కంటెంట్ %ఽ% సర్వీసెస్ డైరెక్టర్ శాలిని పోద్దార్ ప్రకారం, టాటా ప్లేతో సహకారం పెరుగుతున్నదని, ఇది వినియోగదారులకు మరింత వ్యక్తిగతీకరించిన ఆడియో అనుభవాన్ని అందించిందని తెలిపారు. ఆఫర్ కోసం ప్రోమో కోడ్ రిడంప్షన్ ద్వారా సబ్‌స్క్రైబ్ చేయవచ్చు, ట్రయల్ తర్వాత రూ. 119 / నెల చెల్లించాలి.




## హెచ్‌సిఎల్ ఫౌండేషన్ గ్రామీణాభివృద్ధి 10 సంవత్సరాల విజయాలు

హెచ్‌సిఎల్ ఫౌండేషన్ 2015లో ప్రారంభించిన హెచ్‌సిఎల్‌టెక్ గ్రాంట్ ద్వారా గ్రామీణ భారతంలో సామాజిక మార్పును సాధించింది. గత 10 సంవత్సరాల్లో 2.3 మిలియన్ల జీవితాలను ప్రభావితం చేస్తూ ₹169 కోట్ల పైగా పెట్టుబడులు పెట్టింది. 87,000 మంది సంస్థల నుంచి 13,000 కంటే ఎక్కువ ప్రతిపాదనలు అందుకున్న ఈ కార్యక్రమం 49 పూర్తి, 18 ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టతో స్థానిక స్థాయిలో సమాజాన్ని చేర్చే మార్పును సృష్టించింది. 114 మిలియన్ లీటర్ల నీరు సంరక్షణ, 245 నీటి శుద్ధి ప్రాజెక్టులు, 67,095 టన్నుల కార్బన్ ఉత్సర్జన తగ్గింపు, 2,722 టన్నుల వ్యర్థాలు పునర్వినియోగం, 1.77 లక్షల వృక్షాలు నాటడం, 0.12 హెక్టార్ల భూమి శోధన వంటి ఫలితాలను సాధించింది. 11వ సంచిక నుండి వార్షిక ఖర్చు 45% పెంచి ₹24 కోట్లుగా ఉంది. ముఖ్య కేటగిరీలు నీరు, జీవవైవిధ్యం, విద్య, ఆరోగ్యం. ప్రతి విజేత ఎన్.జి.ఓ. కి 4 సంవత్సరాల ప్రాజెక్టుకు ₹5 కోట్లు, ఎనిమిది రన్నర్-అప్ ఎన్.జి.ఓ.లకు 2 సంవత్సరాల ప్రాజెక్టుకు ₹50 లక్షలు ఇవ్వబడతాయి. హెచ్‌సిఎల్ ఫౌండేషన్ ఎన్.జి.ఓ. భాగస్వామ్యాల ద్వారా గ్రామీణ స్థాయిలో స్థిరమైన, సమర్థవంతమైన మార్పును సాధించడం కొనసాగిస్తుంది. హెచ్‌సిఎల్‌టెక్ గ్రాంట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల, విద్యా, ఆరోగ్య మరియు పర్యావరణ రంగాల్లో అనేక ప్రాజెక్టులు అమలు చేయబడ్డాయి. ఈ ప్రాజెక్టులు స్థానిక సమాజాల్లో జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా, మహిళా సాధికారత, యువతా నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయ మరియు పర్యావరణ పరిరక్షణలో కూడా గొప్ప ప్రభావం చూపాయి. ఎన్.జి.ఓ. తో భాగస్వామ్యం ద్వారా స్థానిక సమస్యలకు సుదూర పరిష్కారాలు సమర్థవంతంగా తీసుకువచ్చే అవకాశం కలిగింది. హెచ్‌సిఎల్ ఫౌండేషన్ భవిష్యత్తులో ప్రాజెక్ట్‌లపై మరింత దృష్టి సారించి, డిజిటల్ మానిటరింగ్, పరిశోధన మరియు ప్రభావం విస్తరణకు పెట్టుబడులు పెంచనుంది. ఈ కృషి ద్వారా గ్రామీణ సమాజాల్లో స్థిరమైన మార్పు, ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి, మరియు పర్యావరణ పరిరక్షణకు కొత్త ప్రమాణాలు సృష్టించబడతాయి. ఎన్.జి.ఓ. భాగస్వామ్యాల ద్వారా సాధించిన ఈ విజయం గ్రామీణ భారతానికి ఒక ప్రేరణాత్మక నమూనాగా మారింది.

# బ్రూక్‌ఫీల్డ్ ఆంధ్రప్రదేశ్ నూతన శక్తి రంగంలో పెట్టుబడి

బ్రూక్‌ఫీల్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక శక్తి రంగంలో వచ్చే మూడు సంవత్సరాలలో %వి%12 బిలియన్ పెట్టుబడి చేయనుంది. ఇది భారత్‌లోని హరిత శక్తి రంగంలో అత్యంత పెద్ద విదేశీ పెట్టుబడుల్లో ఒకటి. ఈ పెట్టుబడితో ఇండోసోల్ సమగ్ర ఉత్పత్తి కేంద్రం, నవయుగా పునరుత్పాదక శక్తి ప్రాజెక్టులు మరియు గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమల్లో ప్రాజెక్టులు అభివృద్ధి చేయబడతాయి. అదనంగా, ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ మరియు హోటల్ రంగంలో కూడా పెద్ద పెట్టుబడులు పెట్టనున్నారు. వీటిలో విజాగ్ ఉత్తరంలో కొత్త శాటిలైట్ టౌన్‌షిప్, లీలా హోటల్స్ విస్తరణ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ ప్రణాళిక రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన సమగ్ర చర్చల తర్వాత రూపొందించబడింది.


బ్రూక్‌ఫీల్డ్ దీన్ని భారతంలో %వి%100 బిలియన్ పెట్టుబడి లక్ష్యాన్ని 2030 వరకు చేరడానికి కీలక దశగా భావిస్తోంది. ఈ పెట్టుబడులు పునరుత్పాదక శక్తి, వాస్తవిక హోటల్, రియల్ ఎస్టేట్ రంగాల్లో స్థిరమైన, సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహిస్తాయి.

ఈ %వి%12 బిలియన్ పెట్టుబడికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ ఎనర్జీ మొత్తం చైన్‌లో ప్రాజెక్టులు అమలు చేయబడతాయి. సౌర, గాలి, బయోఎనర్జీ మరియు గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తులు, ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం, మరియు విద్యుత్ సరఫరా వ్యవస్థలలో పెద్ద ప్రాజెక్టులు కొనసాగించబడతాయి. రాష్ట్రంలోని పరిశ్రమలలో సాంకేతికత మరియు పరిశ్రమల ఆధునికీకరణకు కూడా ఈ పెట్టుబడులు తోడ్పడతాయి.

రియల్ ఎస్టేట్ రంగంలో, బ్రూక్‌ఫీల్డ్ కొత్త శాటిలైట్ టౌన్‌షిప్ నిర్మాణం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ అభివృద్ధికి దోహదం చేస్తుంది. టౌన్‌షిప్‌లో నివాస, వాణిజ్య, ఆర్థిక, సాంకేతిక, మరియు ఆతిథ్య మౌలిక సదుపాయాలు ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ స్థానిక ఉద్యోగావకాశాలను సృష్టించి, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధిని ప్రేరేపిస్తుంది. హోటల్ రంగంలో, లీలా బ్రాండ్‌లో కొత్త హోటల్స్ నిర్మాణం ద్వారా రాష్ట్రంలో పర్యాటక మరియు అతిథి పరిశ్రమను అభివృద్ధి చేస్తుంది. పునరుత్పాదక శక్తి మరియు హోటల్, టౌన్‌షిప్ ప్రాజెక్టుల సమన్వయం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో సుస్థిర, సమగ్ర అభివృద్ధి కలిగేలా చేయబడుతుంది. దీని ద్వారా రాష్ట్రం భవిష్యత్తులో ఆకర్షణీయమైన పెట్టుబడి కేంద్రంగా



# వేదాంత పవర్ 500 మెగావాట్ పిపిఎ టిఎన్‌పిడిసిఎల్



వేదాంత్ లిమిటెడ్ యొక్క మీనాక్షి ఎనర్జీ మరియు ఛత్తీస్‌గఢ్ థర్మల్ పవర్ ప్లాంట్‌లు తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థ నుండి 500 మెగావాట్ విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని పొందాయి. మీనాక్షి ఎనర్జీ 300 మెగావాట్, ఛత్తీస్‌గఢ్ ప్లాంట్ 200 మెగావాట్ విద్యుత్ సరఫరా చేస్తాయి. ఈ ఐదు సంవత్సరాల ఒప్పందం 2026 ఫిబ్రవరి 1 నుండి 2031 జనవరి 31 వరకు, రూ. 5.38/కిలోవాట్ గంట రేటు వద్ద ఉంది. వేదాంత్ ఇటీవలే ఈ రెండు ప్లాంట్‌లను పొందించి, త్వరితగతిన పునరుద్ధరించి, పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. ఈ విజయంతో వేదాంత్ పవర్ వ్యాపారం భారత్ విద్యుత్ భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని, భవిష్యత్తులో వ్యాపార వృద్ధికి మద్దతుగా నిలుస్తుందని కంపెనీ తెలిపారు. మొత్తం 1,580 మెగావాట్లులలో అత్యధికంగా 500 మెగావాట్లు కేటాయింపును పొందింది. ఇది విద్యుత్ రంగంలో దాని పోటీతత్వానికి, కార్యాచరణ నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ రెండు విద్యుత్ ప్లాంట్లను ఇటీవల వేదాంత రికార్డు సమయంలో కొనుగోలు చేసి, కార్యాచరణలోకి తీసుకువచ్చింది.

దీని గురించి వేదాంత లిమిటెడ్ పవర్- సీఈఓ రాజిందర్ సింగ్ అహుజా మాట్లాడుతూ, "భారతదేశ ఇంధన భద్రతకు విశ్వసనీయమైన బేస్‌లోడ్ శక్తి చాలా ముఖ్యమైనది కాగా, ఆ స్థిరత్వాన్ని నిర్ధారించడంలో థర్మల్ శక్తి కీలక పాత్ర పోషిస్తోంది. ఈ విజయం సమర్థవంతమైన, విశ్వసనీయమైన నమ్మదగిన విద్యుత్ ఉత్పత్తిలో వేదాంత పెరుగుతున్న నాయకత్వాన్ని ప్రతిబింబిస్తుంది. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు ఆదాయ విజిబిలిటీని, ఆర్థిక బలాన్ని మెరుగుపరుస్తాయి. వేదాంత పవర్ గుర్తింపు కింద మా విద్యుత్ పోర్ట్‌ఫోలియో ప్రతిపాదిత విభజన వైపు మేము కదులుతున్నప్పుడు భవిష్యత్ వృద్ధికి పునాది వేస్తాయి" అని వివరించారు. చేసింది. ఆగస్టు 2025లో దాని మొదటి 600 మెగావాట్ల యూనిట్‌ను ప్రారంభించింది.

పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మరియు ఒడిశా వ్యాప్తంగా దాదాపు 5గిగావాట్లు మర్చంట్ పవర్ (ఐపిపి ఆస్తులు)తో సహా, వేదాంత తన వ్యాపారాల అంతటా దాదాపు 12 గిగావాట్లు థర్మల్ విద్యుత్ సామర్థ్యాన్ని నిర్వహిస్తోంది. వేదాంత పవర్ వ్యాపారం కింద సమిష్టిగా ఉంచబడిన ఈ ఆస్తులు, భారతదేశం ఇంధన భద్రతను, ఆర్థిక స్థితిస్థాపకత వైపు ప్రయాణాన్ని బలపరుస్తాయి.


## ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 'ఎం సర్కిల్' ప్రారంభం

ముంబై, నవంబర్ 6, 2025: భారతదేశంలో అతిపెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అయిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మహిళల కోసం రూపొందించిన ప్రత్యేక బ్యాంకింగ్ ప్రోగ్రాం 'ఎం సర్కిల్'ను ప్రారంభించింది. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం, ఆరోగ్య సంరక్షణ, మరియు జీవనశైలి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ ప్రణాళిక వ్యక్తిగత ఆర్థిక పరిష్కారాలు, ఆరోగ్య ప్రయోజనాలు, మరియు ప్రత్యేక రివార్డులను అందిస్తుంది. దేశంలో పెరుగుతున్న మహిళా వ్యాపారాలు, మరియు కుటుంబ ఆర్థిక నిర్ణయాలలో మహిళల కీలక పాత్రను గుర్తించిన ఏయూ బ్యాంక్, ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆర్థిక అవగాహన, ఆరోగ్య పరిరక్షణ, మరియు డిజిటల్ నమ్మకాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ముందుకొచ్చింది. 'ఎం సర్కిల్'లో ప్రత్యేక బ్యాంకింగ్ ప్రయోజనాలు (లాకర్ అద్దెపై 25% తగ్గింపు, తక్కువ వడ్డీ రేట్లు), ఆర్థిక అవగాహన కార్యక్రమాలు, హెల్త్ చెకప్‌లు, ఆన్‌లైన్ కన్సల్టేషన్‌లు, మరియు లైఫ్‌స్టైల్ ఆఫర్లు (నైకా, అజియో లక్స్, కల్యాణ్ జ్యువెలర్స్ వంటి బ్రాండ్లపై ప్రత్యేక తగ్గింపులు) ఉన్నాయి. మహిళా వ్యాపారాల కోసం ఉచిత బిజినెస్ టూల్స్, పన్ను %ఽ% అకౌంటింగ్ సపోర్ట్ కూడా అందించబడుతుంది. ఏయూ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ తిబ్రేవాల్ ప్రకారం, "ఎం సర్కిల్ మహిళల వైవిధ్యాన్ని గౌరవిస్తూ, వారి కలలు, విజయాలు, మరియు ఆర్థిక స్వాతంత్ర్య యాత్రను మద్దతు ఇస్తుంది," అని తెలిపారు.

### ఎస్‌బీఐ క్యూ 2ఎఫ్‌వై26 ఆర్థిక ఫలితాల ముఖ్యాంశాలు

ఆర్థిక సంవత్సరం 26 త్రైమాసికం 2లో ఎస్‌బీఐ వ్యాపారం ₹100 ట్రిలియన్లను దాటింది, ర్యామ్ పోర్ట్‌ఫోలియో ₹25 ట్రిలియన్లను చేరింది. నికర లాభం ₹20,160 కోట్లుగా 9.97%సంవత్సరం పెరుగుదల చూపింది, ఆపరేటింగ్ లాభం ₹31,904 కోట్లుగా 8.91%సంవత్సరం పెరిగింది. ఆర్ఓఏ 1.15%, రో 20.21%గా నమోదైంది. నికర వడ్డీ ఆదాయం 3.28%సంవత్సరం పెరిగింది, మొత్తం బ్యాంక్ నిమ్ 2.97% మరియు డొమెస్టిక్ నిమ్ 3.09%. మొత్తము అప్పులు 12.73%సంవత్సరం పెరిగి, రిటైల్, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు, అగ్రి, వ్యక్తిగత రిటైల్ అప్పులు ప్రత్యేకంగా 14%-%19%సంవత్సరం పెరిగాయి, కార్పొరేట్ అప్పులు 7.10%సంవత్సరం. మొత్తం నిధులు 9.27%సంవత్సరం పెరిగి కాసా నిష్పత్తి 39.63%. స్థూల ఎన్‌పిఎ 1.73%, నికర ఎన్‌పిఎ 0.42% తగ్గిన, పిసిఆర్ 75.79%కు పెరిగింది, స్లిపేజ్ రేషియో 0.45%, క్రెడిట్ ఖర్చు 0.39%. సిఎఆర్ 14.62%గా ఉంది. యోనో ద్వారా 64% ఖాతాలు డిజిటల్‌గా తెరిచారు, మొత్తం లావాదేవీలలో ప్రత్యామ్నాయ చానెల్ వాటా 98.6%కి చేరింది.

### మైండ్‌స్పేస్ ఆర్.ఇ.ఐ.టి. 11 సార్వత్రిక సవర్డ్‌లు గెలిచింది



మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్ ఆర్.ఇ.ఐ.టి. 2025లో బ్రిటిష్ సేఫ్టీ కౌన్సిల్ నుండి 11 సార్వత్రిక సవర్డ్ అవార్డులను పొందింది. ఇది ఆర్.ఇ.ఐ.టి. పోర్ట్‌ఫోలియోలో 7వ సారిగా ఆరోగ్య, భద్రతా నిర్వహణలో ఉన్నత ప్రమాణాలను సాధించిందని సూచిస్తుంది మరియు 2వ సారిగా గ్లోబల్‌గా అత్యధిక సవర్డ్‌లను గెలిచిన లిస్ట్ చేసిన ఆర్.ఇ.ఐ.టి.గా గుర్తించబడింది. ఈ అవార్డులు ఆర్.ఇ.ఐ.టి.లోని 11 ప్రాపర్టీలకు లభించాయి, ఇవి భద్రత, ఆరోగ్యం, మరియు సుస్థిర వర్క్‌ప్లేస్‌లను కల్పించడంలో ఆర్.ఇ.ఐ.టి. యొక్క కట్టుబాటును ప్రతిబింబిస్తాయి. బ్రిటిష్ సేఫ్టీ కౌన్సిల్ 5-స్టార్ రేటింగ్స్ మరియు స్వతంత్ర ప్యానల్ ద్వారా పరిశీలనకు లోబడి ఉన్న సంస్థలకే ఈ అవార్డులు లభిస్తాయి. మైండ్‌స్పేస్ ఆర్.ఇ.ఐ.టి. సురక్షిత, ఆరోగ్యకర, సాంకేతిక పద్ధతుల సహాయంతో విస్తృత సేఫ్టీ నిర్వహణ, మానసిక ఆరోగ్యం మరియు ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలతో పని పరిసరాలను మెరుగుపరుస్తూ, గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందింది.

### అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లాభం మరియు ఆదాయం పెరుగుదల

అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ 2025 సెప్టెంబర్ 30 వరకు ముగిసిన రెండవ త్రైమాసికం మరియు సగం సంవత్సరానికి కలిపి ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో ఆ కంపెనీ ఆదాయం 16% పెరిగి ₹1,910 కోట్లు చేరింది, ఇబిఐటిడిఎ 26% పెరిగి ₹325 కోట్లు, మరియు లాభం 20% పెరిగి ₹185 కోట్లు అయింది. భారతీయ బ్రాండెడ్ వ్యాపారం 5% వృద్ధి చూపగా, అమెరికా జనరిక్స్ 21% మరియు ఎక్స్-అమెరికా అంతర్జాతీయ జనరిక్స్ 31% వృద్ధి సాధించాయి. ఎపిఐ వ్యాపారం 15% పెరిగింది. కంపెనీ కొత్త ఉత్పత్తులు ప్రారంభించడం, కాంప్లెక్స్ మరియు హైవెల్యూ ఉత్పత్తులపై దృష్టి పెట్టడం, పరిశోధన మరియు అభివృద్ధిలో ఆదాయం యొక్క 10% పెట్టుబడి చేయడం ద్వారా భవిష్యత్తు వృద్ధి కోసం సిద్ధంగా ఉంది. అమెరికాలో బ్రాండెడ్ డ్రగ్స్‌లో ప్రవేశానికి యుటిలిటీ థెరప్యూటిక్స్ కొనుగోలు జరిగింది. మొత్తం ఆదాయం క్యూ 2ఎఫ్ వై26లో ₹1,910 కోట్లు, హెచ్ 1ఎఫ్‌వై26లో ₹3,621 కోట్లు నమోదు చేసుకుంది.

### బీఎస్ఏ థండర్‌బోల్ట్ అడ్వెంచర్ బైక్ పరిచయం




నవంబర్ 6, 2025 న ఎఐసీఎంఏ లో బీఎస్ఏ కొత్త అడ్వెంచర్ బైక్ "థండర్‌బోల్ట్" ను ప్రదర్శించింది. 1972లో చివరి బీఎస్ఏ మోటార్‌సైకిల్ ఉత్పత్తి తరువాత ఈ మోడల్ ఆధునిక సాంకేతికత, ఆన్-ఆఫ్ రోడ్ సామర్థ్యాలతో కొత్త తరం రైడర్ల కోసం రూపొందించబడింది. 334సిసి లిక్విడ్ కూల్డ్ డిఓహెచ్‌సి సింగిల్ సిలిండర్ ఇంజిన్, ట్రాక్షన్ కంట్రోల్, మూడు ఎబిఎస్ మోడ్‌లు, డాలర్లు ఫోర్క్‌లు, మోనో రియర్ షాక్, స్లిప్ అండ్ అసిస్ట్ క్లచ్ వంటి సాంకేతిక లక్షణాలు కలిగి ఉంది. ఎక్సోస్కెలెటన్ ఫ్రేమ్, రియర్ రాక్, ర్యాలీ-స్టైల్ బీక్, అధిక గ్రౌండ్ క్లియర్‌యెన్స్, రీఇన్ఫోర్స్ బాష్ ప్లేట్ మరియు నకిల్ గార్డ్స్ ద్వారా రైడర్ రక్షణను పెంచింది. 15.5 లీటర్ ఇంధన ట్యాంక్, బ్లూటూత్, యుఎస్‌బి చార్జింగ్, టర్న్-బై-టర్న్ నావిగేషన్ వంటి సౌకర్యాలతో ఎర్గోనామిక్ డిజైన్. ఈ మోడల్ మధ్య 2026 నుండి మార్కెట్లో అందుబాటులోకి వస్తుంది, మరియు నగర మార్గాలు, మట్టిప్యావ్, రోడ్డులు, ధూళి, మట్టి వంటి అన్ని రకాల ప్రదేశాల్లో వినియోగానికి తగినది. బీఎస్ఏ గ్లోబల్ అడ్వెంచర్ ప్లాట్‌ఫాం ద్వారా భవిష్యత్తులో కొత్త మోడల్‌లు కూడా రూపొందించబడతాయి, పాత వాహనాల వారసత్వాన్ని గౌరవిస్తూ ఆధునిక సాంకేతికతతో మిళితం చేయడం లక్ష్యం.


### ఎంఐసి ఎలక్ట్రానిక్స్ ఫండ్ రైజ్, ఎఫ్‌సిసిబి గ్లోబల్ ప్లాన్




హైదరాబాద్ 6 నవంబర్ 2025: ఎంఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ బోర్డు రూ. 250 కోట్లు మరియు డాలర్లు 15 మిలియన్ల వరకు ఎఫ్‌సిసిబి ద్వారా ఫండ్స్ రైజ్ చేయడానికి అనుమతి ఇచ్చింది, షేర్‌హోల్డర్ల మరియు ఇతర నిబంధనల అనుమతికి లోబడి. కంపెనీ ఇటీవల చిపెక్స్ టెక్నాలజీస్ తో అవగాహన ఒప్పందం కుదిర్చింది, దీని ద్వారా రెండు కంపెనీలు కస్టమ్ సెమికండక్టర్ సొల్యూషన్స్ ను ఎంఐసి ప్రొడక్ట్ రోడ్‌మ్యాప్ కు అనుగుణంగా అభివృద్ధి చేయనున్నాయి. కో-డెవలప్ చేయబడిన సిలికాన్ ఉపయోగించడం ద్వారా ఎంఐసి ఉత్పత్తి విభిన్నత, సిస్టమ్ పనితీరు, ఇంధన సామర్థ్యం, మరియు దీర్ఘకాల సరఫరా స్థిరత్వాన్ని పెంచే లక్ష్యంతో ఉంది. 1988 నుండి ఎల్ఈడి వీడియో డిస్ప్లేలు, హై-ఎండ్ ఎలక్ట్రానిక్ మరియు టెలికాం సామగ్రి, టెలికాం సాఫ్ట్‌వేర్ అభివృద్ధి రంగంలో ఎంఐసి గ్లోబల్ లీడర్. ఇండోర్, అవుట్‌డోర్, మొబైల్ ఎల్ఈడి వీడియో డిస్ప్లేలు క్రీడా స్టేడియాలు, ట్రాన్స్‌పోర్ట్ హబ్‌లు, డిజిటల్ థియేటర్స్, థీమ్ పార్క్స్, ప్రకటనలు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ డిస్ప్లేలకు వినియోగంలో ఉన్నాయి. హైదరాబాద్ కేంద్రంగా ఎంఐసి భారత్ లో విస్తృత మార్కెటింగ్, సేల్స్, సర్వీస్ నెట్‌వర్క్ కలిగి ఉంది, అంతర్జాతీయ మార్కెట్లలో కూడా విస్తరణ కొనసాగిస్తోంది.



"అభ్యాసమే మనిషిని సంపూర్ణంగా చేస్తుంది."
అరిస్టాటిల్



"నమ్మకం లేకుండా గొప్ప పనులు జరగవు."
హెన్రీ ఫోర్డ్



"ప్రపంచాన్ని చూసే విధానం మనల్ని మార్చుతుంది."
ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

# ముమ్మరంగా బీహార్ తొలి విడత పోలింగ్

● సాయంత్రం 5గంటల వరకు 60.13శాతం పోలింగ్ ● ఓటు వేసిన జేడీయూ అధినేత, సీఎం నీతీశ్ కుమార్, విపక్ష సీఎం అభ్యర్థి, ఆర్జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ ● 14న కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందని తేజస్వీ ధీమా ● ఇద్దరు కొడుకులకు నా ఆశీర్వాదాలు ఉంటాయన్న రబ్రీ దేవి ● మోడీ , నీతీశ్ టీమే గెలుస్తుందంటూ సంజయ్ ఝా వ్యాఖ్యలు




పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్లో జేడీయూ అధినేత, సీఎం నీతీశ్ కుమార్, విపక్ష సీఎం అభ్యర్థి, ఆర్జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ సహా పలు పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు ఓట్లు వేశారు. తన సొంత జిల్లా బఖ్తియార్పుర్లోని మంజు సిన్హా ప్రాజెక్ట్ గర్ల్స్ హైస్కూల్లో ఉదయం 10:05 గంటలకు ముఖ్యమంత్రి నీతీశ్ ఓటు వేశారు. అనంతరం తన పూర్వీకుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడి నుంచి పట్నాకు తిరిగి వెళ్లారు. ఓటు వేయడం అనేది హక్కు మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్యంలోని పౌరుడి బాధ్యత కూడా అని పేర్కొంటూ సీఎం నీతీశ్ ట్వీట్ చేశారు.పట్నా వెటర్నరీ కళాశాలలోని పోలింగ్ బూత్లో విపక్ష సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, లాలూ సతీమణి రబ్రీ దేవి, రోహిణి ఆచార్య, మీసా భారతి, తేజస్వి యాదవ్ సతీమణి రాజశ్రీ ఓట్లు వేశారు. ఈ సందర్భంగా తేజస్వి యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, ఈనెల 14న మహా కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. లాలూ ప్రసాద్ కుమార్తె రోహిణి ఆచార్య తన తండ్రి పక్కనే నిలబడి, ఆయన నీడలా వ్యవహరించారు. ఓటింగ్ తర్వాత మీడియాతో మాట్లాడకుండానే లాలూ ప్రసాద్ యాదవ్ వెళ్లిపోయారు. విపక్ష సీఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ భార్య రాజశ్రీ యాదవ్ తొలిసారిగా బిహార్లో ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో ఏమీ మాట్లాడలేదు."ఇద్దరు కుమారుల(తేజస్వీ, తేజ్ ప్రతాప్)కు నా ఆశీర్వాదాలు ఉంటాయి. తేజ్ ప్రతాప్ యాదవ్ సొంతంగా పోటీ చేస్తున్నాడు. నేను వాళ్లిద్దరి అమ్మను. ఇద్దరికీ మంచే జరగాలని కోరుకుంటాను. నా కొడుకులు ఇద్దరు కూడా విజయం సాధించాలి. మహిళలు సహా ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల నుంచి బయటకు వచ్చి ఓటు వేయాలని నేను కోరుతున్నాను. ఓటుహక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలి. ఈ సారి మార్పు వస్తుంది. ప్రజలు మార్పు తెస్తారు" అని లాలూ ప్రసాద్ యాదవ్ సతీమణి రబ్రీ దేవి అన్నారు.

**తల్లిదండ్రుల దీవెనలకు ప్రత్యేక స్థానం ఉంటుంది :** తేజ్ ప్రతాప్ తల్లి రబ్రీ దేవి వ్యాఖ్యలపై జనశక్తి జనతాదళ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు తేజ్ ప్రతాప్ యాదవ్ స్పందించారు. తనకు తల్లిదండ్రుల ఆశీర్వాదాలు సదా ఉంటాయన్నారు. తల్లిదండ్రుల దీవెనలకు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. ప్రజల దీవెనలకు సైతం ప్రత్యేకమైన స్థానం ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. బిహార్ ప్రజలంతా తప్పకుండా ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఓటూ ముఖ్యమైందే అని తెలిపారు.

**ఇది సీఎం నీతీశ్కు చివరి ఎన్నిక :** ముకేశ్ సహానీ, విపక్ష డిప్యూటీ సీఎం అభ్యర్థి "ఇది సీఎం నీతీశ్కు చివరి ఎన్నిక. అందుకే ఆయన ఇష్టం వచ్చినన్ని హామీలను ఇచ్చుకోవచ్చు. కానీ మా విపక్ష కూటమికి ఒక విజన్ ఉంది. మేం ప్రజలకు సేవ చేయాలని అనుకుంటున్నాం. అందుకే మేం చాలా బాధ్యతాయుతంగా హామీలు ఇచ్చాం" అని విపక్ష మహా కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి, వీఐపీ పార్టీ అధినేత ముకేశ్ సహానీ తెలిపారు. ఆయన తన కుటుంబంతో కలిసి గౌర బౌరంలో ఓటు వేశారు.

**ధరించిన మహిళలను చెక్ చేయడం తప్పేమీ కాదు:** కేంద్రమంత్రి గిరిరాజ్ "పోలింగ్ బూత్లలో బురా? ధరించిన మహిళలను చెక్ చేయడం తప్పేమీ కాదు. దానివల్ల ఓట్లచోరీ ఆగుతుంది. ఇది మతపరమైన వివక్ష కాదు. మనమేం పాకిస్థాన్లో లేం. కనీసం బిహార్లో తేజస్వి యాదవ్ ప్రభుత్వం కూడా లేదు. ఇక్కడ షరియా చట్టమేదీ అమలు కావడం లేదు" అని లఖీసరాయ్లో ఓటు వేసిన అనంతరం కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ వ్యాఖ్యానించారు.

**డెవలప్మెంట్కే ప్రజలు ఓట్లు వేయాలి :** డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి "సీఎం నీతీశ్ ఆరంభించిన బిహార్ వికాసం ఆగకూడదు. అది కొనసాగాలి. ఇప్పుడు బిహార్ ఇలా ఉందంటే దానికి కారకుడు సీఎం నీతీశే. డెవలప్మెంట్కే ప్రజలు ఓట్లు వేయాలి" అని తారాపుర్లో ఓటు వేసిన అనంతరం డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి పేర్కొన్నారు.

ఐదుసార్లు గెలిచా– ఇంకోసారి కూడా గెలుస్తా : రాష్ట్ర మంత్రి సునీల్ కుమార్ రాష్ట్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి, బీజేపీ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ బిహార్ షరీఫ్లో కుటుంబంతో కలిసి ఓటు వేశారు. తాను ఇప్పటివరకు ఐదుసార్లు ఎన్నికల్లో గెలిచానని, ఈసారి కూడా అత్యధిక ఓట్లతో గెలుస్తానని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. తనకు కచ్చితంగా ప్రజల ఆశీస్సులు ఉంటాయన్నారు."బిహార్ ప్రజలకు ఇంతకంటే మంచి అవకాశం ఎప్పుడూ రాలేదు. పోలింగ్ కేంద్రాలకు ఓటు వేయడానికి వస్తున్న ఓటర్ల సంఖ్యను చూస్తుంటే, ప్రధాని నరేంద్రమోదీ, సీఎం నీతీశ్ల టీమ్ విజయవంతం అవుతుందని స్పష్టంగా తెలుస్తోంది" అని జేడీయూ రాజ్యసభ ఎంపీ సంజయ్ ఝా పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్, ఆయన సతీమణి మాయా శంకర్ కలిసి పట్నాలోని ఓ పోలింగ్ బూత్లో ఓటు వేశారు.లఖిసరాయ్ ఘటనపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం మరోవైపు లఖిసరాయ్ ఘటనపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిహార్ పోలింగ్ బూత్లలో బురా? ధరించిన మహిళలను చెక్ చేయడం తప్పేమీ కాదు. దానివల్ల ఓట్లచోరీ ఆగుతుంది. ఇది మతపరమైన వివక్ష కాదు. మనమేం పాకిస్థాన్లో లేం. కనీసం బిహార్లో తేజస్వి యాదవ్ ప్రభుత్వం కూడా లేదు. ఇక్కడ షరియా చట్టమేదీ అమలు కావడం లేదు" అని లఖీసరాయ్లో ఓటు వేసిన అనంతరం కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ వ్యాఖ్యానించారు.డెవలప్మెంట్కే ప్రజలు ఓట్లు వేయాలి : డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి "సీఎం నీతీశ్ ఆరంభించిన బిహార్ వికాసం ఆగకూడదు. అది కొనసాగాలి. ఇప్పుడు బిహార్ ఇలా ఉందంటే దానికి కారకుడు సీఎం నీతీశే. డెవలప్మెంట్కే ప్రజలు ఓట్లు వేయాలి" అని తారాపుర్లో ఓటు వేసిన అనంతరం డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి పేర్కొన్నారు.ఐదుసార్లు గెలిచా– ఇంకోసారి కూడా గెలుస్తా రాష్ట్ర మంత్రి సునీల్ కుమార్రాష్ట్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి, బీజేపీ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ బిహార్ షరీఫ్లో కుటుంబంతో కలిసి ఓటు వేశారు. తాను ఇప్పటివరకు ఐదుసార్లు ఎన్నికల్లో గెలిచానని, ఈసారి కూడా అత్యధిక ఓట్లతో గెలుస్తానని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. తనకు కచ్చితంగా ప్రజల ఆశీస్సులు ఉంటాయన్నారు."బిహార్ ప్రజలకు ఇంతకంటే మంచి అవకాశం ఎప్పుడూ రాలేదు. పోలింగ్ కేంద్రాలకు ఓటు వేయడానికి వస్తున్న ఓటర్ల సంఖ్యను చూస్తుంటే, ప్రధాని నరేంద్రమోదీ, సీఎం నీతీశ్ల టీమ్ విజయవంతం అవుతుందని స్పష్టంగా తెలుస్తోంది" అని జేడీయూ రాజ్యసభ ఎంపీ సంజయ్ ఝా పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్, ఆయన సతీమణి మాయా శంకర్ కలిసి పట్నాలోని ఓ పోలింగ్ బూత్లో ఓటు వేశారు.లఖిసరాయ్ ఘటనపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘంమరోవైపు లఖిసరాయ్ ఘటనపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిహార్ ఆదేశించింది. ఎవరూ కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవటానికి అనుమతించబోమని జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు. దానివల్ల ఓట్లచోరీ ఆగుతుంది. ఇది మతపరమైన వివక్ష కాదు. మనమేం పాకిస్థాన్లో లేం. కనీసం బిహార్లో తేజస్వి యాదవ్ ప్రభుత్వం కూడా లేదు. ఇక్కడ షరియా చట్టమేదీ అమలు కావడం లేదు" అని లఖీసరాయ్లో ఓటు వేసిన అనంతరం కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ వ్యాఖ్యానించారు. బాధ్యులపై కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆదేశించింది. ఎవరూ కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవటానికి అనుమతించబోమని జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు. బాధ్యులపై కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# జంగిల్ రాజ్ హయాంలో అభివృద్ధి శూన్యం

● జంగిల్ రాజ్' పార్టీలు వేరు, మోడీ వేరు ● చొరబాటుదారులపై ఆర్జేడీ, కాంగ్రెస్ మెతక వైఖరి
● ఇండియా కూటగమిపై ప్రధాని మోడీ ఫైర్ ● బీహార్‌లోని ఆరారియా ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రధాని మోడీ

పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ వేళ విపక్ష ఆర్జేడీపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫైర్ అయ్యారు. 15 ఏళ్ల ఆర్జేడీ జంగిల్ రాజ్ వల్ల రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. గురువారం రోజు బిహార్లోని అరారియాలో ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రసంగిస్తూ నిల్ బటే సన్నాటా అనే పదాన్ని ప్రధాని ప్రయోగించారు. 'సున్నాను సున్నాతో భాగిస్తే ఏమీ మిగలదు' అని దానర్థం. జంగిల్ రాజ్ కాలంలో ఎన్ని ఎక్స్ప్రెస్ వేలు, వంతెనలు, స్పోర్ట్స్ కాంప్లెక్సు, టూరిస్ట్ సర్క్యూట్లు నిర్మించారు అంటే వచ్చే సమాధానం సున్నా అని మోదీ విమర్శించారు. 1990 నుంచి 2005 వరకు సాగిన జంగిల్ రాజ్ వల్ల యావత్ బిహార్ రాష్ట్రం నాశనమైందన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నామనే పేరుతో ఖజానాను ఆర్జేడీ లూటీ చేసిందని ఆరోపించారు.'15 ఏళ్ల జంగిల్ రాజ్లో కోసీ నదిపై ఎన్ని వంతెనలు కట్టారు ? సున్నా. కనీసం ఒక్కటి కూడా నిర్మించలేదు. అస్సలు రాష్ట్ర ప్రజలను పట్టించుకోలేదు. అప్పట్లో బిహార్ను పాలించిన జంగిల్ రాజ్ పార్టీలు తామే అంతిమ పాలకులం అని భావించేవి. కానీ నా దృష్టిలో ప్రజలే సుప్రీం. ఆనాడు రాష్ట్రాన్ని పాలించిన వాళ్లు తమను తాము 'మాయి–బాప్' అని చెప్పుకునేవారు. తమను తాము చక్రవర్తులు అనుకునేవారు. కానీ మోదీ విభిన్నం. నాకు ప్రజలే మాయి–బాప్. మీరే నా శక్తి. మీరే నా మార్గదర్శకులు. ప్రజల చేతిలోనే నా రిమోట్ కంట్రోల్ ఉంది. పెద్దసంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓట్లు వేస్తున్న ప్రజలకు నా అభినందనలు. అందరూ తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలి. మళ్లీ తప్పకుండా ఎన్డీఏ కూటమే గెలుస్తుంది. రాష్ట్ర ప్రజలంతా ఇదే అనుకుంటున్నారు. రాష్ట్ర ప్రజల స్వప్నాలను, లక్ష్యాలను సాకారం చేయడమే మోదీ పని. ఇది మోదీ గ్యారంటీ' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.'చొరబాటుదారులపై ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు మెతక వైఖరిని అవలంభిస్తాయి. కానీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం శ్రీరాముడు, ఛఠీ మయ్యాలను ఆ పార్టీలు ఇష్టపడవు. అయోధ్యతో పాటు నిశాద్ రాజ్, మాతా శబరి, మహర్షి వాల్మీకీల పుణ్య క్షేత్రాలను దర్శించేందుకు విపక్ష నేతలు రెడీగా లేరు. వాళ్లకు దళితులు, బీసీలు అంటే ద్వేషం. ఆర్జేడీ, కాంగ్రెస్లకు అధికారం వస్తే, వాళ్లు చొరబాటుదారులకు వెనుక తలుపు నుంచి ఎంట్రీ కల్పిస్తారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఇదంతా చేస్తారు. కానీ దీని ప్రతికూల ప్రభావం దేశ ప్రజలపై పడుతుంది. భారత పౌరులకు చెందాల్సిన ప్రతీ దానిలో చొరబాటుదారులు వాటాను అడుగుతారు. ఛఠీ మయ్యాపై ప్రజలకు ఉండే భక్తిని ఒక నాటకంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈ ఎన్నికల ఫలితాల ద్వారా బిహార్లోని విపక్ష కూటమిలో ఉన్న పార్టీలు ఒకరి తలలను మరొకరు పగలగొట్టుకుంటాయి. ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఘర్షణ పతాక స్థాయికి చేరింది. ఇప్పుడు వాళ్ల డిప్యూటీ సీఎం అభ్యర్థి కూడా జంగిల్ రాజ్కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు' అని ప్రధాని మోదీ చెప్పారు.



# ఫిలిప్పీన్స్‌లో ఎమర్జెన్సీ

● తుపాను బీభత్సానికి 114 మంది మృతి, 127మంది గల్లంతు
● వరదల్లో కొట్టుకుపోయిన 127 మంది ● అత్యవసర పరిస్థితిని ప్రకటించిన ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు




ఫిలిప్పీన్స్ ఫిలిప్పీన్స్లో కల్మేగీ తుపాను బీభత్సం ఇంకా కొనసాగుతోంది. తుపాను కారణంగా సెంట్రల్ ప్రావిన్స్లో దాదాపు 114మంది మృతిచెందగా, 127 మంది వరదల్లో గల్లంతైనట్లు పిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ తెలిపారు. విపత్తుదళ అధికారులతో జరిగిన సమావేశంలో మార్కోస్ తుపాను పరిణామాల గురించి ప్రధానంగా చర్చించారు. అనంతరం దేశంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు ప్రకటించారు. తుపాను వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు విపత్తు ప్రతిస్పందన అధికారులతో సమావేశమైన తర్వాత ఈ నిర్ణయాన్ని అధ్యక్షుడు వెల్లడించారు. అత్యవసర నిధులను వేగంగా పంపిణీ చేయడానికి, ఆహార నిల్వలు, అధిక ధరలను నిరోధించడానికి ఇది వీలు కల్పిస్తుందని అధికారిక వర్గాలు తెలిపాయి. సెంట్రల్ ఫిలిప్పీన్స్లో కల్మేగీ తుపాను దాటికి భారీ వరద పోటెత్తిందని, పలువురు ఇళ్లలోనే చిక్కుకోగా, డజన్లకొద్దీ కార్లు కొట్టుకుపోయాయని అధికారులు తెలిపారు. ఇళ్లలోకి వరద చేరడంతో సహాయం కోసం ప్రజలు ఇళ్ల పైకప్పులు ఎక్కినట్లు తెలిపారు. సహాయక చర్యలు చేపట్టడానికి వెళ్లిన వైమానిక దళ హెలికాప్టర్ అగుసాన్ డెల్సర్ ప్రావిన్సులో మంగళవారం కూలిపోయింది. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. తపాను ప్రభావంతో వందల సంఖ్యలో ప్రజలు రక్షించండంటూ తమకు ఫోన్ చేసినట్లు రెడ్క్రాస్ ప్రతినిధులు వెల్లడించారు. తుపాను నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యగా 4 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. అలాగే దీవుల మధ్య నడిచే నౌకలు, చేపల పట్టేందుకు వెళ్లేవారిని నిలిపివేశారు.

**కోలుకునేలోపే మరో దెబ్బ!**

కల్మేగి తుపాను శుక్రవారం ఉదయానికి వియత్నాం తీరాన్ని చేరుకుంటుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. థాయ్లాండ్ వాతావరణ విభాగం ఉత్తర, తూర్పు, మధ్య ప్రాంతాల్లో తీవ్ర వర్షాల హెచ్చరిక జారీ చేసింది. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు సంభవించే అవకాశం ఉందని సూచనలు జారీ చేసింది. వియత్నాం అధికార యంత్రాంగం ముందస్తు చర్యల్లో నిమగ్నమయ్యాయి.ఇదిలా ఉండగా సెప్టెంబర్ 30న ఫిలిప్పీన్స్లో 6.9 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ విపత్తులో 72 మంది ప్రాణాలు కోల్పోగా, 147 మంది గాయపడ్డారు. అనేక ఇళ్లు, బహుళ అంతస్తుల, భవనాలు ధ్వంసమయ్యాయి. ఈ భూకంపం ధాటికి దాన్బంటాయన్ సమీపంలో ఉన్న చారిత్రక రోమన్ కాథలిక్ చర్చి తీవ్రంగా దెబ్బతినట్లు అధికారులు పేర్కొన్నారు. భూకంపం నుంచి కోలుకునేలోపే తుపాను రూపంలో మరో విపత్తు ఫిలిప్పీన్స్ను మరింత దెబ్బతీసింది.

**అత్యధికంగా సిబూలో 49 మంది మృతి!**

మంగళవారం భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు కారణంగా నదులు, కాలువలు ఉప్పొంగాయని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అత్యధికంగా సిబూలో 49 మంది వరదల్లో మునిగి చనిపోయారని, మరికొందరు కొండచరియలు విరిగిపడి శిథిలాల కింద చిక్కుకుని ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో 13 మంది వరకు అదృశ్యమైనట్లు పేర్కొన్నారు. తుపాను కోసం ముందస్తుగా చర్యలన్నీ తీసుకున్నామని సిబూ గవర్నర్ బారిక్వాట్రో తెలిపారు.




# ఓటర్ల జాబితాలో ఉన్నది నేను కాదు

● భారత రాజకీయాలతో నాకు పనిలేదు ● రాహుల్ గాంధీ ఆరోపణలపై స్పందించిన బ్రెజీలియన్ మోడల్
● భారత్‌లో ఓటు లేదని లారిస్సా స్పష్టీకరణ ● ప్రస్తుతం మోడలింగ్ చేయడం లేదని క్లారిటీ
●రాహుల్ వ్యాఖ్యలతో 'ఇన్స్టా' ఫాలోవర్లు పెరిగారని వెల్లడి

న్యూఢిల్లీ హరియాణా ఓటర్ల జాబితాలో ఒక బ్రెజీలియన్ మోడల్ ఫొటోతో 22 ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు కీలక మలుపు తీసుకున్నాయి. ఆశ్చర్యకరంగా ఈ అంశంపై ఆ బ్రెజీలియన్ మోడల్ లారిస్సా స్పందించారు. భారత్లోని ఓటర్ల జాబితాలో ఉన్న తన ఫొటో చాలా పాతదని, తాను మోడలింగ్ కెరీర్ను ఆరంభించిన తొలినాళ్ల నాటి ఫొటోను అక్కడ వినియోగించారని తెలిపారు. ప్రస్తుతం తాను మోడలింగ్ చేయడం లేదని లారిస్సా స్పష్టం చేశారు.డిజిటల్ ఇన్ఫ్లుయెన్సర్గా, హెయిర్ డ్రెస్సర్గా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. భారత రాజకీయాలతో తనకేం పని లేదని ఆమె తేల్చి చెప్పారు. ఒక స్టాక్ ఇమేజ్ వేదిక నుంచి తన ఫొటోను కొని, తన అనుమతి తీసుకోకుండానే వినియోగించారని లారిస్సా ఆరోపించారు. భారత్లోని ఓటర్ల జాబితాలో ఉన్నది తాను కానే కాదని, అక్కడికి తాను ఒక్కసారి కూడా వెళ్లలేదని పేర్కొన్నారు. ఈ మేరకు సందేశంతో ఆమె ఒక వీడియోను విడుదల చేశారు. భారత ప్రజలంటే తనకు ఇష్టమని వెల్లడించారు. 'ఇన్స్టాగ్రామ్లో నా ఫాలోవర్లు పెరిగారు' : "భారత్లోని ఓటర్ల జాబితాలో నా ఫొటో ఉందని రాహుల్ గాంధీ ప్రకటించిన తర్వాత, ఇన్స్టాగ్రామ్ ఖాతాకు మెసేజ్లు, కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. ప్రత్యేకించి భారతీయులు పెద్దసంఖ్యలో మెసేజ్లు చేస్తున్నారు. చాలామంది నా జాతీయతకు సంబంధించిన సమాచారాన్ని అడుగుతున్నారు. నా ఇన్స్టాగ్రామ్ ఖాతాలోకి భారతీయులకు స్వాగతం. ఇప్పుడు నా ఫాలోవర్ల సంఖ్య బాగా పెరిగింది. భారత్లో ఓటు ఉందా అని చాలామంది నన్ను అడుగుతున్నారు. అక్కడ ఓటర్ల జాబితాలో ఉన్నది నేను కాదు. నా ఫొటోను మాత్రమే అక్కడ వాడుకున్నారు" అని లారిస్సా స్పష్టం చేశారు.

**భారతీయులకు రుణపడి ఉంటా!**

"ఇన్స్టాగ్రామ్లో నా స్టోరీస్ను చూస్తున్న, షేర్ చేస్తున్న భారతీయులకు ధన్యవాదాలు. నా ఇన్స్టా స్టోరీల ట్రాన్స్లేషన్ వర్షన్లను భారతీయులు వింటున్నారు. నాకు భారతీయుల భాష తెలియదు. అయినప్పటికీ నన్ను ప్రోత్సహిస్తున్నందుకు వారికి మనసారా రుణపడి ఉంటాను. నేను మెక్సికన్ పౌరురాలిలా కనిపిస్తానని అనుకునే దాన్ని. కానీ అకస్మాత్తుగా భారత్లో నాకు ఓటు ఉందనే తప్పుడు ప్రచారం జరిగింది" అని లారిస్సా పేర్కొన్నారు.

**భారతీయ జర్నలిస్టులు నన్ను సంప్రదించారు!**

"భారత్లో ఓటు అంశంపై నా వివరణ తీసుకునేందుకు చాలామంది భారతీయ జర్నలిస్టులు ట్రై చేశారు. ఒకప్పుడు నేను మోడల్ను. ఇప్పుడు ఆ పని చేయడం లేదని వారికి చెప్పాను. భారత్లో నా పాపులారిటీని పెంచుకునేందుకు కొన్ని భారతీయ భాషా పదాలను నేర్చుకోవాలని అనుకుంటున్నాను. 'నమస్తే' అనే పదం ఒక్కటే నాకు తెలుసు. ఇంకొన్ని పదాలు నేర్చుకోవాలి. త్వరలోనే మరిన్ని భారతీయ భాషా పదాలతో ఇంకో వీడియోను రిలీజ్ చేస్తా. భారత్లో ఫేమస్ అవుతా" అని లారిస్సా చెప్పారు.

**అసలేం జరిగింది– రాహుల్ గాంధీ ఏమని తెరోపించారు!**

హరియాణాలోని ఓటర్ల జాబితాలో లారిస్సా ఫొటోతో 22 ఓట్లు నమోదు కావడం వెనుక కేంద్రీకృత ప్లాన్ ఉందని బుధవారం రోజు రాహుల్ గాంధీ ఆరోపించారు. లారిస్సా ఫొటోను కలిగిన ఓటర్లకు సీమా, స్వీటీ, సరస్వతి అనే వివిధ పేర్లు పెట్టారని తెలిపారు. లారిస్సా ఫొటోతో ఓట్లు కలిగిన వాళ్లు రాయ్ అసెంబ్లీ స్థానంలోని 10 పోలింగ్ బూత్లలో 22 సార్లు ఓట్లు వేశారని తెలిపారు. ఈ మేరకు వివరాలతో కూడిన 'హెచ్–ఫైల్స్' తమ వద్ద ఉన్నాయని రాహుల్ చెప్పారు. హరియాణాలో 25.41 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారని చెప్పారు. వీరిలో 19.26 లక్షల మందికి ఒకటికి మించి ఓట్లు ఉండగా, 93వేల మందికి తప్పుడు అడ్రస్లతో ఓట్లు, 5.21 లక్షల మంది డూప్లికేట్ ఓటర్లు ఉన్నారని వివరించారు.

## మిస్ యూనివర్స్ పోటీల్లో హైడ్రామా

అందాల తారలు వాకౌట్



థాయ్ థాయ్‌లాండ్‌లో జరుగుతోన్న 74వ మిస్ యూనివర్స్ పోటీల్లో హైడ్రామా చోటుచేసుకుంది . ఆతిథ్య దేశానికి చెందిన ఓ అధికారికి, మెక్సికో భామకు మధ్య చోటుచేసుకున్న వాగ్వాదం బహిరంగ క్షమాపణలకు దారితీసింది. వివాదం మొత్తం ఫేస్‌బుక్‌లో లైవ్‌స్ట్రీమ్ కావడంతో నెట్టింట్లో అదికాస్త వైరల్‌గా మారింది. ఇంతకీ ఏం జరిగిందంటే.మిస్ యూనివర్స్ పోటీల్లో భాగంగా మిస్ మెక్సికో ఫాతిమా బోష్ ఒక షూట్‌కు హాజరుకాలేదు మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ నేషనల్ డైరెక్టర్, మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవాత్ ఆమె గైర్హాజరుపై ప్రశ్నించారు. తెలివితక్కువ వ్యక్తి అనే అర్థం వచ్చేలా ఆమెను నిందించారు. దాంతో ఆమె మాట్లాడుతూ.. "మీరు మమ్మల్ని గౌరవించినట్లే మేము మిమ్మల్ని గౌరవిస్తాం. ఇక్కడ నేను నా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. నా దేశ సంస్థతో మీకు ఏదైనా సమస్య ఉంటే అందులోకి నన్ను లాగకండి" అని తీవ్రంగా స్పందించారు. "తొలుత నా మాట విని, తర్వాత వాదించండి" అంటూ నవాత్ బదులిచ్చారు. ఈ మాటలు ఇద్దరి మధ్య వాగ్వాదానికి దారితీశాయి. దాంతో ఫాతిమాతో పాటు మరికొన్ని దేశాలకు చెందిన పోటీదారులు వేదిక నుంచి వాకౌట్ చేశారు. తర్వాత ఆమె బయటకు వచ్చి తన అసహనాన్ని వెళ్లగక్కారు. ఈ వ్యవహారం ఫేస్‌బుక్‌లో లైవ్ స్ట్రీమింగ్ అయింది. దీంతో నవాత్‌పై విమర్శలు వ్యక్తమవడంతో ఆ డైరెక్టర్ క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది. దీనిపై మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ కూడా స్పందించింది. ఈ ఘటనను ఖండిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. జైపూర్ వేదికగా ఆగస్టు 18న జరిగిన 'మిస్ యూనివర్స్ ఇండియా 2025' పోటీల్లో మణిక విశ్వకర్మ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆమె ఈ యూనివర్స్ పోటీల్లో పాల్గొంటున్నారు. గత ఏడాది విశ్వసుందరి కిరీటాన్ని డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా కెజార్ హెల్విగ్ గెలుపొందారు.

## ఆసియాలో హ్యాపీయెస్ట్ సిటీగా ముంబై

ముంబైలో సంతోషంగా ఉన్న 94 శాతం మంది ప్రజలు



న్యూఢిల్లీ : ఆసియాలో "అత్యంత సంతోషకరమైన నగరం"గా భారతీయ నగరం నిలిచింది. టైమ్ అవుట్ నిర్వహించిన కొత్త సర్వే ప్రకారం, ముంబై 2025గానూ ఈ టైటిల్ను గెలుచుకుంది. పట్టణవాసులు తమ పరిసరాలు, జీవనశైలి, సమాజాల గురించి ఎలా భావిస్తున్నారో అంచనా వేయడానికి ప్రధాన నగరాల్లో 18,000 మందికి పైగా నివాసితులను వార్షిక సర్వే చేసింది. కల్చర్, ఆహారం, నైట్ లైఫ్, జీవన నాణ్యతతో సహా అనేక అంశాల ఆధారంగా సర్వేలో పాల్గొన్న వారు తమ నగరాలకు రేటింగ్ ఇచ్చారు.ముంబైలోని నివాసితులు 94 శాతం మంది తమ నగరం తమకు ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. 89 శాతం తాము ఇంతకుముందు నివసించిన ప్రాంతం కన్నా ముంబై సంతోషంగా ఉందని వెల్లడించారు. 88 శాతం మంది నగరంలో ప్రజలు సంతోషంగా ఉన్నట్లు భావిస్తున్నారు. 87 శాతం మంది ఇటీవల కాలంలో నగరంలో ఆనందం పెరిగిందని చెప్పారు. ముంబైలో అభివృద్ధి చెందిన ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీ, కెరీర్ అవకాశాలు, ఉత్సాహభరితమైన స్ట్రీట్ ఫుడ్ కల్చర్ నగరాన్ని ఈ టైటిల్ రేసులో ముందుంచింది.

**టైమ్ అవుట్ ప్రకారం 2025కి తేసియాలోని టాప్ 10 సంతోషకరమైన నగరాలు:**

1. ముంబై, భారతదేశం,2. బీజింగ్, చైనా,3. షాంఘై, చైనా,4. చియాంగ్ మై, థాయిలాండ్,5. హనోయ్, వియత్నాం,6. జకార్తా, ఇండోనేషియా,7. హాంకాంగ్
8. బ్యాంకాక్, థాయిలాండ్,9. సింగపూర్,10. సియోల్, దక్షిణ కొరియా

అనూహ్యంగా ఆసియాలో అతిపెద్ద నగరాలైన సియోల్, సింగపూర్, టోక్యోతో సహా అనేక సిటీలు ఈ జాబితాలో చోటు సంపాదించుకోకపోవడం గమనార్హం.

## బీహార్ డిప్యూటీ సీఎం కాన్వాయ్‌పై దాడి

● ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని బీజేపీ ఆరోపణ
● అధికారంలోకి వచ్చిన తర్వాత ఛాతిపై బుల్డోజర్ ఎక్కిస్తామని వార్నింగ్



పట్నా: బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి తొలి దశ పోలింగ్ గురువారం జరుగుతోంది. అయితే, రాష్ట్రంలోని లఖిసరై జిల్లాలో పోలింగ్ రోజున ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌పై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లతో, ఆవు పేడతో, చెప్పులతో దాడులు చేశారు. లఖిసరై నుంచి మూడు సార్లు ఎమ్మెల్యే అయిన సిన్హా, ఖోరియారి గ్రామాన్ని సందర్శించకుండా అడ్డుకునేందుకు ఆర్జేడీ మద్దతుదారులే ఈ దాడికి పాల్పడినట్లు బీజేపీ ఆరోపించింది. అనేక మంది సిన్హా కారును అడ్డుకుని "ముర్దాబాద్" అంటూ నినాదాలు చేశారు. గ్రామంలోకి ప్రవేశించకుడా ఆపేశారు."వీరంతా ఆర్జేడీ గుండాలు, ఎన్డీయే అధికారంలోకి వస్తుందని వారికి తెలుసు. అందుకే వారు గుండాయిజానికి పాల్పడుతున్నారు. వారు నా పోలింగ్ ఏజెంట్‌ను తిప్పిపంపారు. అతడిని ఓటు వేయనీయలేదు. జిల్లా పోలీసులు పిరికివారు. కేంద్ర బలగాలను మోహరించాలి." అని సిన్హా అన్నారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత, వారి ఛాతీలపై మేము బుల్డోజర్లు ఎక్కిస్తామని హెచ్చరించారు. కొన్ని బూతుల్లో బూత్ క్యాప్చరింగ్ జరిగిందని డిప్యూటీసీఎం ఆరోపించారు.

## న్యూయార్క్‌కు సాయం చేస్తాం

వాషింగ్టన్ : న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో జొహ్రాన్ మమ్దానీ గెలిస్తే నగరానికి అందించే ఫెడరల్ నిధులను తగ్గిస్తానని గతంలో హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫలితాల తర్వాత కొంతమేర వెనక్కి తగ్గారు.మమ్దానీ గెలిస్తే న్యూయార్క్ సిటీకి ఫెడరల్ ఫండింగ్ తగ్గించే అవకాశముందని ఎన్నికల ముందు ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే, మమ్దానీ విజయం అనంతరం మయామిలో జరిగిన అమెరికా బిజినెస్ ఫోరమ్లో మాట్లాడిన ట్రంప్ న్యూయార్క్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇందుకోసం వారికి తాను కొంతైనా సాయం చేస్తానని ప్రకటించారు.అలాగే, జొహ్రాన్ మమ్దానీ, డెమోక్రాట్లపై మాత్రం ట్రంప్ తన విమర్శలను కొనసాగించారు.



"గడియారాన్ని చూడకండి.అది చేసేది చేయండి. ముందుకు సాగండి."
- సామ్ లెవెన్సన్



"వెయ్యి మైళ్ల ప్రయాణం ఒకే అడుగుతో ప్రారంభమవుతుంది."
- లావో ట్జు



"మన వెనుక ఉన్నది మరియు మన ముందు ఉన్నది మనలో ఉన్నదానితో పోలిస్తే చాలా చిన్న విషయాలు."
- రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

# ఎంపీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లు బీజేపీకి వస్తాయా?

● బీఆర్ఎస్ గెలుపుకు పరోక్షంగా సహరిస్తున్నారని ప్రజల ఆరోపణ ● హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా యూసుఫ్‌గూడలో ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రకాష్ భాకర్.. ఈ సందర్భగా ఆయన మీడియాతో మాట్లాడారు. మా అభ్యర్థి యువకుడు, స్థానికుడు, ఉత్సాహవంతుడు అని పేర్కొన్న ఆయన, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి మరింత అవకాశం ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్నప్పటికీ అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేసినవారిని ప్రజలు తిరస్కరించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన అనేక సంక్షేమ పథకాల వల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూలంగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి సాధించినట్లే, జూబ్లీహిల్స్ ప్రజలు కూడా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో పెన్షన్లు ఇవ్వడమే అభివృద్ధి కాదని, నిజమైన అభివృద్ధి అంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా మార్పులు తీసుకురావడమేనని మంత్రి పొన్నం ప్రభావకర్ స్పష్టం చేశారు. తాము కేవలం రెండు నెలల్లోనే 2,500 కోట్ల రూపాయల విలువైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ పనులు పూర్తి చేశామని తెలిపారు. దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి పెద్దగా అభివృద్ధి చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సమస్యలను సమర్థంగా ప్రస్తావించలేక పోయారని విమర్శించారు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్‌కు సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ గూఢ ఒప్పందం చేసుకున్నాయనే ఆరోపణలు చేస్తూ.. "పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కిషన్ రెడ్డికి సహకరించింది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్‌కు తాకట్టు పెట్టారు," అని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి కిషన్‌కి మరోసారి సవాల్ విసిరారు మంత్రి పొన్నం ప్రభాకర్.."పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కిషన్ రెడ్డికి సహకరించింది.. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్ కు తాకట్టు పెట్టాడు.. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తరఫున పోటీ చేసిన అభ్యర్థికి 25వేల ఓట్లు.. ఇప్పుడు కూడా ఈ ఉప ఎన్నికలో 25 వేలకు ఒక్క ఓటు తగ్గకుండా తీసుకువస్తే మీరేం చెబితే దానికి నేను సిద్ధం.. 25 వేల ఓట్లు బిజెపి అభ్యర్థికి రాకపోతే నేనేం చెప్తే దానికి కిషన్ రెడ్డి సిద్ధమా.. ఈ ఉప ఎన్నికలో పదివేలలోపే బీజేపీకి ఓట్లు వస్తాయని నేను చెబుతున్నాను. మీ ప్రచారం సరళి చూసిన ప్రజలు మీ సొంత ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా బీఆర్ఎస్ కి మీరు లొంగిపోయారని అంటున్నారు.. బీజేపీ, బీఆర్ఎస్ లో మీ ఓటు ఎటు వేసిన సరే అనే ప్రవర్తన కనిపిస్తుందని ప్రజలే అంటున్నారు.. మీరు కేంద్ర మంత్రిగా ఉన్నారు.. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారు.. ఈ శాసనసభ నియోజకవర్గంలో కూడా మీ పార్లమెంట్ పరిధిలోకే వస్తది.. మరి నా ఛాలెంజ్ కు కిషన్ రెడ్డి సిద్ధమా..?" అని సవాల్ విసిరారు.

# కరెంటోళ్ల ప్రజా బాట

### దక్షిణ డిస్కం సీఎండీ ముషారఫ్ ఫరూఖీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ తన పరిధిలోని నల్గొండ, మెదక్, మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉమ్మడి జిల్లాల్లో కరెంటోళ్ల ప్రజా బాట పేరిట వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రజా బాట కార్యక్రమం లో భాగంగా ప్రతి మంగళ, గురు మరియు శని వారాల్లో సీఎండీ నుండి ఆర్టిజన్ స్థాయి వరకు గల సిబ్బంది, అధికారులు నేరుగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ నెట్వర్క్ తనిఖీ లు చేస్తూ, వినియోగదారుల నుండి సలహాలు ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఈ కార్యక్రమాన్ని, నిన్న బుధవారం పరిగిలో రాష్ట్ర గౌరవ ఉప ముఖ్య మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు లాంఛన ప్రాయంగా సభాముఖంగా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ ఐఏఎస్ మాట్లాడుతూ, వారంలో మూడు రోజులు ు మంగళవారం, గురువారం మరియు శనివారం ఉదయం 8:00 గంటల నుండి 10:30 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సీఎండీ నుండి ఆర్టిజన్ స్థాయి వరకు సుమారు 9,500 మంది సిబ్బంది, అందులో డైరెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్లు , అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు , అసిస్టెంట్ ఇంజనీర్లు , లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్‌మెన్ తదితరులు పాల్గొని నెట్వర్క్ ను పరిశీలిస్తారని పేర్కొన్నారు. నేరుగా వినియోగదారులతో మాట్లాడి వారి నుండి సలహాలు సూచనలు స్వీకరిస్తారు. ప్రజా బాటలో నమోదయిన ఫిర్యాదులను, సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తారని సీఎండీ తెలిపారు.

# సింగరేణి కార్మిక కుటుంబాలకు శుభవార్త!

### 12న 473 మంది కారుణ్య అభ్యర్థుల నియామకం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సింగరేణి కార్మిక కుటుంబాలకు శుభవార్త లభించింది. ఐఎన్‌టియూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా సింగరేణిలో మెడికల్ పూర్తి చేసి ఇప్పటివరకు నియామక పత్రాలు పొందని దాదాపు 473 మంది కారుణ్య అభ్యర్థులు ఈ నెల 12వ తేదీన కొత్తగూడెం వేదికగా నియామక పత్రాలు అందుకోనున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా జరగనుంది. సింగరేణి కంపెనీలో వివిధ పరిపాలనా కారణాలతో ఎన్నో నెలలు గా పెండింగ్‌లో ఉన్న ఈ నియామక పత్రాల జారీ కోసం ఐఎన్‌టియూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ నిరంతరం యాజమాన్యం మరియు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఫలితంగా ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా సింగరేణి వ్యాప్తంగా 473 మంది కార్మిక కుటుంబాలు న్యాయం పొందనున్నాయి. ఐఎన్‌టియూసి నేతృత్వంలోని ఈ విజయం కార్మికుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబాటును మరోసారి నిరూపిస్తోందని జనక్ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి అభినందనలు తెలిపారు.

రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి : సీఎండీ ఎన్. బలరామ్

ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్ధ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని, ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు, వివిధ కార్పొరేట్ విభాగాల జనరల్ మేనేజర్లతో పాటు అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో విడివిడిగా సమావేశమై ఏరియాల వారీగా ఉత్పత్తి, రవాణా వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో సాధించాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యానికి గాను రోజుకు రెండు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలని ఆయన పిలుపునిచ్చారు, అలాగే రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాల్సి ఉంటుందని ఆదేశించారు. రక్షణ తో కూడిన ఉత్పత్తి కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని ఆదేశించారు.

సింగరేణి సంస్థ వివిధ వ్యాపార విస్తరణ చర్యలు తీసుకున్నప్పటికీ ప్రధాన వ్యాపారం బొగ్గు ఉత్పత్తి కనుక దీని మీద అందరూ శ్రద్ధ పెట్టాలన్నారు. మైనింగ్ తో పాటు పర్సనల్, రక్షణ, తదితర అధికారులు కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్ లో లేకుండా అన్ని పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తుండాలన్నారు. నిబంధనల ప్రకారం ఏ ఏ అధికారికి లేదా ఉద్యోగికి ఏ అవకాశాలు రావాలో అవి వారు పొందే విధంగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. సింగరేణి సంస్థను సంపూర్ణంగా ప్రమాదరహిత కంపెనీ గా రూపుదిద్దాలని నిర్ణయించుకున్నామని, కానీ గత ఏడాది దురదృష్టవశాత్తు మూడు మరణాలు సంభవించాయని, ఈ ఏడాది ఒక్క మరణం కూడా జరగకుండా ప్రమాదాలను నివారించడానికి అందరు అధికారులు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో తనిఖీలు పెంచాలని సూచించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయన సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో వచ్చే మార్చి కల్లా కనీసం ఆరు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని




ఆదేశించారు. అలాగే మిగిలిన కొత్త గనులకు ఇంకా సాధించవలసి ఉన్న అవసరంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ఏడాది మొత్తం నాలుగు గనులు ప్రారంభించుకోవాలన్నారు. ఇప్పటివరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాత్రమే ఏరియాల జనరల్ మేనేజర్లతో నెలవారి సమీక్ష కార్యాక్రమాలను నిర్వహించిన చైర్మన్ ఈసారి ప్రత్యక్షంగా అన్ని ఏరియాల జీఎంలను సమావేశానికి రప్పించి సంబంధిత డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జీఎంల సమక్షంలో సుదీర్ఘంగా, కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాల అవసరాలకు సంబంధించిన కొన్ని నిర్ణయాలు అప్పటికప్పుడే తీసుకున్నారు.

## చారిత్రక కట్టడాల వద్ద

## మెట్రో నిర్మాణ మ్యాప్‌ను సమర్పించండి హైకోర్టు ఆదేశం

### తదుపరి విచారణ ఈ నెల 18కి వాయిదా



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః పాతబస్తీలో మెట్రో నిర్మాణ విషయంలో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. మెట్రో నిర్మాణాల వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయని, పురావస్తు అనుమతి కూడా తీసుకోలేదని ఏపీడబ్ల్యూఎఫ్ పిటిషన్ దాఖలు చేసింది. చారిత్రక కట్టడాల సమీపంలో ఎలాంటి పనులు చేపట్టొద్దని నిబంధనలున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. ప్రభుత్వం తరఫున ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపించారు. పాతబస్తీ అభివృద్ధికి మెట్రో ఎంతో కీలకమని కోర్టుకు వివరించారు. మెట్రో రెండో దశ డిజైన్, నిర్మాణ పనుల గురించి ప్రధాన న్యాయమూర్తి ఏఏజీని ప్రశ్నించారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు రెండో దశ మెట్రో పనులు చేపట్టినట్లు ఏఏజీ వివరించారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడానికే పిటిషన్ దాఖలు చేశారన్నారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. నిర్మాణ పనులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని కోరింది. నిర్దేశిత చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది.

## మహిళా డీఎస్పీలు మరో తరానికి ఆదర్శం కావాలి

### డీజీపీ శివధర్‌రెడ్డి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవాలని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. గ్రూప్ -1 ద్వారా ఎంపికైన డీఎస్పీలకు హైదరాబాద్ పోలీస్ అకాడమీలో శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ హాజరయ్యారు. మొత్తం 112 మందికి శిక్షణ ప్రారంభిస్తున్నామని, ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద బ్యాచ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ కూడా పాల్గొన్నారు

# తెగించి కొట్లాడుడే



● బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే ● పార్టీల పరంగా వద్దు.. చట్టపరంగా ఇవ్వాలి
● ఓయూలో బీసీ విద్యార్థి దీక్షకు భారీ మద్దతు ● మద్దతు తెలిపిన బీసీ నేత, ఎంపీ కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 42% బీసీ రిజర్వేషన్ సాధనకై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో బీసీ విద్యార్థి జేఏసీ తలపెట్టిన దీక్షకు నూకల మధు యాదవ్ సభాధ్యక్షతన ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య,క్రాంతిధళ్ వ్యవస్థాపక అధ్యక్షులు పృథ్విరాజ్ యాదవ్,బిసి జేఏసీ కో చైర్మన్ గుజ్జ సత్యం,మాజి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు,బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ హాజరయ్యారు.వారు మాట్లాడుతూ కేంద్రం శీతాకాల పార్లమెంట్ సమావేశాలాలో 42% బిసి బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.బలమైన ప్రజా ఉద్యమాల ద్వార ప్రభుత్వాల మీద ఒత్తిడి పెంచి హక్కులను సాధించుకోవాలన్నారు.విద్యార్థులు ముందుండి కొట్లాడిని ఉద్యమాలు అన్ని ఫలించాయని...బిసి ఉద్యమానికి కూడా విద్యార్థులే బలమైన ఉద్యమ నిర్మానంగా ఎదగాలన్నారు.దీక్ష కార్యక్రమంలో,డా.జంపాల రాజేష్,ఎఐఓబిసిఎస్ఎ కిరణ్,జేఏసీ చైర్మేన్ కొమ్మనబోయిన సైదులు యాదవ్,రాష్ట్ర అధ్యక్షుడు చిరాల వంశి.వైస్ చైర్మేన్‌లు మామిడాల రవి,బారి అశోక్ కుమార్,అధికార ప్రతినిధి నూకల మధు యాదవ్ జనరల్ సెక్రెటరీ కోల రాజశేఖర్ ముదిరాజ్,డివైఎఫ్ఐ ఆర్ ఎల్ మూర్తి వెంకట్,సెక్రెటరీ సంతోష్,అశ్వణ్,శ్రీధర్,ఎఐఎస్ఎఫ్ ఉదయ్,ఎస్ఎఫ్ఐ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సవరణ చేయాల్సిందే

● బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలి ● బీసీ రిజర్వేషన్లను పెంచే బాధ్యత కాంగ్రెస్, బీజేపీలదే
● అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేసి ప్రధాని వద్దకు తీసుకెళ్లాలి ● వేల మందితో వచ్చేనెల మొదటి వారంలో పార్లమెంటును ముట్టడిస్తాం ● బీసీల మౌన దీక్షలో ఓబీసీ పార్లమెంటరీ కమిటీ మాజీ చైర్మన్ వి హనుమంతరావు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని ఓబీసీ పార్లమెంటరీ కమిటీ మాజీ చైర్మన్ వి.హన్మంతారావు డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ "బీసీ జేఏసీ" రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా గురువారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని అంబర్పేట్ ఆలీ కేఫ్ చౌరస్తాలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు కూర్చుని మౌన దీక్షను చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఓబీసీ పార్లమెంటరీ కమిటీ మాజీ చైర్మన్ వి హనుమంతరావు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సందర్భంగా స్థానిక సంస్థలు ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 9వ జీవో తీసుకురావడం జరిగిందని, కానీ కొంతమంది కోర్టుకుపోవడం కోర్టులో న్యాయపరంగా నిలవకపోవడం వల్ల బీసీ రిజర్వేషన్లకు శాశ్వతంగా బీసీలకు దక్కాలంటే రాజ్యాంగ సవరణ చేసి, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42% రాజకీయ రిజర్వేషన్లు కల్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ల కోసం అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంటును వేదికగా చేసుకొని కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని, ఈ దేశంలో మెజార్టీ ప్రజలైన బీసీలకు న్యాయం చేయాలని వారు కోరారు, ఈ సందర్భంగా బీసీ సంఘాల నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు ఢిల్లీ తీసుకెళ్లి ప్రధాని పై ఒత్తిడి తేవాలని వారు కోరారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీల రిజర్వేషన్లపై తాత్సారం చేయకూడదని ఒకవేళ ఇదే విధంగా నిర్లక్ష్యం వహిస్తే బీసీల డిమాండ్ పై చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని తీసుకుంటామని వచ్చే నెల మొదటి వారంలో పార్లమెంటు ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, జేఏసీ కోఆర్డినేటర్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మ, బీసీ కుల సంఘాల కోకన్వీనర్ శేఖర్ సగర, బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు కేపీ మురళీకృష్ణ, వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దిటి మల్లయ్య, సంక్షేమ



సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, ఎంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరస్వామి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగోపాల్, సదానందం, బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ అధ్యక్షులు మాదేశి రాజేందర్, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తారకేశ్వరి, సంధ్యారాణి విజయలక్ష్మి, ఇంద్రం రజక, పాలకూరి కిరణ్ గౌడ్, చింతకింది స్వామి గౌడ్, లక్ష గౌడ్, వెంకటేష్ గౌడ్, గోవింద్, రవి, సత్య గౌడ్, ఉదయనేత, తదితరులు పాల్గొన్నారు

## వైజీ కాన్ 2025 సమ్మిట్ నిర్వహించిన సికింద్రాబాద్ యశోద ఆస్పత్రి

### పాల్గొన్న ప్రముఖ వైద్య నిపుణులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గ్యాస్ట్రోఎంటరాలజీలో అంతర్జాతీయ సమ్మిట్ లో విజ్ఞానం, ఆవిష్కరణ సహకారం యొక్క పరిపూర్ణ సమ్మేళనాన్ని ప్రదర్శించారు. సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్యాస్ట్రోఎంటరాలజీ ,ఎండోస్కోపీలో 20 మంది ప్రముఖ అంతర్జాతీయ జాతీయ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజుల కార్యక్రమంలో ఈ ప్రతినిధులు థర్డ్ స్పేస్ ఎండోస్కోపీ, ఈఎస్‌డీ,పీఓఈఎం, ఈయూఎస్, బారియాట్రిక్స్, ఐబీడీ లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో పురోగతిని అన్వేషించారు. సెషన్ లో లైవ్ ప్రదర్శనల ద్వారా గ్యాస్ట్రోఎంటరాలజీ యొక్క వేగవంతమైన పరిణామాన్ని ప్రతిబింబింభించాయి. ముఖ్యంగా సాంప్రదాయ విధానాల నుండి ఖచ్చితత్వంతో నడిచే, కనిష్టంగా ఇన్వాసివ్ థెరపీల వరకు ఇందులో ప్రదర్శించారు. హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌లు ఈఎస్డీ , వంటి అధునాతన విధానాలలో అమూల్యమైన ఆచరణాత్మక శిక్షణను అందించాయి. నిపుణుల సలహాదారులచే మార్గనిర్దేశం చేయబడిన నిజ -సమయ అభ్యాసాన్ని అందించాయి. కాగా ఈవెంట్ యొక్క ముఖ్యాంశాన్ని డాక్టర్. పీటర్ విల్‌మాన్‌చే ఈ మేరకు వైజీ కాన్ 2025 లో ప్రసంగించారు. ఇంటర్వెన్షనల్ ఈయూఎస్ యొక్క విశేషమైన పరిణామాన్ని వివరించారు. వైద్యులను వైద్యపరమైన జ్ఞానంతో సాంకేతిక పురోగతిని స్వీకరించడానికి ఈ కార్యక్రమం ప్రేరేపించింది. ఈ సదస్సు ముగింపు సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ జి.ఆర్. మాట్లాడుతూ వైజీ కాన్ 2025ను అద్భుతంగా విజయవంతం చేసినందుకు శ్రీనివాసరావు అధ్యాపకులు, ప్రతినిధులు భాగస్వాములందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమ్మిట్ గ్యాస్ట్రోఎంటరాలజీలో డ్రైవింగ్ ఎక్సలెన్స్ గురించి యశోద హాస్పిటల్స్ దృష్టిని పునరుద్ఘాటించిందన్నారు. ముఖ్యంగా ఇందులో ఆవిష్కరణలు మెరుగైన సంరక్షణ మరియు ప్రకాశవంతమైన భవిష్యత్తులకు దారితీశాయన్నారు.

# జూబ్లీహిల్స్‌లో సెటిలర్స్ కాంగ్రెస్‌కు ఓటు వేయాలి

● కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలి ● ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు
● కాంగ్రెస్ వచ్చాకే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి ● టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
● ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్, అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా గురువారం హైదరాబాద్ లోని గార్డెన్ లో ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ వాసుల ఆత్మీయ సమావేశానికి హాజరైన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు జిల్లా ప్రధానంగా కొల్లాపూర్ నియోజక వర్గానికి చెందినవారు హైదరాబాదులో ని జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో ఓటు ఉన్నవారు తప్పనిసరిగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు, 23 వేల కోట్ల తో రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల సంఖ్య నిర్మాణానికి శ్రీకారం చుట్టడం, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా పేదలకు అందించడం, పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న



రేషన్ కార్డులను అర్హులైన వారందరికీ ఇవ్వడం జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని రెట్టింపు చేయడం లాంటి సంక్షేమ పథకాలు ప్రజలకు అమలు చేస్తుందని దీని మూలంగా కోట్లాదిమంది ప్రజలు లబ్ధి పొందుతున్నారన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ లు పాల్గొని కొల్లాపూర్ ప్రాంత వాసులు హైదరాబాద్ కు వలస వచ్చి జూబ్లీహిల్స్ లో ఓటు ఉన్న వారిని అందరిని కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సూచించారు.

## తెలంగాణ ప్రభుత్వము

రెవిన్యూ(భూ సేకరణ) శాఖ
జిల్లా కలెక్టర్, జనగాం వారి రూఢీ ప్రకటన
ఫారం - VII
(చట్టం-30/2013 లోని సెక్షన్ 19 (1)లోని సబ్ రూల్(1) రూల్ (19) ప్రకారం
జిల్లా కలెక్టర్ జనగాం ఫైల్ నెం. జి3/510/2025 తేది:18-10-2025
గెజిట్ నెం. జనగాం/యల్ఏ/38/2025 తేది:24-10-2025
రాజస్వ మండల అధికారి ఫైల్ నెం. సి/816/2025 తేది:08-09-2025

తెలంగాణా రాష్ట్రం ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, జనగాం ఆదేశానుసారం జనగాం జిల్లాలోని ఈ క్రింద చూపబడిన భూమి గ్రామములలో విస్తీర్ణం **ఎ. 11-28 1/4** గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్ధం అనగా, **జె. చొక్కారావు గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, 13ఎల్, 1ఎల్ ఆఫ్ 13ఎల్, మరియు 1ఆర్ ఆఫ్ 1ఎల్ ఆఫ్ 13ఎల్** అశ్వరావుపల్లి కుడి మెయిన్ కెనాల్ కాలువ కొరకు కాలువ **కి.మీ 0.000 నుండి 2.230** త్రవ్వకం నిమిత్తము ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునారావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 30/2013 ప్రకారం సేకరించుటకు నిర్ణయించినారు.
కావున ఈ ప్రాజెక్టు క్రింద జనగాం జిల్లాలోని ఈ క్రింద చూపబడిన భూమి యశ్వంతపూర్ గ్రామములో విస్తీర్ణం ఎ. 11-28 4 గుంటలు గల భూమిని సేకరించుటకు రూఢి ప్రకటన (Declaration) జారీ చేయనైనది .

**షెడ్యూలు**
13యల్ ఆప్ అశ్వరావుపల్లి కుడి మెయిన్ కెనాల్ కి.మీ 0.000 నుండి 2.230
గ్రామము: యశ్వంతపూర్ మండలం: జనగామ జిల్లా: జనగామ

| క్రమ సంఖ్య | సర్వే నెం | టైటిల్ రకం | భూమి రకం మెట్ట / తరి | భూ సేకరణ చేయు విస్తీర్ణం | పట్టాదారులు / అనుభవదారులు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 22 | పట్టా | మెట్ట | 1-33 | యఫ్.సి.ఐ ప్లాట్స్ (1-24)<br>ప్లాట్స్ (0-09) | |
| 2 | 23 | పట్టా | మెట్ట | 0-32 | ప్లాట్స్ (0-32) | |
| 3 | 20 | పట్టా | మెట్ట | 0-00 ½ | ప్లాట్స్ (0-00 ½) | |
| 4 | 19 | పట్టా | మెట్ట | 0-39 ½ | ప్లాట్స్ (0-31)<br>ప్లాట్స్ (0-08 ½) | |
| 5 | 18 | పట్టా | మెట్ట | 1-03 | ప్లాట్స్ (1-03) | |
| 6 | 17 | పట్టా | మెట్ట | 1-09 ½ | ప్లాట్స్ (1-09 ½) | |
| 7 | 87 | పట్టా | మెట్ట | 0-06 ½ | ప్లాట్స్ (0-06 ½) | |
| 8 | 88 | పట్టా | మెట్ట | 0-03 | ప్లాట్స్ (0-03) | |
| 9 | 168 | పట్టా | మెట్ట | 0-01 ½ | పేరు లేదు (0-01 ½) | |
| 10 | 166 | పట్టా | మెట్ట | 0-11 | ప్లాట్స్ (0-11) | |
| 11 | 165 | పట్టా | మెట్ట | 0-38 | ప్లాట్స్ (0-38) | |
| 12 | 164 | పట్టా | మెట్ట | 0-18 | ప్లాట్స్ (0-18) | |
| 13 | 118 | పట్టా | మెట్ట | 0-04 ½ | ప్లాట్స్ (0-04 ½) | |
| మొత్తం | | | | 8-00 | | |

వృక్షములు/నిర్మాణములు
గ్రామము: యశ్వంతపూర్ మండలం: జనగామ జిల్లా: జనగామ

| చెట్టు రకం | సంఖ్య | నిర్మాణ రకం | సంఖ్య | సర్వేనెంబరు | విస్తీర్ణం ఎ.గుం |
|---|---|---|---|---|---|
| ఏమి లేవు | | | | | |

1 యల్ ఆఫ్ 13యల్ అశ్వరావుపల్లి కుడి మెయిన్ కెనాల్ కి.మీ 0.000 నుండి 1.330
గ్రామము: యశ్వంతపూర్ మండలం: జనగామ జిల్లా: జనగామ

| క్రమ సంఖ్య | సర్వే నెం | టైటిల్ రకం | భూమి రకం మెట్ట / తరి | భూ సేకరణ చేయు విస్తీర్ణం | పట్టాదారులు / అనుభవదారులు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 87 | పట్టా | మెట్ట | 0-00 ½ | ప్లాట్స్ (0-00 ½) | |
| 2 | 88 | పట్టా | మెట్ట | 0-03 ¾ | ప్లాట్స్ (0-03 ¾) | |
| 3 | 85 | పట్టా | మెట్ట | 0-27 ¾ | ప్లాట్స్ (0-27 ¾) | |
| 4 | 84 | పట్టా | మెట్ట | 0-10 | ప్లాట్స్ (0-10) | |
| 5 | 94 | పట్టా | మెట్ట | 0-29 ¾ | ప్లాట్స్ (0-29 ¾) | |
| 6 | 95 | పట్టా | మెట్ట | 0-16 ¼ | ప్లాట్స్ (0-06 ½)<br>ప్లాట్స్ (0-00 ½)<br>యం.డి. రహమాన్ (0-08 ¾)<br>ప్లాట్స్ (0-00 ½) | |
| 7 | 96 | పట్టా | మెట్ట | 0-03 ¼ | ప్లాట్స్ (0-03 ¼) | |
| మొత్తం | | | | 2-11 ¼ | | |

వృక్షములు/నిర్మాణములు
గ్రామము: యశ్వంతపూర్ మండలం: జనగామ జిల్లా: జనగామ

| చెట్టు రకం | సంఖ్య | నిర్మాణ రకం | సంఖ్య | సర్వేనెంబరు | విస్తీర్ణం ఎ.గుం |
|---|---|---|---|---|---|
| ఏమి లేవు | | | | | |

1ఆర్ ఆఫ్ 1 యల్ ఆఫ్ 13యల్ అప్ అశ్వరావుపల్లి కుడి మెయిన్ కెనాల్ కి.మీ 0.000 నుండి 1.402
గ్రామము: యశ్వంతపూర్ మండలం: జనగామ జిల్లా: జనగామ

| క్రమ సంఖ్య | సర్వే నెం | టైటిల్ రకం | భూమి రకం మెట్ట / తరి | భూ సేకరణ చేయు విస్తీర్ణం | పట్టాదారులు / అనుభవదారులు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 85 | పట్టా | మెట్ట | 0-15 | ప్లాట్స్ (0-03 ½)<br>ప్లాట్స్ (0-02)<br>ప్లాట్స్ (0-03 ½)<br>ప్లాట్స్ (0-01)<br>ప్లాట్స్ (0-02 ½)<br>ప్లాట్స్ (0-00 ½)<br>ప్లాట్స్ (0-01)<br>ప్లాట్స్ (0-01) | |
| 2 | 94 | పట్టా | మెట్ట | 0-06 | ప్లాట్స్ (0-06) | |
| 3 | 93 | పట్టా | మెట్ట | 0-17 | ప్లాట్స్ (0-17) | |
| 4 | 116 | పట్టా | మెట్ట | 0-19 | పేరు లేదు (0-01)<br>పేరు లేదు (0-04 ½)<br>పేరు లేదు (0-04 ½)<br>పేరు లేదు (0-03 ½)<br>పేరు లేదు (0-05 ½) | |
| మొత్తం | | | | 1-17 | | |

వృక్షములు/నిర్మాణములు
గ్రామము: యశ్వంతపూర్ మండలం: జనగామ జిల్లా: జనగామ

| చెట్టు రకం | సంఖ్య | నిర్మాణ రకం | సంఖ్య | సర్వేనెంబరు | విస్తీర్ణం ఎ.గుం |
|---|---|---|---|---|---|
| ఏమి లేవు | | | | | |

| పూర్తి మొత్తం | 11.28 ¼ |
|---|---|

పై చట్టములో సెక్షన్ 15 అనుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్నయెడ సంబంధించిన వ్యక్తి / వ్యక్తులు భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, జనగాం భూసేకరణ, జె. చొక్కారావుగోదావరి ఎత్తిపోతల పథకం, జనగాం ప్రధాన కార్యస్థానం జనగాం వారి ఎదుట అభ్యంతరములు (30) రోజులలో లిఖిత పూర్వకముగా దాఖలు చేసుకోవచ్చును.
పై భూసేకరణలో పునరావాస కుటుంబములు లేవు. బొగ్గు, గనులు, ఇనుప ఖనిజ, సున్నపురాయి లేక ఇతర ఖనిజ సంపదకలిగిన భూమిని లేదా కొంత భాగముగల భూమి త్రవ్వబడిన లేదా తొలగించబడిన లేదా ప్రాజెక్ట్ నిర్మాణము కొరకు ఉపయోగించుచున్న భూమిని భూసేకరణ చేయరాదు.
రెవెన్యూ డివిజనల్ అధికారి, జనగాం భూసేకరణ జె.చొక్కారావు . గోదావరి ఎత్తిపోతల పథకం, జనగాం ప్రధాన కార్యస్థానం జనగాం వారి కార్యాలయంలో భూసేకరణకు సంబంధించిన భూముల ప్లానును కార్యాలయము పని చేయుదినములలో తనిఖీ చేసుకోవచ్చును.

సం/ భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, జనగాం డివిజన్ | సం/ అదనపు కలెక్టర్ జనగాం జిల్లా | సం/ జిల్లా కలెక్టర్ జనగాం
DIPR.Ro.No.798/LA-PP/ADVT/PUB/2025-26



# వందేమాతరం గేయానికి 150 ఏళ్లు

**దేశ వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు**
**నవంబర్ 7న సామూహికంగా వందేమాతరం ఆలపించాలని ఆదేశం**
**- గవర్నర్, సీఎం ల నేతృత్వంలో రాష్ట్రస్థాయి కార్యక్రమం**

భారత మాతను గొప్పగా కీర్తించే అమోఘమైన గేయం 'వందేమాతరం'. ఇది మన దేశ జాతీయ గేయం. దీన్ని 1875లో నవంబరు 7న బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ కూర్చారు. ఆయన రచించిన బెంగాలీ నవల 'ఆనంద్ మఠ్'లో ఈ గేయాన్ని పొందుపరిచారు. వందేమాతర గేయం 150వ వార్షికోత్సవం ఈ ఏడాది నవంబరు 7న జరగబోతోంది. ఈ వేడుకను అధికారికంగా నిర్వహించేందుకు మహారాష్ట్రలో పెద్దఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. వందేమాతర గేయం రచన కోసం బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్కు స్ఫూర్తినిచ్చిన అంశం ఏమిటి? ఆయన నేపథ్యం ఏమిటి? ఈ గేయానికి భారత రాజ్యాంగం కల్పించిన స్థానం ఏమిటి? తెలుసుకుందాం.



వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో నవంబర్ 7న ఉదయం 10 గంటలకు దేశవ్యాప్తంగా అందరూ ఒక నిర్ణీత సమయంలో వందేమాతరం గేయం ఆలపించాలని తెలిపింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఆ రోజున పౌరులు, విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీసులు, వైద్యులు, ఉపాధ్యాయులు, దుకాణదారులు, ఇతర వర్గాల ప్రజలంతా పాల్గొనాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది.

**హిందూ సన్యాసులు, ముస్లిం ఫకీర్ల తిరుగుబాటు :** మనందరికీ వందేమాతర గేయం తెలుసు. కానీ దాని రచన కోసం బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్కు స్ఫూర్తినిచ్చిన ఘన నేపథ్యం గురించి చాలామందికి తెలియదు. దాని గురించి తెలుసుకుంటే ఎన్నో అపోహలు పటాపంచలు అయిపోతాయి. చరిత్రపుటల్లోకి వెళితే, 1769 నుంచి 1773 మధ్యకాలంలో బంగాల్లో దారుణమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. నాటి బంగాల్ ప్రాంతం భౌగోళికంగా చాలా పెద్ద సైజులో ఉండేది. తూర్పు భారత్లోని పలు రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్ కూడా అప్పటి బంగాల్లోనే భాగంగా ఉండేవి. ప్రత్యేకించి 1770లో కరువుతో బంగాల్ ప్రజానీకం అల్లాడిపోయారు. ఈ పరిస్థితుల్లో దాదాపు కోటి మందికిపైగా చనిపోయారు. ఈనేపథ్యంలో 1770 నుంచి 1775 వరకు బ్రిటీష్ పాలకులు, భూస్వాములపై హిందూ సన్యాసులు, ముస్లిం ఫకీర్లు ఎక్కడికక్కడ తిరుగుబాటు చేశారు. బ్రిటీష్ పాలకులకు చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీ ఆహార గోదాములు, కోశాగారాలు, సంపన్న ఉన్నతాధికారుల ఇళ్లపై తిరుగుబాటుదారులు దాడులు చేశారు. అక్కడి నుంచి సేకరించిన డబ్బు, ధాన్యాలను పేదలకు పంచారు. 'ఆనంద్ మఠ్' నవలను బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ రచించేందుకు హిందూ సన్యాసులు, ముస్లిం ఫకీర్ల తిరుగుబాటు ఉద్యమమే స్ఫూర్తిని ఇచ్చింది. దేశభక్తిని, జాతీయతా వాదాన్ని రగిల్చేలా సాగిన ఆ ఉద్యమ ఘటనల గురించి 'ఆనంద్ మఠ్' నవలలో కళ్లకు కట్టేలా ఎన్నో ప్రస్తావనలు ఉన్నాయి. బంగాలీ భాషలోని ఈ నవలలోనే వందేమాతర గేయం ఉంది.

**1875 నవంబరు 7న వందేమాతర గేయం కూర్పు:** భారత మాతను, దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని కీర్తిస్తూ వందేమాతర గేయాన్ని 1875 సంవత్సరం నవంబరు 7న బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ కూర్చారు. అయితే 'ఆనంద్ మఠ్' నవల 1882లో ప్రచురితమైంది. 'వందేమాతరం' అంటే 'మాతృభూమికి నమస్కారం' అని అర్థం. 'ఆనంద్ మఠ్' రచన ద్వారా ఆధునిక భారతీయ నవలా సాహిత్యానికి బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ బలమైన పునాదులు వేశారు. సామాజిక, కుటుంబ, చారిత్రక అంశాలపైనా ఆయన పలు నవలలు రాశారు. అయితే 'ఆనంద్ మఠ్'లోని వందేమాతర గేయమే బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్కు విశేషమైన ఖ్యాతిని ఆర్జించి పెట్టింది. 1905లో జరిగిన బంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమానికి కూడా వందేమాతర గేయమే స్ఫూర్తిని ఇచ్చింది. నాడు జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లోనూ వందేమాతర గేయాన్ని ఆలపించారు. అది భారతీయులందరి మదిలో దేశభక్తి భావాన్ని రగిల్చింది.

**బ్రిటీష్ సర్వీసులో ఉండగానే 'బంకిమ్' జాతీయతావాద రచనలు :** బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ 1838 సంవత్సరం జూన్ 26న కోల్కతా సమీపంలోని నహాతీ పట్టణంలో జన్మించారు. ప్రఖ్యాత కోల్కతా యూనివర్సిటీ తొలి గ్రాడ్యుయేట్లలో ఆయన కూడా ఒకరు. 1858లో ఆయన గ్రాడ్యుయేషన్ పూర్తయింది. లా కోర్సు చేసిన అనంతరం బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్కు బ్రిటీష్ ప్రభుత్వంలో డిప్యూటీ మెజిస్ట్రేట్గా ఉద్యోగం వచ్చింది. దాదాపు 30 ఏళ్ల పాటు(1891 వరకు) ఆయన ప్రభుత్వ సర్వీసుల్లో కొనసాగారు. అయినప్పటికీ జాతీయతా వాదంతో రచనలు చేయడాన్ని బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ ఆపలేదు. బ్రిటీష్ ప్రభుత్వ సర్వీసులో ఉండగానే, వందేమాతర గేయంతో కూడిన ఆనంద్ మఠ్ నవలను రాయడం, ప్రచురించడం వంటి వ్యవహారాలన్నీ ఆయన పూర్తిచేయడం గమనార్హం. మన భారత దేశానికి, యావత్ భారతీయులకు గొప్ప గేయాన్ని అందించి 1894 ఏప్రిల్ 8న బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ తుదిశ్వాస విడిచారు. 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ 'వందేమాతరం'ను జాతీయ గేయంగా అధికారికంగా స్వీకరించింది.



**వందేమాతరానికి ఎన్నో ప్రత్యేకతలు:** బంకిమ్చంద్ర 1875, నవంబరు 7న 'వందేమాతరం' రాశాడని అంటారు. అప్పటికే అతను బెంగాల్లో ఆధునిక సాహితీ సమ్రాట్టుగా సుప్రసిద్ధుడు, వచన రచనలో సిద్ధహస్తుడు. భారతదేశానికి నవలా ప్రక్రియను పరిచయం చేసినవాడిగానూ సుపరిచితుడు. బంకిమ్చంద్ర రాసిన 'దుర్గేశనందిని', 'అనుశీలన మిత్ర' వంటి నవలలు బెంగాల్లో కొత్తతరం పాఠకులను ఆకట్టుకుంటున్న సమయం అది. 1947 ఆగస్టు 15 మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన రోజున ప్రఖ్యాత సంగీతకారుడు ఓమ్ప్రకాశ్ వందేమాతర గీతాన్ని పార్లమెంటులో ఆలపించారు. ఏ వాద్య సంగీతమూ లేకుండా అచ్చమైన గాత్రంతో పాడి వినిపించారు. పాటలోని మాధుర్యం, పదాల్లోని భావతీవ్రత సంగీతం మాటున మిగిలిపోకూడదని అలా పాడించారని చెబుతారు ఆనాటి మహనీయులుదూరదర్శన్లో ప్రతిరోజూ సుప్రభాత గీతంగా వినిపించే వందేమాతరానికి నేపథ్య సంగీతం ఉండదు. దానికి కూడా ఇదే కారణమని అంటారు. బీబీసీ వరల్డ్ సర్వీస్ నిర్వహించిన అంతర్జాతీయ పోల్లో ప్రపంచ ప్రసిద్ధ జాతీయ గేయాల్లో రెండో స్థానం అందుకుంది వందేమాతరం. మొదటి స్థానం ఐర్లాండ్ స్వాతంత్ర్య దినోత్సవ గీతానికి దక్కింది. 1906లో పాథేఫోన్స్ కంపెనీ వందేమాతర గీతాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ గళంలో గ్రామఫోన్ రికార్డుగా తెచ్చింది! ఆ తర్వాతి సంవత్సరమే ఆ కాపీలన్నింటినీ బ్రిటిష్ పోలీసులు ధ్వంసం చేసేశారు. దానికి సంబంధించిన ఒరిజినల్ ప్రతి చాలారోజులు పారిస్లోనే ఉండిపోయింది. 1966లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ దాన్ని మళ్లీ కాపీచేయించి మనదేశానికి తెప్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గీతం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చింది. సామాన్యులనూ సమరయోధులుగా మార్చింది. బెంగాల్ సాయుధ పోరాట దళం నుంచి ఉరిశిక్షకి గురైన తొలి యోధుడు కుదిరామ్ బోస్. బ్రిటిష్ మేజిస్ట్రేట్ కింగ్స్ఫోర్డ్ హత్యాయత్నం కేసులో అతను దోషిగా అరెస్టయ్యాడు. 1908, ఆగస్టు 11న ఉరిశిక్ష ఖరారైంది. ఆ సందర్భంగా న్యాయమూర్తి, 'నువ్వేమైనా చెప్పదలచుకున్నావా?' అని అడిగాడు. తల అడ్డంగా ఊపి, 'వందేమాతరం!' అంటూ చిరునవ్వుతో ఉరికొయ్య వైపు నడిచాడు కుదిరామ్. అప్పటికి అతని వయసు పద్దెనిమిదేళ్లే! ఆ వీరుడి భౌతికకాయాన్ని తీసుకెళ్తుంటే కోల్కతా వీధులు ప్రజలతో కిక్కిరిసిపోయాయి. అందరి నినాదం వందేమాతరం.

**అన్ని రాష్ట్రాలలోనూ కార్యక్రమాలు :** నవంబర్ 7న అన్ని రాష్ట్రాల్లో గవర్నర్, సీఎం నేతృత్వంలో రాష్ట్రస్థాయి కార్యక్రమం నిర్వహించాలని తెలిపింది. విద్యాలయ్యాల్లో, జిల్లాల్లో, మండలస్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించింది. కేంద్ర ఆదేశాలతో నవంబర్ 7న రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సైతం చర్యలు తీసుకుంది. దీనికోసం రాష్ట్ర నోడల్ అధికారులను కూడా నియామించింది. ఏర్పాట్ల కోసం మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్ని రాష్ట్రాల నోడల్ అధికారులతో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. అన్ని రాష్ట్రాల అధికారులతో సమావేశమై నిర్దిష్ట కార్యాచరణ రూపొందించనున్నారు. తదుపరి చర్యలు తీసుకోవాలని నోడల్ ఆఫీసర్కు రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు జీఏడీ పొలిటికల్ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు విడుదల చేశారు.

## వందే మాతరం జాతీయ భక్తికి నిత్య స్వరంగా నిలిచిన గానం

వందే మాతరం ఇది కేవలం ఒక పదబంధం కాదు. ఇది భారతాత్మ యొక్క నిత్యస్పందన. ఈ పవిత్ర భూమి చైతన్యంలో నూరున్నర సంవత్సరాలుగా నిరంతరం మార్మోగుతున్న హృదయధ్వని. ఇది కేవలం ఒక గీతం కాదు. ఇది జాతీయ చైతన్యాన్ని మేల్కొలిపిన దివ్య మంత్రం. బానిసత్వపు సంకెళ్లలో కూరుకుపోయిన దేశాన్ని వెలుగులోకి తెచ్చింది, నిరాశలో మనసాక్షిని మళ్లీ జ్వలింపజేసింది. ప్రతిఘటనలో ధైర్యాన్ని నింపింది, చివరికి స్వాతంత్ర్యానికి స్వరూపాన్ని ఇచ్చింది. ఈ గీతం అధికార ఆకర్షణను గానీ, జాతి, మతం, ప్రాంతీయ పక్షపాతాన్ని గానీ మోసుకురాదు. ఇది భారతదేశపు సమిష్టి చైతన్యానికి ప్రతీక. అనేక వేల సంవత్స రాల నాగరికత, సంస్కృతి, ఆధ్యాత్మిక పరంపరల ద్వారా మలచబడిన అవగాహనను మనకు గుర్తుచేస్తుంది. ఒక దేశం కేవలం భౌగోళిక పరిధి మాత్రమే కాదు. అది జీవంతో నిండిన, పోషించే, సజీవమైన తల్లి. ఆమె పట్ల మన గౌరవం, భక్తి, విశ్వాసమే మన అసలైన వ్యక్తిత్వాన్ని నిర్ధారిస్తాయి. "వందే మాతరం" భారత జీవన తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఇక్కడ దేశభక్తి రాజకీయాలకు పరిమితం కాదు. అది తల్లిదేశం పట్ల భక్తి, నియమశీలత, నిస్వార్థ సేవ రూపంలో వ్యక్తమ వుతుంది. "వందే మాతరం" సృష్టి కేవలం సాహిత్య ఘట్టం మాత్రమే కాదు. అది ఆధ్యాత్మిక, సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఆరంభం. బ్రిటిష్ పాలన భారత దేశపు సంస్కృతిని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని అణచివేయాలనుకున్న కాలంలో, బంకిమ్ చంద్రచట్టోపాధ్యాయ్ తన ఆనందమఠం నవలలో ఈ గీతాన్ని అల్లడం ద్వారా దేశాత్మకు కొత్త ప్రాణం పోశారు. "వందే మాతరం" అంటూ ఆనందమఠంలోని సన్యాసులు ఆలపించినప్పుడు, అది కేవలం భూమికి వందనం కాదు స్వాతంత్ర్యానికి పిలుపు. అదే గీతం సన్యాసి ఉద్యమానికి ప్రేరణగా మారింది. వలస పాలన ఎదురుగా భారతదేశం తన ఆత్మవిశ్వాసాన్ని మొదటిసారిగా వ్యక్తప రిచిన సంఘటిత ప్రకటనగా నిలిచింది. 1875లో బంకిమ్ చంద్రుడు "సుజలాం సుఫలాం మలయజ శీతలాం శస్యశ్యామలం మాతరం" అని రాసినప్పుడు, ఆయన కవిత రాయలేదు, ఆయన భారతదేశం నిద్రలో ఉన్న ఆత్మను మేల్కొలిపారు. ఆ పంక్తులలో భారతదేశపు ప్రకృతి, సౌభాగ్యం, సౌందర్యం, శక్తిఅన్నీ సజీవంగా స్ఫురించాయి.



1905లో బెంగాల్ విభజన ఉద్యమం సమయంలో, "వందే మాతరం" ఒక గీతం నుండి భారత జాతీయ చైతన్యానికి ఆత్మగా పరిణమించింది. స్వాతంత్ర్య స్వప్నం మేల్కొన్న ప్రతి వీధిలో, పాఠశాలల్లో, సభల్లో, ర్యాలీల్లో ఈ గీతం ప్రతిధ్వనించింది. "వందే మాతరం" స్వరాజ్యసంకల్పంతో ఉరితీయబడ్డ విప్లవ వీరుల చివరి నినాదమైంది. గురుదేవ రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గీతాన్ని ఆలపించినప్పుడు, అది సంగీతాన్ని మించి ఆధ్యాత్మిక అనుభూతిగా మారింది. ఆ యుగంలో ఈ గీతం మతం మరియు దేశభక్తిని, భక్తి మరియు కర్తవ్యాన్ని ఒక పవిత్ర ప్రవాహంగా కలిపింది. స్వాతంత్ర్య యజ్ఞంలో తాము నైవేద్యమయ్యేందుకు అనేక మంది భారతీయులను ఇది ప్రేరేపించింది. వారి త్యాగాగ్నిలోనే స్వాతంత్ర్య ఉదయం ప్రకాశించింది. తన లోతైన ఆత్మను గుర్తించి, స్వతంత్ర భారత దేశ నిర్మాణకర్తలు "వందే మాతరం"ను దేశ ఆత్మకు ప్రతీకగా గౌరవించారు. నేటికీ, ఇది తరాల తరాలు భారతీయులలో గౌరవం, ప్రేమ, ఐక్యతను ప్రేరేపిస్తుంది. ఇది కాలానికి, భూభాగానికి పరిమితం కానిది. నిత్యముగా కొనసాగే స్వరూపం, భారత్ మాత యొక్క దివ్యత్వాన్ని ప్రతిబింబిస్తుంది. కేవలం భూమి కాదు, అది నాగరికత, సంస్కృతి, శాశ్వత చైతన్యం యొక్క జీవంత రూపం. మనం "వందే మాతరం" 150వ వార్షికోత్సవాన్ని గౌరవిస్తూ, ఇది కేవలం స్మరణాపరమైన క్షణం మాత్రమే కాదు, అది ఆలోచనల క్షణం. అసలు, అనేక దేశభక్తులు తమ ప్రాణాలను అర్పించడానికి ప్రేరేపించిన ఆ ఆత్మతో మనం నిజంగా జీవిస్తున్నామా? మన ప్రవర్తనలోనే తల్లిదేశం పట్ల అదే భక్తి, నియమశీలత, సమర్పణను మిళితం చేసుకున్నామా?

ఇప్పటి రోజులలో, కొన్ని స్వయం ప్రఖ్యాత మేధావులు, తాత్వికులు ఈ పవిత్ర గీతానికి పవిత్రత్వాన్ని ప్రశ్నించడం కష్టకరమే. కొన్నిసార్లు వారు దీన్ని సాంప్రదాయికంగా మాత్రమే చూడమని తిరస్కరిస్తారుబీ మరికొన్నిసార్లు దీని విశ్వవ్యాప్తతను క్షేత్రపరిమితులలో పరిమితం చేయాలనుకుంటారు. ఇలాంటి ధోరణులు అజ్ఞానం మరియు చారిత్రక జ్ఞాన విరోధితత నుండి ఉద్భవిస్తాయి, ఇది కేవలం జాతీయ భావనకు విసుగు మాత్రమే కాకుండా, భారతదేశ సాంస్కృతిక ఐక్యత మరియు ఆధ్యాత్మిక వారసత్వానికి ఘోరంగా అపమానంగా కూడా ఉంటుంది. నిజానికి, "వందే మాతరం" ఏ ఒక మతం, సంప్రదాయం, లేదా సమాజానికి మాత్రమే చెందిన గీతం కాదు. ఇది భారతాత్మ యొక్క స్వరమే. ఇది తల్లిదేశం పట్ల గౌరవం వ్యక్తం చేసే భక్తిగీతం, అందరి అస్తిత్వానికి దానిచే కృప లభిస్తుంది. అందుకే, 1950 జనవరి 24న, భారత రాజ్యాంగ సభ వందే మాతరంను జాతీయ గీతంగా ఏకఘటితంగా ఆమోదించింది. ఇది కేవలం ఒక రూపకల్పిత తీర్మానమే కాదు, వందే మాతరం భారతదేశాన్ని నిర్వచించే ఐక్యత, గౌరవం, స్వాభిమానం వంటి శాశ్వత ఆత్మను ప్రతిబింబిస్తున్నదని నిర్ధారణ చేసేది. మన గౌరవనీయ ప్రధాన మంత్రి, శ్రీ నరేంద్ర మోడీ మాటలలో:"ఈ గీతం భక్తి మరియు శక్తి శాశ్వత సందేశం ద్వారా దేశాన్ని ఏకతాబద్ధం చేస్తుంది. తర తరాలుగా, కోట్లాది భారతీయులు 'వందే మాతరం' పాటిస్తూ అపారమైన దేశభక్తి జ్వాలను అనుభవించారు. ఈ గీతం పదాల ద్వారా మనం ఒక ప్రాణవంతమైన, గొప్ప, ఆత్మవిశ్వాసంతో నిండిన భారతదేశాన్ని ఊహించాము."ఈ రోజు, భారత్ స్వావలంబన మరియు అభివృద్ధి మార్గంలో ధైర్యంగా అడుగులు వేస్తున్నప్పుడు, ఈ ప్రయాణాన్ని మార్గనిర్దేశం చేసే ప్రేరణ అదే ఆత్మ బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ్ ఒక శతాబ్దం మరియు సంవత్సరాల క్రితం ప్రేరేపించిన ఆత్మ, తల్లిదేశంపై గౌరవం, ప్రతి చర్యను సేవగా మార్చే సంకల్పం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, దేశం "ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్" మంత్రంతో ముందుకు పోతూ, వందే మాతరం మన ఐక్యత భావాన్ని మరింత బలపరుస్తుంది. ఈ గీతం మనకు గుర్తుచేస్తుంది. భారతదేశ నిజమైన శక్తి దాని వైవిధ్యంలో, భాషలు, సంస్కృతులు, జీవన శైలుల మధ్య సమరస్యంలో ఉందని. వందే మాతరం కేవలం తల్లిదేశానికి నమస్కారం తెలియజేసే ప్రకటన మాత్రమే కాదు, అది తల్లిదేశాన్ని రక్షించాలన్న, దానిని సుసంపన్నంగా చేయాలన్న, దాని గౌరవాన్ని నిలుపుకోవాలన్న ప్రతిజ్ఞ. ఒక రైతు తన క్షేత్రంలో కృషి చేసినప్పుడు, సైనికుడు దేశ సరిహద్దులను రక్షించినప్పుడు, ఉపాధ్యాయుడు యువ మేధావులను తీర్చిదిద్దినప్పుడు, లేదా ఒక యువకుడు నవవిద్య ద్వారా గౌరవాన్ని తీసుకొచ్చినప్పుడు, వందే మాతరం వారి కార్యాల్లో జీవంత స్వరూపం పొందుతుంది. యువత ఈ గీతంలోని ఆత్మను అంగీకరించి, దానిని వారి రోజువారీ జీవితంలో భాగంగా చేసుకోవాలి. వేగంగా మారుతున్న సాంకేతిక యుగంలో కూడా, తల్లిదేశం పట్ల ప్రేమ మరియు కర్తవ్య భావన మన హృదయాల్లో స్థిరంగా ఉంటే, వందే మాతరం శాశ్వతంగా ప్రతిధ్వనిస్తుంది. మనం ఈ అమర గీతం 150వ వార్షికోత్సవాన్ని గౌరవిస్తున్నప్పుడు, కేవలం ఒక సాహిత్య సృష్టిని మాత్రమే జరుపుకుంటున్నాం కాదంటూ, భారతదేశపు గుర్తింపును రూపొందించిన జాతీయ చైతన్య మూలాన్ని శ్రద్ధాభావంతో నమస్కరిస్తున్నాం. ఈ గీతం మనకు గుర్తుచేస్తుంది. తల్లిదేశం ఒక భావనాత్మక సంకలిత భావంకాదు, అది జీవిస్తున్న శక్తి. ఆమెకు గౌరవం చూపడం జీవన అత్యున్నత కృత్యాలలో ఒకటిగా ఉంటుంది. వందే మాతరం మనకు తెలియజేస్తుంది. దేశభక్తి కేవలం క్షణిక భావోద్వేగం కాదు, అది జీవనాంతా భక్తి మరియు కర్తవ్య క్రియ. వందే మాతరం

**యోగి ఆదిత్యనాథ్, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి**

# 467 వికెట్లు తీసినా నోప్లేస్



స్వదేశంలో సౌతాఫ్రికాతో ఆడనున్న టెస్టు సిరీస్కు భారత జట్టును బీసీసీఐ బుధవారం ప్రకటించింది. శుభ్మన్ గిల్ నాయకత్వంలోని 15 మందితో కూడిన జట్టును బీసీసీఐ అనౌన్స్ చేసింది. అయితే కొన్ని నెలలుగా జట్టుకు దూరంగా ఉంటున్న సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి మరోసారి నిరాశే మిగిలింది. అతడిని సెలక్టర్లు ఈ సిరీస్కు కూడా పక్కన పెట్టేశారు. గాయం నుంచి కోలుకున్నప్పటికీ షమీకి వరుసగా నాలుగో టెస్టు సిరీస్లోనూ చోటు దక్కలేదు.

**రంజీలో రాణించినా :** జాతీయ జట్టులో స్థానం కోల్పోయిన షమీ ప్రస్తుతం రంజీల్లో ఆడుతున్నాడు. బంగాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న షమీ ఆడిన రెండు మ్యాచ్లోనూ రాణించాడు. నాలుగు ఇన్నింగ్స్లో షమీ 15 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. దీంతో షమీ ఈసారి జట్టులోకి రావడం పక్కా అని అభిమానులు అనుకున్నారు. సౌతాఫ్రికా టెస్టు సిరీస్లో షమీ పేరు ఉండడం ఖాయమని భావించారు. కానీ మరోసారి అతడికి నిరాశ ఎదురైంది. ఈసారి కూడా సెలక్టర్లు మొండి చేయి చూపారు.

**ఆఖరి మ్యాచ్ అదే :** 2023 నవంబర్లో జరిగిన వన్డే ప్రపంచ కప్ ఫైనల్ తర్వాత షమీ గాయంతో జట్టుకు దూరమయ్యాడు. చాలా కాలం క్రికెట్కు దూరంగా ఉన్న అతడు ఈ ఏడాది వన్డే సిరీస్లోనే రీ ఎంట్రీ ఇచ్చాడు. మార్చిలో దుబాయ్ లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ప్రచారంలో భాగమయ్యాడు. ఇక దుబాయ్ వేదికగా మార్చి నెలలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో షమీ చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ఇక టెస్టుల్లో అయితే షమీ 2023లో ఆస్ట్రేలియాపై తన చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు.

**లోనూ బెంచ్కే!**

గతేడాది సన్రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ షమీని మెగావేలంలో భారీ ధరకే కొనుగోలు చేసింది. అయితే 2025 ఐపీఎల్లో ప్రారంభంలో పలు మ్యాచ్లో షమీ బరిలోకి దిగినా, ఆ తర్వాత బెంచ్కు పరిమితమయ్యాడు. దీంతో అతడు ఫిట్నెస్ సమస్యలు ఎదుర్కొంటున్నాడమో అన్న ప్రచారం సాగింది. ఇక ఆ తర్వాత జూన్లో ఇంగ్లాండ్ పర్యటనకు షమీని ఎంపిక చేయలేదు.

ఇక రిటైర్మెంటేనా?

వరుస సిరీస్లకు షమీ ఎంపిక కాకపోవడంతో అసలు అతడు ఇప్పట్లో జట్టులోకి వస్తాడా? అని ఫ్యాన్స్ అంటున్నారు. ఎందుకంటే ప్రస్తుతం షమీ వయసు 36ఏళ్లు. ఈ ఏడాది భారత్ ఆడనున్న ఆఖరి టెస్టు సిరీస్ ఇదే. సుదీర్ఘ ఫార్మాట్లో టీమ్ఇండియా ఆడేది మళ్లీ వచ్చే ఏడాదే. 2026 జులై-ఆగస్టులో భారత్ శ్రీలంకతో, ఆ తర్వాత న్యూజిలాండ్తో టెస్టు సిరీస్లు ఆడనుంది. ఈ లెక్కన అతడు జట్టులోకి రావలంటే ఐపీఎల్లో అదిరే ప్రదర్శన చేయాల్సిందే. లేదంటే జట్టులోకి రావడం ఇక కష్టమే! ఈ క్రమంలోనే అతడు రిటైర్ అవుతాడని సోషల్ మీడియాలో ప్రచారం ప్రారంభమైంది.కాగా, 2013లో షమీ అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఈ 12ఏళ్ల కెరీర్లో అతడు టెస్ట్, వన్డే, టీ20ల్లో మొత్తం 197 మ్యాచ్లు ఆడాడు. ఈ మూడు ఫార్మాట్లలో కలిపి అతను 467 వికెట్లు (టెస్టుల్లో 229, వన్డేల్లో 206, టీ20ల్లో 27) పడగొట్టాడు.

**పంత్ వచ్చేశాడోచ్!**

ఇక నాలుగు నెలల విరామం తర్వాత రిషబ్ పంత్ మళ్లీ జట్టులోకి రానున్నాడు. ఈ సంవత్సరం జూన్లో ఇంగ్లాండ్ సిరీస్లో గాయపడ్డ పంత్ పూర్తిగా కోలుకొని ఇప్పుడు ఇండియా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. సౌతాఫ్రికా జట్టుతో అనధికార టెస్టు మ్యాచ్ ఆడుతున్నాడు. దీంతో అతడిని సెలక్టర్లు సౌతాఫ్రికా టెస్టుకు ఎంపిక చేశారు.

**సౌతాఫ్రికా టెస్టు సిరీస్కు టీమిండియా :** శుభ్మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, రిషభ్ పంత్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, ఆకాశ్ దీప్

# మహిళా జట్టుతో ముర్ము



తొలిసారి వన్డే ప్రపంచకప్ సాధించిన భారత మహిళా క్రికెటర్లు గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిశారు. నేడు రాష్ట్రపతి భవన్కు వెళ్లిన టీమ్ఇండియా సభ్యులు ప్రథమ పౌరురాలితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రపంచకప్తో సరికొత్త చరిత్ర సృష్టించిన అమ్మాయిలను ద్రౌపదీ ముర్ము అభినందించారు. యువ తరానికి ముఖ్యంగా బాలికలకు రోల్ మోడల్ నిలిచారని ప్రశంసించారు."మన అమ్మాయిల జట్టు భారత మహిళా క్రికెట్ను భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని విశ్వసిస్తున్నా. క్రికెట్ ప్రయాణంలో మీరు ఎన్నో కఠిన సవాళ్లను ఎదుర్కొని ఉంటారు. అవన్నీ దాటుకుని ఇప్పుడు ఈ స్థాయికి రావడం ఆనందంగా ఉంది. మీరు సాధించిన ఈ విజయాన్ని కోట్లాది మంది భారతీయులు వేడుకగా చేసుకున్నారు. ఈ జట్టు భారత వైవిధ్యతను ప్రతిబింబిస్తోంది. విభిన్న ప్రాంతాలు.. భిన్న పరిస్థితులు.. విభిన్న సామాజిక నేపథ్యాలు ఉన్న వారంతా ఒక జట్టుగా సమష్టి విజయం సాధించారు. రాబోయే తరాలకు మీరంతా స్ఫూర్తిదాయకంగా నిలిచారు" అని రాష్ట్రపతి ప్రశంసించారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులంతా సంతకాలు చేసిన జెర్సీని కెప్టెన్ హర్మన్ప్రీత్ రాష్ట్రపతికి బహూకరించింది.

సర్.. మీ స్కిన్కేర్ రహస్యం ఏమిటి ?: ప్రధానిని అడిగిన హర్లీన్ డియోల్ భారత మహిళల జట్టు సభ్యులు, ప్రధాన కోచ్ అమోల్ మజుందార్ బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వారిని ప్రధాని అభినందించారు. టోర్నీలో మూడు మ్యాచ్ల్లో ఓడిపోయిన తర్వాత భారత జట్టు పుంజుకున్న తీరును ఆయన మెచ్చుకున్నారు. ఫిట్ ఇండియా సందేశాన్ని జనాల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ప్రధాని క్రికెటర్లను కోరారు. ఊబకాయ సమస్య పెరిగిపోతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలకు వెళ్లి క్రీడలను ఎంచుకునేలా యువతకు ప్రోత్సహించాల్సిందిగా మోదీ సూచించారు.

# ఐపీఎల్ 2026 కాస్ట్లీ ప్లేయర్ కామెరాన్



ఐపీఎల్ 2026 మినీ వేలానికి రంగం సిద్ధమవుతోంది. అయితే, ఈసారి ఎవరిపై కోట్ల వర్షం కురవనుంది, ఐపీఎల్ హిస్టరీ మార్చే జాక్ పాట్ కొట్టేది ఎవరో తెలుసుకోవాలని అంతా కోరుకుంటున్నారు. ఈ క్రమంలో ఇద్దరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.ఐపీఎల్ 2026 వేలంలో అత్యంత కాస్ట్లీ ప్లేయర్స్ ఈ ఇద్దరే. హిస్టరీ బ్రేక్ చేసే లిస్ట్లో టీమిండియా బ్యాటర్ ప్లేయర్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఘనంగా ముగిసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఉత్కంఠభరితమైన ఫైనల్లో పంజాబ్ కింగ్స్ను ఓడించి టైటిల్ను గెలుచుకుంది. కానీ, అనేక జట్లు ప్లేఆఫ్లకు కూడా చేరుకోలేకపోయాయి. అయితే, ఐపీఎల్ 2026 వేలం డబ్బుల వర్షం కురిపిస్తోంది. ఈ లిస్ట్లో ఇద్దరు ఆటగాళ్ల జాతకం మారనున్నట్లు తెలుస్తోంది. ఈ జాబితాలో మొదటి పేరు ఆస్ట్రేలియాకు చెందిన కామెరాన్ గ్రీన్ కావడం విశేషం. ఫ్రాంఛైజీలు ఈ ఆస్ట్రేలియా ఆటగాడి కోసం కోట్లు ఖర్చు చేయడానికి వెనుకాడడం లేదు. ఏ జట్టు అతన్ని సొంతం చేసుకోవడానికి ఆసక్తి చూపుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

# ఏపీలో ఖేలో ఫుట్బాల్

- ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ ఉద్యమానికి శ్రీకారం
- వైజాగ్ నుంచి బయలుదేరిన టైగర్స్ ఐకెఫ్ స్కౌట్ అన్వీల్స్



తీరప్రాంత నగరం విశాఖపట్నం నుండి, టైగర్ క్యాపిటల్ మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మద్దతుతో, ఇండియా ఖేలో ఫుట్బాల్ "టైగర్ ఐకెఫ్ స్కౌట్ అన్ వీల్స్" కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా భారత ఫుట్బాల్ చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఈ 45 రోజుల ఫుట్బాల్ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ అంతటా ఆశ, ప్రతిభ, మరియు సాధికారతను పునరుద్ధరించే లక్ష్యంతో సాగనుంది.ఈ ప్రారంభ కార్యక్రమం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా 160 మందికి పైగా యువ క్రీడాకారులు ఫుట్బాల్ ట్రయల్స్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు, అలాగే 360 అవగాహన ప్రచారంలో భాగమయ్యారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్లో కెరీర్ అవకాశాలు, బాలికల ఆరోగ్యం మరియు శ్రేయస్సు, అలాగే టైగర్ క్యాపిటల్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల కోసం ఆర్థిక అక్షరాస్యత వర్క్షాపులు నిర్వహించబడ్డాయి. విశ్వవిద్యాలయ ప్రాంగణం ఉత్సాహం మరియు ఉత్కంఠతతో నిండిపోయింది, ఫుట్బాల్ కేవలం ఒక క్రీడా మాత్రమే కాకుండా అవకాశాలు, ఆత్మవిశ్వాసం మరియు సాధికారతకు దారితీసే మార్గాన్ని ప్రతిబింబించింది.వైజాగ్ నుండి ప్రారంభమైన "స్కౌట్ అన్ వీల్స్" వ్యాన్, ప్రస్తుత మరియు అవకాశానికి ప్రతీకగా నిలుస్తోంది. వచ్చే 45 రోజుల పాటు, ఇది ఏడు ప్రధాన నగరాలు మరియు పలు పట్టణాల గుండా ప్రయాణించి, ఫుట్బాల్ ట్రయల్స్, అవగాహన క్లినిక్లు, మరియు సమాజ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనుంది. విశాఖపట్నం నుండి తిరుపతి వరకు సాగనున్న ఈ యాత్ర, వేలాది మంది యువ ఆటగాళ్లు, తల్లిదండ్రులు మరియు స్థానిక సమాజాలతో మమేకమవుతుంది. వీరిలో అనేకమందికి ఇది మొదటిసారిగా ఫుట్బాల్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశంగా మారనుంది.ఆంధ్రప్రదేశ్ ఎప్పటివరకు భారత ఫుట్బాల్ అభివృద్ధిలో పెద్దగా గుర్తింపు పొందలేదు. కానీ ఐకెఫ్ మాత్రం సంఖ్యల్లో కనిపించని సామర్థ్యాన్ని చూసింది. "ఇక్కడ అపారమైన సహజ ప్రతిభ ఉంది," అని మిస్టర్. ఫణి భూషణ్, వ్యవస్థాపకుడు, ఇండియా ఖేలో ఫుట్బాల్ అన్నారు. "మేము ర్యాంకింగ్స్ ఆధారంగా కాదు, వాంఛ, పట్టుదల మరియు ఎదగాలనే తపన ఆధారంగా ముందుకెళ్తాం. ఆంధ్రప్రదేశ్ భారత ఫుట్బాల్ పటంలో ఒక గుర్తింపుగా కాకుండా, ఒక ప్రేరణాత్మక ఉద్యమంగా నిలవాలి."ఈ ప్రచారం మూడు ముఖ్య భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది › ఆర్థిక అక్షరాస్యత మరియు కెరీర్ సిద్ధత వర్క్షాపులకు నాయకత్వం వహించిన టైగర్ క్యాపిటల్, స్థానిక వ్యాప్తిని బలోపేతం చేస్తూ రాష్ట్ర యువత స్ఫూర్తిని ప్రోత్సహించిన ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, మరియు ఆశ, మార్పు కథలను ప్రతి గ్రామస్థాయంలోనూ ప్రజలతో పంచుకుంటున్న రాజ్ న్యూస్.ఈ వేదికలో టైగర్ క్యాపిటల్ పాత్రపై మాట్లాడుతూ, మిస్టర్. గౌరవ్ గుప్తా, వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ, టైగర్ క్యాపిటల్: "ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ఆర్థిక స్వేచ్ఛ ద్వారా కుటుంబాలను శక్తివంతం చేయడం.ఈ ప్రచారం సందర్భంగా మా బ్రాంచ్ వాలంటీర్లు తల్లిదండ్రులు మరియు ఆటగాళ్లతో నేరుగా మమేకమై, ఆర్థిక అక్షరాస్యత, యువతకు అప్రెంటిస్షిప్ మరియు కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలను అందించడానికి కృషి చేస్తున్నారు. ఇది కేవలం రుణాల గురించి కాదు, కుటుంబాలకు 'కలలు కనే స్వేచ్ఛ' ఇవ్వడం గురించినది," అని గుప్తా వివరించారు.ప్రచారం యొక్క ప్రతి స్టాప్లో బాలురు మరియు బాలికల కోసం ఫుట్బాల్ ట్రయల్స్ మరియు క్లినిక్లు, ఫుట్బాల్ మరియు జీవిత మార్గాలపై కెరీర్ 360 వర్క్షాప్, బాలికల సాధికారత సెషన్లు మరియు తల్లిదండ్రుల భాగస్వామ్య కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఆటగాళ్ల మొత్తం డేటా, %×ఖేలో% యొక్క సాంకేతిక భాగస్వామి అయిన మైప్లెక్సీ ద్వారా డిజిటల్గా సమీకరించబడింది, ఇది పారదర్శక స్కౌటింగ్ మరియు దీర్ఘకాలిక ప్రతిభ ట్రాకింగ్ను నిర్ధారిస్తుంది.వైజాగ్లో ప్రారంభమైన తరువాత, టైగర్ స్కౌట్ అన్ వీల్స్ ప్రచారం నవంబర్ 2న రాజమండ్రి చేరుకుంది, అక్కడ భారీ సంఖ్యలో మహిళా క్రీడాకారిణులు పాల్గొనడం ద్వారా ఈ ప్రాంతంలో మహిళల ఫుట్బాల్ అభివృద్ధికి కీలక ముందడుగు వేసింది. 100 మందికి పైగా క్రీడాకారులు ట్రయల్స్లో పాల్గొనగా, 360 అవగాహన ప్రచారంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజ సభ్యులు చురుకుగా పాల్గొని, ఫుట్బాల్ ద్వారా అవకాశాలు మరియు సాధికారతపై అవగాహన పెంచారు.ఈ చొరవకు ఒక ప్రత్యేకమైన స్పర్శను జోడిస్తూ, భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ , వైజాగ్ మరియు రాజమండ్రి ఈవెంట్ల నుండి అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన వారికి పర్యావరణ అనుకూల ఇ-సైకిళ్లను బహుమతిగా అందించింది. " లో, చురుకైన మరియు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచుకోవడంలో తదుపరి తరానికి ప్రేరణ ఇవ్వడం పట్ల మేము ఆత్మీయంగా కట్టుబడి ఉన్నాము. ఇండియా ఖేలో ఫుట్బాల్లో మా భాగస్వామ్యం ద్వారా, యువ అథ్లెట్లు తమ పరిమితులను అధిగమించి, తమ కలల దిశగా ధైర్యంగా అడుగులు వేయాలని ప్రోత్సహించాలనుకుంటున్నాము. అత్యుత్తమ ప్రదర్శకులకు మా ఎలక్ట్రిక్ సైకిళ్లను బహుమతిగా అందించడం ద్వారా, వారు మైదానంలో చూపించే అదే శక్తి మరియు ఉత్సాహంతో ప్రపంచాన్ని అన్వేషించాలనే స్ఫూర్తి కలిగించాలని మేము కోరుకుంటున్నాము › ఈ క్రమంలో స్థిరత్వం, వినోదం, మరియు ప్రేరణను సమన్వయపరుచుకుంటూ," అని మిస్టర్. కునాల్ గుప్తా, సహ వ్యవస్థాపకుడు %ఆ జబాబా, అన్నారు.వినూత్న ఆన్లైన్ లెర్నింగ్ సిస్టమ్ల ద్వారా విద్య మరియు క్రీడలను సమతుల్యం చేసే మార్గాలపై శ్రీ సంజు, ప్రోస్ ఎడ్యు వ్యవస్థాపకుడు ప్రత్యేక సెషన్ను నిర్వహించారు. అవగాహన ప్రచారంలో భాగంగా జరిగిన ఈ సెషన్లో, ఆయన మాట్లాడుతూ, "ప్రోస్ ఎడ్యు కోర్సులు ప్రత్యేకంగా యువ అథ్లెట్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపకల్పన చేయబడ్డాయి. వీటి ద్వారా విద్యార్థులు తమ విద్యా మరియు క్రీడా లక్ష్యాలను ఒకదానితో రాజీ పడకుండా రెండింటినీ కొనసాగించగలరు" అని ఆయన హైలైట్ చేశారు.ఫుట్బాల్ జీవితాలను మార్చగలదని నిరూపించడం-రైతు బిడ్డ అందరిలాగానే పెద్ద కలలను కనగలరని, తల్లిదండ్రులు క్రీడను నిజమైన వృత్తి మార్గంగా చూడగలరని, అబ్బాయిల మాదిరిగానే అమ్మాయిలు కూడా మైదానంలో ఉండగలరని చూపించడం ఈ ఉద్యమం యొక్క ప్రధాన దృష్టి. 45 రోజులలో, ఈ ప్రచారం ఏడు నగరాలకు చేరుకోవడం, 5,000 మందికి పైగా తల్లిదండ్రులు మరియు కమ్యూనిటీ సభ్యులను నిమగ్నం చేయడం, 1,500 మంది ఆటగాళ్లను స్కౌట్ చేయడం, 500 మంది బాలికలను శక్తివంతం చేయడం మరియు మీడియా, డిజిటల్ మరియు గ్రౌండ్ యాక్టివేషన్ల ద్వారా 15 మిలియన్లకు పైగా ముద్రలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.భారతదేశంలోని అతిపెద్ద ఫైజిటల్ ఫుట్బాల్ స్కౌటింగ్ మరియు కెరీర్ ఎకోసిస్టమ్ అయిన ఇండియా ఖేలో ఫుట్బాల్ ( ) ఇప్పటివరకు 297 పట్టణాలను కవర్ చేసి, 35,000 మందికి పైగా ఆటగాళ్లను నిమగ్నం చేసింది, అలాగే -లీగ్ మరియు అంతర్జాతీయ అకాడమీల్లో ప్లేస్మెంట్లను సులభతరం చేసింది. దాని నినాదానికి అనుగుణంగా › "అప్ ఖేలో, మౌకా హమ్ దేంగే" › ప్రతి ఆటగాడికి, వారి నేపథ్యాన్ని పక్కనపెట్టి, ఎదగడానికి న్యాయమైన అవకాశాలు అందించే మార్గాలను సృష్టిస్తోంది.ప్రస్తుతం, స్కౌట్ అన్ వీల్స్ ప్రచారం ఆంధ్రప్రదేశ్ అంతటా తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. రాబోయే వారాల్లో ఇది మరిన్ని పట్టణాలు, ఆటగాళ్లు, కుటుంబాలను చేరుకుంటూ, ఫుట్బాల్ పర్యావరణ వ్యవస్థలో భాగమవ్వడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తూనే ఉంటుంది. ఈ స్ఫూర్తిదాయక ఉద్యమం నవంబర్ 30 నాటికి తిరుపతిలో ముగియనుంది, రాష్ట్రవ్యాప్తంగా ఫుట్బాల్ మరియు కమ్యూనిటీ సాధికారతకు చిహ్నంగా నిలుస్తుంది.

# నాలుగో టీ20 భారత్దే



క్వీన్స్లాండ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20లో 48 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్ల టీ20 సిరీస్లో 2-1 ఆధిక్యంలో వెళ్లింది. భారత్ నిర్దేశించిన 168 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక కంగారులు చతికలపడ్డారు.లక్ష్య ఛేదనలో ఆసీస్ 18.2 ఓవర్లలో 119 పరుగులకే కుప్పకూలింది. ఆసీస్ ఓపెనర్లు మిచెల్ మార్ష్(30), మాథ్యూ షార్ట్(25) ఘనమైన ఆరంభాన్ని ఇచ్చినప్పటికీ మిడిలార్డర్ విఫలం కావడంతో ఆస్ట్రేలియా ఓటమి చవిచూడాల్సి వచ్చింది. అక్షర్ మ్యాజిక్.భారత స్పిన్నర్ అక్షర్ పటేల్ బంతితో మ్యాజిక్ చేశాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 20 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లను పడగొట్టాడు. అక్షర్ దూకుడుగా ఆడుతున్న షార్ట్ను బౌల్డ్ చేసి భారత్కు తొలి వికెట్ను అందించాడు. అతడితో పాటు శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్ రెండు, వరుణ్ చక్రవర్తి, బుమ్రా అర్ష్దీప్ సింగ్ తలా వికెట్ సాధించారు.రాణించిన గిల్.అంతకుముందు బ్యాటింగ్ టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్మన్ గిల్ 46 పరుగులతో టాప్ స్కోరర్గా నిలిచాడు. కానీ అతడు 120 కంటే తక్కువ స్ట్రైక్ రేట్తో బ్యాటింగ్ చేశాడు. ఇక గిల్తో పాటు అభిషేక్ శర్మ(28), అక్షర్ పటేల్(21) రాణించారు.ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా మూడేసి వికెట్లతో సత్తాచాటారు. ఇక ఇరు జట్ల మధ్య ఐదో టీ20 బ్రిస్బేన్ వేదికగా శనివారం జరగనుంది. ఈ మ్యాచ్లో భారత్ విజయం సాధిస్తే 3-1తో సిరీస్ సొంతం? చేసుకుంటుంది. ఒకవేళ ఓడిపోతే 2-2 సిరీస్ సమంగా ముగుస్తుంది.భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్ల %%20 ఇంటర్నేషనల్ సిరీస్లో నాల్గవ మ్యాచ్ నేడు జరుగుతోంది. ఈ మ్యాచ్లో ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. దీంతో టీమ్ ఇండియా మొదట బ్యాటింగ్ ప్రారంభించనుంది. సిరీస్ ప్రస్తుతం మూడు మ్యాచ్ల తర్వాత 1-1 సమంగా ఉండటంతో ఈ మ్యాచ్ ఫలితం అత్యంత కీలకం కానుంది. ఈ పోరులో గెలిచే జట్టు సిరీస్ను కోల్పోకుండా ఉండే అవకాశం లభిస్తుంది. అంటే కనీసం 2-2తో సిరీస్ సమంగా ముగిసే అవకాశం ఉంటుంది. ఓడిపోయిన జట్టు మాత్రం సిరీస్ గెలిచే అవకాశాన్ని పూర్తిగా కోల్పోతుంది. ఈ నేపథ్యంలో ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగనుందని అభిమానులు భావిస్తున్నారు.

# 'ఫంకీ' నవ్వుల తుఫాను



మాస్ కా దాస్ విశ్వక్ సేన్, కె.వి. అనుదీప్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'ఫంకీ' ఏప్రిల్ 3, 2026న విడుదల వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో రూపొందుతోన్న చిత్రం 'ఫంకీ'. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్ర విడుదల తేదీ వచ్చేసింది. ఇటీవల విడుదలైన టీజర్‌కు ప్రేక్షకులు ఇచ్చిన అద్భుతమైన స్పందనతో ఉత్సాహంలో ఉన్న 'ఫంకీ' చిత్ర బృందం, ఈ సినిమాను 2026 ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. టీజర్ తో వినోదాల విందుకి హామీ ఇచ్చిన ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. అందరూ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న వినోదభరిత చిత్రాలలో ఒకటిగా 'ఫంకీ' ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. 'ఫంకీ' సినిమా కోసం స్వచ్ఛమైన వినోదాన్ని అందిస్తూ, ప్రేక్షకులను నవ్వులతో ముంచెత్తే అద్భుతమైన బృందం ఒకచోట చేరింది. దర్శకుడు కె.వి. అనుదీప్ తన శైలి కామెడీ విందుతో తిరిగి వచ్చారు. ఈసారి రెట్టింపు నవ్వులతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడానికి సిద్ధమవుతున్నారు. అనుదీప్ దర్శకత్వం అంటే వినోదం ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. 'జాతిరత్నాలు' సినిమాతో సంచలనాలు సృష్టించిన ఆయన.. మరోసారి విభిన్నమైన కథాంశం, కట్టిపడేసే హాస్యంతో ప్రేక్షకుల మనసు దోచుకోనున్నారు.

'ఫంకీ' చిత్రంలో విశ్వక్ సేన్ సినీ దర్శకుడి పాత్రను పోషిస్తుండటం విశేషం. కొత్త లుక్, కొత్త యాటిట్యూడ్‌తో ప్రేక్షకులను సరికొత్తగా అలరించనున్నారు. ఇప్పటికే టీజర్‌లో ఆయన నటన, ఎనర్జీ, కామెడీ టైమింగ్ కి ప్రశంసల వర్షం కురిసింది. ఈ సినిమాలో కయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్నారు. టీజర్ లో తన అందంతో కట్టిపడేశారు. తెరపై విశ్వక్-కయాదు జోడి కొత్తగా, అందంగా కనిపిస్తూ.. యువత మనసు దోచుకుంటోంది. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో సంగీతం ఈ చిత్రానికి అదనపు ఆకర్షణగా నిలవనుంది. అద్భుతమైన గీతాలు, నేపథ్య సంగీతంతో భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకి ప్రధాన బలంగా నిలవనున్నారు.

శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఎక్కడా రాజీ పడకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాలను అందించిన నిర్మాణ సంస్థల నుంచి వస్తున్న సినిమా కావడంతో, 'ఫంకీ'పై సహజంగానే అంచనాలు ఎక్కువగా ఉంటాయి. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా 'ఫంకీ' చిత్రం ప్రేక్షకులకు నవ్వుల విందుని అందిస్తుందని చిత్ర బృందం హామీ ఇచ్చింది.

## భిన్నమైన చిత్రంగా టాక్సిక్



'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్ మీద చూడనటువంటి భిన్నమైన చిత్రంగా ఉంటుంది – రుక్మిణి వసంత్ ఇండియన్ సినిమా హద్దుల్ని చెరిపేసి, అంతర్జాతీయ స్థాయిలో మన సత్తాను చాటేందుకు రాకింగ్ స్టార్ యష్ ప్రస్తుతం 'టాక్సిక్ – ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' పనుల్లో బిజీగా ఉన్నారు. యాక్షన్-ప్యాక్డ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం మార్చి 19, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశ బెంగళూరులో జరుగుతోంది. నూతన సంవత్సరం సందర్భంగా జనవరిలో భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. వచ్చే ఏడాది రిలీజ్ కానున్న చిత్రాల్లో ఆడియెన్స్ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్‌ల్లో 'టాక్సిక్' ఒకటిగా నిలుస్తుంది. క్రేజీ అండ్ సెన్సేషనల్ హీరోయిన్ రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో జరిగిన చిట్ చాట్‌లో 'టాక్సిక్' గురించి ఆమె ప్రస్తావించారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం పట్ల రుక్మిణి వసంత్ తన ఉత్సాహంగా ఉన్నానంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆమె మాటల్లో చెప్పాలంటే.. "టాక్సిక్' అనేది ఇప్పటివరకు కన్నడ లేదా భారతీయ సినిమాల్లో మనం చూసిన వాటన్నింటికంటే భిన్నంగా ఉంటుంది. ఇది రా అండ్ రస్టిక్‌గా ఎన్నో లేయర్స్‌తో అద్భుతంగా ఉండబోతోంది. దర్శకురాలు గీతు విజన్ ఎంతో బోల్డ్‌గా ఉంటూనే.. అదే సమయంలో ఎంతో హృద్యంగానూ ఉంటుంది' అంటూ రుక్మిణి చెప్పిన మాటలతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. కన్నడ, ఆంగ్ల భాషలలో చిత్రీకరించబడుతున్న ఈ భారీ సినిమా తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషలలో అనువాదం చేసిన రిలీజ్ చేస్తున్నారు. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ, యష్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రానికి అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన మేకర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సన్‌డాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జాతీయ అవార్డు, గ్లోబల్ ఫిల్మ్ మేకింగ్ అవార్డుతో సహా అనేక ప్రశంసలను అందుకున్న గీతు మోహన్‌దాస్ మరోసారి వండర్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు.

# యూనిక్ సీట్‌ఎడ్జ్ థ్రిల్లర్ 'ఆర్యన్'



'ఆర్యన్' యూనిక్ సీట్‌ఎడ్జ్ థ్రిల్లర్. తమిళ్ లో సూపర్ హిట్ అయ్యింది. తెలుగు ఆడియన్స్ కి కూడా ఖచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది: ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో హీరో విష్ణు విశాల్

విష్ణు విశాల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'ఆర్యన్', ప్రవీణ్ కె దర్శకత్వంలో విష్ణు విశాల్ స్టూడియోజ్, శుభ్రా, ఆర్యన్ రమేష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రేష్ఠ్ మూవీస్ అధినేత సుధాకర్ రెడ్డి ఈ సినిమాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో విడుదల చేయనున్నారు. ఇప్పటికే తమిళ్ లో విడుదలైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకుంది. నవంబర్ 7న తెలుగులో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో హీరో విష్ణు విశాల్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. తెలుగు ఆడియన్స్ అందరికీ నా హృదయపూర్వక నమస్కారం. మీరు నా సినిమాలు రాక్షసన్, ఎఫ్ఐఆర్, మట్టి కుస్తీ చాలా ప్రేమతో సపోర్ట్ చేశారు. రాక్షసన్ స్ట్రాంగ్ థ్రిల్లర్. ఎఫ్ఐఆర్ యాక్షన్ ఎమోషనల్ జర్నీ. మట్టి కుస్తీ ఫన్ ఎంటర్టైనర్. ఇప్పుడు ఆర్యన్ తో మళ్ళీ మీ ముందుకు వస్తున్నాను. యూనిక్ థ్రిల్లర్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది. తెలుగు ఆడియన్స్ నాకు ఎప్పుడు చాలా గొప్ప ప్రేమను అందించారు.మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇలాంటి సినిమా చేయడం చాలా చాలెంజింగ్. తప్పకుండా ఆడియన్స్ కి సీట్ ఎడ్జ్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది. ఈ సినిమా తమిళ్ లో చాలా అద్భుతమైన విజయాన్ని సాధించింది. తెలుగు ఆడియన్స్ కూడా ఈ సినిమా నచ్చుతుందని కోరుకుంటున్నాను. డిస్ట్రిబ్యూటర్స్ శ్రేష్ఠ మూవీస్ సుధాకర్ గారికి, మా ఫ్రెండ్ నితిన్ గారికి థాంక్యూ. మా టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.



# పొంగల్‌కి తలైవా

కమల్ హాసన్ ప్రజెంట్స్, సూపర్‌స్టార్ రజనీకాంత్, సుందర్ సి 173 అనౌన్స్‌మెంట్, 2027 పొంగల్ కి గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా, కమల్ హాసన్ నిర్మాణ సంస్థ రాజ్‌కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ పతాకం బ్యానర్ పై భారత సినీ రంగంలో మైలు రాయిగా నిలిచే మహత్తరమైన ప్రాజెక్ట్ ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి సుందర్ సి దర్శకత్వం వహిస్తున్నారు.ఇది ఇద్దరు మహానటుల మధ్య ఐదు దశాబ్దాల స్నేహం, సహోదర బంధాన్ని సెలబ్రేట్ చేసుకునే బిగ్ సినిమాటిక్ ఈవెంట్. రజనీకాంత్ కమల్ హాసన్‌ల అనుబంధం తరతరాల కళాకారులకు, ప్రేక్షకులకు స్ఫూర్తినిస్తుంది.రాజ్‌కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ 44 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పురస్కరించుకొని రూపొందుతున్న 173 సూపర్‌స్టార్ రజనీకాంత్ మాగ్నటిక్ స్క్రీన్ పవర్, సుందర్ సి డైరెక్షన్ కలిపి ప్రేక్షకులకు విశేషమైన అనుభూతిని అందించబోతుంది.కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం రెడ్ జెయింట్ మూవీస్ ద్వారా పొంగల్ 2027 సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది.

## డివైన్ నేచురల్ ఎలిమెంట్స్ ఆడియన్స్‌ని థ్రిల్ చేస్తాయి



నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హాల్, నిఖిల్ నందా నిర్మించారు. ఈ చిత్రంలో శిల్పా శిరోధ్కర్ కీలక పాత్ర పోషించారు. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సుధీర్ బాబు అరోరా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

జటాధర కథ ఫస్ట్ టైం మీ దగ్గరికి వచ్చినప్పుడు ఎలా ఫీలయ్యారు?

-చిన్నప్పుడు మనం జానపద, చందమామ కథలు వినుంటాం.' బ్యాంకులో లేని సమయంలో ధనాన్ని భూమిలో పాతి ఒక బంధనం వేసి దానికి ఒక పిశాచి కాపలాగా ఉంటుంది' అని ప్రచారంలో ఒక కథ ఉండేది. ఈ కథకు అలాంటి ఒక జానపదం ఆధారం. అలాంటి కథని ప్రజెంట్ టైం లోకి వచ్చి తీసుకొచ్చి చాలా ఇంట్రెస్టింగ్గా ప్రజెంట్ చేశారు.

-సినిమాలో డిఫరెంట్ ప్లేయర్స్ ఉంటాయి. బాలీవుడ్ స్త్రీ సినిమా వచ్చింది. నిజానికి అది మన సౌత్ ఇండియాలో 'ఓ స్త్రీ రేపు రా' అన్న జానపదం లాంటి కథ. ఈ కథ విన్నప్పుడు కూడా నాకు ఇంట్రస్టింగ్ గా అనిపించింది. బిగ్ స్క్రీన్ మీద చూడదగ్గ కథ అనిపించింది.

-ఘోస్ట్ హంటింగ్, ఫ్యామిలీ ఎమోషన్, డివోషనల్, శివుడు గురించి కథలు. ఇలా చాలా లేయర్స్ వున్నాయి. అరుణాచల ప్రస్తావన కూడా వుంది. సినిమాలో ఉన్న కాన్ఫ్లిక్ట్ కి కి మన పురాణాల్లో ఉన్న కొన్ని కథలు సొల్యూషన్ గా ఈ కథను చేయడం జరిగింది.ఈ సినిమా చేయడానికి ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ నాకు చాలా ఎక్సైట్ చేసింది. యాక్షన్, ఫ్యామిలీ, మైథలాజి అన్ని ఎమోషన్స్ కుదిరిన సినిమా ఇది.

ప్రీరిలీజ్ ఈవెంట్లో మీరు చాలా ఎమోషనల్ గా మాట్లాడారు.. అలా ఎప్పుడు చెప్పలేదు కదా.. ప్రత్యేకమైన కారణం ఉందా?

-ఎప్పుడు అలా చెప్పలేదు కాబట్టి చెప్పాను( నవ్వుతూ) ఇండస్ట్రీలో చాలా మందికి తెలుసు. అయితే తెలియని వాళ్ళకి తెలుస్తుందని అలా చెప్పాను. నేను కొన్ని ఈవెంట్స్ కి కొత్తవారిని సపోర్ట్ చేయడానికి వెళుతున్నప్పుడు అక్కడ కూడా నాకు నాకైతే ఈజీగా ఉంటుంది, కొత్త వాళ్లకి ఇండస్ట్రీ బ్యాక్గ్రౌండ్ లేనివారికి కష్టం అన్న కామెంట్స్ వినిపిస్తుంటాయి. నిజానికి ఇక్కడ వాళ్లకి నాకు అందరికీ కష్టమే. ఆ ఉద్దేశంతో అలా చెప్పాను.

జటాధర మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?

-ఇందులో ఘోస్ట్ హంటర్ గా కనిపిస్తా. అయితే తనకి దెయ్యాలు వున్నాటంటే నమ్మకం వుండదు. దేవునిపై నమ్మకం వుంటుంది. సైన్స్ ని నమ్ముతాను. అలా ఎందుకనేది సినిమాలో చాలా ఆసక్తికరంగా వుంటుంది.

మైథాలజీ జానర్ సినిమాలకి చాలా మంచి రెస్పాన్స్ వస్తుంది కదా.. ఈ సినిమా చేయడానికి అదే కారణమా?

-లేదండి. ఇప్పుడున్న ట్రెండు రెండేళ్ల తర్వాత ఉంటుందో లేదో చెప్పలేం. దాన్నిబట్టి ఒక సబ్జెక్టు సెలెక్ట్ చేసుకోవడం అనేది ఉండదు. నా కెరీర్ లో ఎప్పుడూ అలా చేయలేదు. కో ఇన్సిడెంట్ ఇప్పుడీ జానర్ ట్రెండ్ లో వుంది. టీజర్ ట్రైలర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. బిజినెస్ కూడా చాలా బాగుంది. జి స్టూడియోస్ లాంటి సంస్థ నిర్మాణంలో వుంది. అంతా పాజిటివ్ గా ఉంది. ఏ, బి, సి సెంటర్ అనే తేడా లేకుండా అందరికీ నచ్చే సినిమా.

## పాత్రల మధ్య సంఘర్షణే "ది గర్ల్ ఫ్రెండ్"



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ నెల 7న హిందీతో పాటు తెలుగులో.. ఈ నెల 14న, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో ఈ చిత్రానికి పనిచేసిన ఎక్సిపీరియన్స్ తెలియజేశారు మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వహాబ్.

– తెలుగులో నేను ఒప్పుకున్న మొదటి సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమా తర్వాత ఖుషి, హాయ్ నాన్న సినిమాలు చేశాను. ఇవన్నీ ప్రేమ కథా చిత్రాలే. వీటిలో "ది గర్ల్ ఫ్రెండ్" కథలో ఇంటెన్సిటీ ఎక్కువగా ఉంటుంది. వరుసగా ప్రేమ కథా చిత్రాలకు సంగీతాన్ని అందిస్తూ వచ్చాను. ఇప్పుడు వేరే జానర్ మూవీస్ కు ఆఫర్స్ వస్తున్నాయి. కొన్ని ప్రేమ కథా చిత్రాలకు సంగీతాన్ని అందించాను అనే సంతృప్తి ఉంది.

– ఈ సినిమా రిలీజ్ అవడం లేట్ అయ్యింది. నేను ఈ సినిమాకు బీజీఎం స్టార్ట్ చేశా. అయితే కొన్ని కారణాలతో మూవీ లేట్ అవుతూ వచ్చింది. ఆ టైమ్ లో బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కు ప్రశాంత్ విహారిని తీసుకున్నారు. సాటి మ్యూజిక్ డైరెక్టర్ గా ప్రశాంత్ ఈ సినిమాకు పనిచేయడం హ్యాపీగా ఫీలయ్యా. అతను చాలా మంచి బీజీఎం ఇచ్చాడు. నేను అనుకున్న ఫీల్ అతని బీజీఎంలో కూడా కనిపించింది.

– "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాలో నాలుగు సాంగ్స్ ఉంటాయి. వాటిలో నాలుగో పాట నీదే నీదే కథా రీసెంట్ గా రిలీజ్ చేశాం. ఈ పాట కంపోజింగ్ కోసం ఎక్కువ కష్టపడ్డాను. ఈ పాట చేసేముందు రాహుల్ నాకు చెప్పిందేంటంటే ఇది ప్రతి అమ్మాయి ఆంథెమ్ గా ఉండాలి, భూమా ఆంథెమ్ గా ఉండాలి అన్నారు. కష్టపడి ఈ పాట చేశా. మొత్తం ఆల్బమ్ కు రాహుల్ ఇండియన్, వెస్ట్రన్ కలిసిన మ్యూజిక్ కావాలని అడిగాడు. అందుకే మన రాగాలు, వెస్ట్రన్ ఇన్ స్ట్రుమెంట్స్ ఉపయోగించాం.

– సినిమాలో విక్రమ్, భూమా పాత్రల మధ్య ఉండే సంఘర్షణే నేను ఈ సినిమాకు మంచి పాటలు చేసేందుకు స్ఫూర్తినిచ్చింది. ఇది ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా. నేనూ ఈ సినిమా చూసి ఆలోచనలో పడ్డాను. మీరంతా మూవీ చూసి అప్రిషియేట్ చేస్తారనే నమ్మకం ఉంది. ఈ క్రెడిట్ అంతా డైరెక్టర్ రాహుల్ కే దక్కుతుంది. ఈ చిత్రంలోని పాటలన్నీ కథలో సరైన సందర్భంలో వచ్చేలా రాహుల్ డిజైన్ చేసుకున్నాడు.

– ఒక మంచి పాట చేసేందుకు ప్రతి సమయం సరైనదే. నాకు కంపోజింగ్ కు ప్రత్యేకంగా ఒక సమయం పెట్టుకోను. నాకు ఇష్టమైన మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్. ఆయన దిల్ సే సినిమా పాటలను నేను చదువుకునేప్పుడు పాడేవాడిని. ఐఫా వేడుకల్లో ఆయన సమక్షంలో నేను కంపోజ్ చేసిన హాయ్ నాన్న పాటలు పాడటం మర్చిపోలేని సందర్భం. తెలుగులో కీరవాణి ఇష్టం. అలాగే థమన్, దేవిశ్రీ ప్రసాద్, భీమ్స్...వీళ్ల మ్యూజిక్ అన్నా ఇష్టపడతాను.

– నేను సింగర్ నుంచి మ్యూజిక్ డైరెక్టర్ గా మారాను. అందుకే నా సినిమాల్లో ఒక పాటైనా పాడమని మేకర్స్ అడుగుతుంటారు.

## సంతాన ప్రాప్తిరస్తు ట్రైలర్



"సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకుని మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా – ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ లో ప్రొడ్యూసర్ దిల్ రాజు "సంతాన ప్రాప్తిరస్తు" ట్రైలర్ ప్రామిసింగ్ గా ఉంది, సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది – హీరో ఆనంద్ దేవరకొండ విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, యంగ్ టాలెంటెడ్ హీరో ఆనంద్ దేవరకొండ అతిథులుగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డైలాగ్ రైటర్ కళ్యాణ్ రాఘవ్ మాట్లాడుతూ – ట్రైలర్ లో ఎంత ఎంటర్ టైన్ మెంట్ ఉందో అంతకు రెట్టింపు వినోదాన్ని సినిమాలో చూస్తారు. సినిమా చూసిన తర్వాత మళ్లీ మళ్లీ గుర్తు తెచ్చుకుని నవ్వుకునేలా సన్నివేశాలు ఉంటాయి. మా "సంతాన ప్రాప్తిరస్తు" చిత్రాన్ని మీ ఫ్రెండ్స్ ఫ్యామిలీతో కలిసి చూడాలని కోరుతున్నా. అన్నారు.

స్క్రీన్ ప్లే రైటర్ షేక్ దావూద్.జి. మాట్లాడుతూ – దిల్ రాజు గారు, ఆనంద్ దేవరకొండ గారు మా మూవీ ట్రైలర్ లాంఛ్ కు రావడం హ్యాపీగా ఉంది. ఈ రోజు నుంచే మా మూవీ ప్రేక్షకుల్లోకి వెళ్లడం మొదలవుతుందని భావిస్తున్నా. నేను, కళ్యాణ్ ఈ మూవీకి బాగా స్క్రిప్ట్ చేసేలా కావాల్సినంత సపోర్ట్ మా ప్రొడ్యూసర్స్, డైరెక్టర్ ఇచ్చారు. "సంతాన ప్రాప్తిరస్తు" ఒక మంచి ఎంటర్ టైనింగ్ మూవీ. మీ అందరికీ నచ్చుతుంది. అన్నారు.డైరెక్టర్ సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ – "సంతాన ప్రాప్తిరస్తు" ఒక ప్యూర్ లవ్ స్టోరీ. ఈ కథకు ఫ్యామిలీ ఎమోషన్స్, ఎంటర్ టైన్ మెంట్ తో పాటు ఒక చిన్న సోషల్ ఇష్యూను కూడా జతచేసి రూపొందించాం. మనం బయటకు వెళ్లి చూస్తే చాలా ఫెర్టిలిటీ సెంటర్స్ కనిపిస్తున్నాయి. ప్రపంచంలో చూస్తే మన దేశంలోనే ఎక్కువ సంఖ్యలో ఫెర్టిలిటీ సెంటర్స్ ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఈ నెల 14న రిలీజ్ అవుతున్న మా చిత్రాన్ని చూసి ఆదరించాలని కోరుతున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్ నిర్వి హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ – మా టీమ్ ను బ్లెస్ చేసేందుకు వచ్చిన దిల్ రాజు గారికి, ఆనంద్ గారికి థ్యాంక్స్. ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాం.

## 'ది గ్రేట్ ప్రీ-వెడ్డింగ్ షో' ప్రీమియర్లకి అద్భుతమైన స్పందన

వెర్సటైల్ హీరో తిరువీర్, టీనా శ్రావ్య జంటగా 'ది గ్రేట్ ప్రీ-వెడ్డింగ్ షో' సినిమాను సందీప్ అగరం, అష్మిత రెడ్డి సంయుక్తంగా 7%ఆవీ% ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మించారు. ఈ చిత్రానికి రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, కల్పనా రావు సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రం నవంబర్ 7 న గ్రాండ్ విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో గురువారం నాడు ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..

హీరో తిరువీర్ మాట్లాడుతూ .. "ప్రీ వెడ్డింగ్ షో'కి సపోర్ట్ చేసిన ఇండస్ట్రీకి థాంక్స్. నవంబర్ 7న ఈ చిత్రం రాబోతోంది. 'జార్జి రెడ్డి', 'మసూద' కూడా ఇదే నెలలో రిలీజ్ అయ్యాయి. విలన్ నుంచి కో ప్రొడ్యూస్ చేసే స్థాయికి నేను ఎదిగాను. ఇచ్చిన ప్రేమ, సపోర్ట్ వల్లే ఇదంతా సాధ్యమైంది. కథ మీద, సినిమా వచ్చిన తీరు మీదున్న నమ్మకం, ధైర్యంతోనే రెండ్రోజుల ముందే ప్రీమియర్లు వేశాం. అలా నమ్మకంతో వేసిన ప్రీమియర్లకు అద్భుతమైన స్పందన వచ్చింది. మూవీకి వస్తున్న స్పందన చూస్తుంటే ఆనందంగా ఉంది. ఈ పాజిటివ్ టాక్‌ను మరింతగా జనాల్లోకి తీసుకెళ్లేలా ప్రమోషన్స్ ప్లాన్ చేస్తున్నాం. చెప్పింది చెప్పినట్టుగా తీసి రాహుల్ విజయం సాధించారు. సురేష్ గారి మ్యూజిక్ ఈ మూవీకి ప్రాణంగా నిలిచింది. మంచి చిత్రాలను ఆడియెన్స్ ఎప్పుడూ ఆదరిస్తారు. నవంబర్ 7న వస్తున్న చిత్రాలన్నీ పెద్ద విజయాన్ని సాధించాలి' అని అన్నారు.

దర్శకుడు రాహుల్ శ్రీనివాస్ మాట్లాడుతూ .. 'గత ఏడాది నవంబర్ 7న ఫస్ట్ షాట్ చిత్రీకరించాం. ఇప్పుడు నవంబర్ 7న సినిమాను రిలీజ్ చేస్తున్నాం. ఈ ఏడాదిలో టీం అంతా కలిసి ఫ్యామిలీలా పని చేశాం. గత రెండు నెలలుగా నేను చాలా టెన్షన్ పడ్డాను. భారీ ఓపెనింగ్స్ రావు.. జనాలు ఎలా రిసీవ్ చేసుకుంటారని అనుకుంటూ ఉండేవాడిని. కానీ ప్రీమియర్లకు అద్భుతమైన స్పందన రావడం, మీడియా, ఆడియెన్స్ నుంచి పాజిటివ్ టాక్ రావడంతో ఆనందంగా అనిపించింది. 'ప్రీ వెడ్డింగ్ షో' సినిమాకు ఆడియెన్స్ పెట్టే ఖర్చుకు ఏ మాత్రం నిరాశచెందరు. ఈ మూవీని ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఇలా అందరితో కలిసి చూస్తే మరింతగా నచ్చుతుంది. ఈ ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన తిరువీర్ గారికి, నిర్మాతలకు, నా టీంకి థాంక్స్' అని అన్నారు.

నిర్మాత సందీప్ అగరం మాట్లాడుతూ .. 'మా డైరెక్టర్ రాహుల్ నన్ను నిర్మాతగా మార్చారు. ఈ కథే మా అందరినీ వెతుక్కుంటూ వచ్చింది. నాకు ఏ మాత్రం కష్టం తెలియకుండా ఈ మూవీని రాహుల్, తిరువీర్ భుజానికి ఎత్తుకున్నారు. నేను చేసే ప్రతీ సినిమాకు సురేష్ బొబ్బిలి అన్ననే తీసుకోవాలని అనుకుంటున్నాను' అని అన్నారు.

హీరోయిన్ టీనా శ్రావ్య మాట్లాడుతూ .. "ప్రీ వెడ్డింగ్ షో" చిత్రానికి మీడియా మంచి సపోర్ట్ ఇస్తోంది. మాకు అండగా నిలిచిన నిర్మాతలందరికీ థాంక్స్. నాకు హేమ అనే మంచి పాత్రను ఇచ్చిన రాహుల్ గారికి థాంక్స్. తిరువీర్ గారి సహకారం నేను ఎప్పటికీ మర్చిపోను. ఈ మూవీలో నాకు సపోర్ట్ ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. సురేష్ గారి పాటలకు నేను పెద్ద ఫ్యాన్‌ని. ప్రీమియర్లకు అద్భుతమైన స్పందన వచ్చింది.' అని అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044